తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.APTEL / 2013 /50370

గురువారం 01.01.2024 | సంపుటి : 10 సంచిక : 202 | పేజీలు : 12 వెల: రూ.4/-

Follow :

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

## నంది అవార్డుల స్థానంలో

# గద్దర్ అవార్డులు

## ఆయన పోరాట స్ఫూర్తితోనే గడీలపాలన బద్ధలు

**సామాజిక చైతన్యం కోసం గజ్జె కట్టి గళం విప్పిన గొప్ప వ్యక్తి • ఆయనను సదా మదిలో నిలుపుకునే కార్యక్రమం**

**ట్యాంక్‌బండ్‌పై విగ్రహ ఏర్పాటును పరిశీలిస్తాం • గద్దర్ సంస్మరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం**

**హైదరాబాద్(జనంసాక్షి):**

తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి మరో సంచలన నిర్ణయం ప్రకటించారు. సినీ రంగానికి ఇచ్చే నంది అవార్డులపై కీలక నిర్ణయం తీసుకున్నారు. నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన గద్దర్ జయంతి కార్యక్రమానికి సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సినీ ప్రముకులు నంది అవార్డులను పునరుద్ధరించాలని కోరారు. నంది అవార్డుల స్థానంలో గద్దర్ పేరుతో అవార్డులు ఇస్తామన్నారు. కళాకారులకు గద్దర్ పేరుతో పురస్కారాలు ఇచ్చి గద్దరన్నకు గౌరవించుకుందాం అన్నారు. ఇందుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే జీవో జారీ చేస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వచ్చే దాది ఏనుంచి గద్దరన్న ప్రతీ జయంతి రోజున ఈ పురస్కారాలను ప్రదానం చేస్తామని వెల్లడించారు. కవులు, కళాకారులకు, సినీ ప్రముఖులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున గద్దర్ అవార్డును ప్రదానం చేస్తామన్నారు. సమాజాన్ని

మిగతా 2లో..

# కాళేశ్వరంపై కాగ్ నివేదిక



**హైదరాబాద్(జనంసాక్షి):** కాళేశ్వరం ప్రాజెక్టుపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందించింది. ప్రాజెక్టు పనితీరుకు సంబంధించిన ఆడిట్ రిపోర్టును ప్రభుత్వానికి సమర్పించినట్లు అకౌంటెంట్ జనరల్ తెలిపారు. శాసనసభ, మండలిలో ప్రవేశపెట్టేందుకు వీలుగా నివేదిక ఇచ్చినట్లు పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రణాళిక, పనులు, అంచనా వ్యయం, అనుమతులు, ఆర్థిక వనరుల సమీకరణపై

మిగతా 2లో..

# ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాలు

**టీఎస్‌పీఎస్సీ ద్వారా భర్తీకి చర్యలు**

**త్వరలో 15వేల పోలీసు ఉద్యోగాలూ భర్తీ చేస్తాం:సీఎం రేవంత్‌రెడ్డి**

**7094 మంది స్టాఫ్ నర్సులకు నియామకపత్రాలు అందజేసిన ముఖ్యమంత్రి**

**ఎందరో విద్యార్థుల త్యాగాల మీద ఏర్పడ్డ రాష్ట్రం తెలంగాణ**

**పేదలకు ఉద్యోగాలు ఇచ్చి వారి కళ్లలో ఆనందం చూసే ప్రభుత్వం మాది అని వ్యాఖ్య**

**హైదరాబాద్(జనంసాక్షి):** టీఎస్‌పీఎస్సీ ద్వారా త్వరలో ఉద్యోగాల భర్తీ చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్తగా ఎంపికైన 7,094 మంది స్టాఫ్ నర్సులకు నియామకపత్రాలు అందజేశారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం మాట్లాడుతూ.. త్వరలో 15వేల పోలీసు ఉద్యోగాలూ భర్తీ చేయనున్నట్టు చెప్పారు."విద్యార్థుల త్యాగాల మీద తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. స్టాఫ్ నర్సుల నియామకం చాలా రోజులుగా పెండింగ్‌లో ఉంది. పేదలకు ఉద్యోగాలు ఇచ్చి వారి కళ్లలో ఆనందం చూసే ప్రభుత్వం ఇది. ఆరోగ్య తెలంగాణ నిర్మించడంలో వారిదే కీలకపాత్ర. గడిచిన పదేళ్లలో తెలంగాణ యువత ఆకాంక్షలు నెరవేరలేదు. గత ప్రభుత్వం వాళ్ల కుటుంబసభ్యుల గురించి మాత్రమే ఆలోచించింది. తెలంగాణ కోసం పోరాడిన యువతపై కేసులు పెట్టి వేధించింది. కుమార్తెను ప్రజలు ఓడిస్తే వెంటనే ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. తెలంగాణ కోసం పోరాడిన వారి ఉద్యోగాల గురించి కేసీఆర్ ఆలోచించలేదు.ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక నెరవేరుస్తుంది. టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళనలో భాగంగా కొత్త ఛైర్మన్, సభ్యులను నియమించాం. ఏడాదిలోగా 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం"

మిగతా 2లో..

## కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాకనే

# పూర్తిస్థాయి బడ్జెట్

**పాతపద్ధతినే తామూ కొనసాగిస్తున్నాం**

**అభివృద్ధి చెందుతున్న దేశానికి అనుగుణంగా రూపకల్పన**

**మీడియా సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ**

**నేడు పార్లమెంట్‌కు మధ్యంతర బడ్జెట్**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూర్తి స్థాయి బ్జడెట్ ను ప్రవేశపెడతామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతుండటం, ఇది ఎన్నికల సంవత్సరం కావడంతో ఈసారి మధ్యంతర బడ్జెట్ సమర్పణ ఉంటుంది. ఎన్నికల్లో గెలుపొంది అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ ను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది.కేంద్ర

మిగతా 10లో..

## చలాన్ల గడువు మళ్లీ పెంపు

ఫిబ్రవరి 15 వరకు పొడిగింపు

వార్త 2లో

# వికసిత భారతావనిని నిర్మించే లక్ష్యం

**గడచిన పదేళ్లలో ఎన్నో మైలురాళ్లు చేరుకున్నాం**

- ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా మన బలాలు
- సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో స్వీకరించాం
- నారీశక్తి వందన్ అధినీయం బిల్లును ఆమోదించాం
- తొలిసారి నమో భారత్ రైలును ఆవిష్కరించాం
- ఆసియా క్రీడల్లో క్రీడాకారుల అద్భుత ఫలితాలు
- తెలంగాణలో గిరిజన వర్సిటీ ఏర్పాటు చేశాం
- 5జి నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరిస్తున్నాం
- ఉభయసభలను ఉద్దేశించిన ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** వికసితభారతావనిని నిర్మించే పనిలో గడిచిన పదేళ్లలో ఎన్నో మైలు రాళ్లు చేరుకున్నామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా మన బలాలుగా మారాయని అన్నారు. తమ ప్రభుత్వం సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో చూస్తుందని.. దేశాభివృద్ధి కోసం కట్టుబడి ఉందని ఆమె అన్నారు. నూతన పార్లమెంటు భవనంలో తనది తొలి ప్రసంగమని చెప్పారు. భారత సంస్కృతి సభ్యత ఎంతో చైతన్యవంతమైనదని గుర్తు చేశారు.పార్లమెంటు సమావేశాల ప్రారంభం సందర్భంగా ఆమె ఉభయసభలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా గత కొన్నేళ్లలో దేశం సాధించిన పలు విజయాలను రాష్ట్రపతి ప్రస్తావించారు. విజయాలకు సంబంధించి ప్రభుత్వం చూపిన చొరవను ఆమె ప్రశంసించారు. దేశంలో లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగా లు ఇచ్చాం. నారీశక్తి వందన్ అధినీయం బిల్లును ఆమోదించడంతో చట్ట సభల్లోవారి ప్రాతినిధ్యం 33 శాతం పెరుగుతుంది. ఆసియా క్రీడల్లో తొలిసారి 107 పతకాలు, పారా క్రీడల్లో 111 పతకాలను భారత్ సాధించింది. తొలిసారి నమో భారత్ రైలును ఆవిష్కరించాం. అయోధ్యలో రామమందిర నిర్మాణానికి ఉన్న అన్ని ఆటంకాలు అధిగమించి.. ప్రపంచమే మెచ్చేలా రాములవారి ఆలయాన్ని నిర్మించడంతో ఎన్నో ఏళ్ల భారతీయుల కల సాకారమైంది. పేదరిక

మిగతా 2లో..

## నగర ట్రాఫిక్ చిక్కులు వీడేలా చర్యలు

**మూడు కమిషనరేట్ల పరిధిలో కార్యాచరణ**

**ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు**

2లో

**అసెంబ్లీ సమావేశాలపై**

## ప్రభుత్వం కసరత్తు

**రాష్ట్రంలోనూ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కే ప్రభుత్వం మొగ్గు**

వార్త 2లో

# ప్రత్యేకాధికారులపై హైకోర్టుకు సర్పంచులు

**స్టే ఇచ్చేందుకు నిరాకరించిన ధర్మాసనం**

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో జనవరి 31తో సర్పంచుల పదవీ కాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో హైకోర్టును ఆశ్రయించారు. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించకుండా సకాలంలో ఎన్నికలు నిర్వహించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని సర్పంచులు పిటిషన్ దాఖలు చేశారు. ఎన్నికల నిర్వహణ సాధ్యం కాకపోతే తమ పదవీ కాలం పొడిగించేలా సూచించాలని,

మిగతా 2లో..

## ఝార్ఖండ్ కొత్త సీఎంగా

# చంపై సోరెన్

**హేమంత్ సోరెన్ రాజీనామా**

**రాంచీ(జనంసాక్షి):** ఝార్ఖండ్ నూతన ముఖ్యమంత్రిగా చంపై సోరెన్ బాధ్యతలు తీసుకోనున్నారు. ఆయనను శాసనసభా పక్ష నేతగా ఝార్ఖండ్ ముక్తి మోర్చా ఎమ్మెల్యేలు ఎంచుకున్నట్లు మంత్రి బన్నా గుప్తా తెలిపారు. ప్రమాణ స్వీకారోత్సవం కోసం గవర్నర్‌ను అభ్యర్థించడానికి రాజ్‌భవన్‌కు వెళ్లినట్లు ఆయన చెప్పారు. అంతకుముందు జేఎంఎం కార్యనిర్వాహక అధ్యక్షుడు, ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్ సీపీ రాధా కృష్ణన్‌కు అందజేశారు.మనీలాండరింగ్ కేసులో హేమంత్ సోరెన్ ఈడీ విచారణతో ఝార్ఖండ్ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు

మిగతా 2లో..

## ఈడీ అధికారులపై హేమంత్ సోరెన్ కేసు

**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు**

**ఝార్ఖండ్‌లో ఉత్కంఠ.. హేమంత్ సోరెన్ ఇంటికి ఈడీ**

**రాంచీ(జనంసాక్షి):** మనీలాండరింగ్ కేసులో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఇంటికి వచ్చి ఈడీ అధికారులు విచారిస్తోన్న తరుణంలో ఝార్ఖండ్ రాజకీయాలు ఉత్కంఠగా మారాయి.ఈ క్రమంలో ఈడీ అధికారులపై సీఎం

మిగతా 2లో..

## పంజాగుట్ట స్టేషన్ సిబ్బంది మొత్తం బదిలీ

**హైదరాబాద్ సీపీ సంచలన నిర్ణయం**

**హైదరాబాద్(జనంసాక్షి):** హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌ను ప్రక్షాళన చేస్తూ సీపీ ఆదేశాలు జారీ చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది మొత్తాన్ని మార్చేస్తూ సీపీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ నుంచి హోంగార్డు వరకు మొత్తం 85 మంది సిబ్బందిని హైదరాబాద్ సీపీ బదిలీ చేశారు. భోదన్ మాజీ

మిగతా 2లో..

## న్యాయ యాత్రపై దుండగుడి దాడి

**దాడిలో కారు అద్దాలు ధ్వంసం • సురక్షితంగా బయటపడ్డ రాహుల్**

**• బెంగాల్ మాల్దాలో చోటుచేసుకున్న ఘటన**

**కోల్‌కతా(జనంసాక్షి):** పశ్చిమబెంగాలోలోని మాల్దాలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కారుపై దుండగులు రాళ్లతో దాడి చేశారు. దాడిలో కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. దీంతో అక్కడ ఉద్రిక్త నెలకొంది. అక్కడున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా భయాదోళనకు గురయ్యారు. దాడి

మిగతా 2లో..

## హెచ్1బీ వీసాలపై కొత్త నిబంధనలు

**అమెరికా కీలక నిర్ణయం**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** హెచ్1బీ వీసాల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో జరుగుతున్న మోసాలను అరికట్టేందుకు అగ్రరాజ్యం నడుం బిగించింది. ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. 2025 ఆర్థిక సంవత్సరానికి గాను జారీ చేసే వీసాల ఎంపిక ప్రక్రియకు కొత్త నిబంధనలను ప్రకటించింది. ఇకపై ఒక వ్యక్తి.. ఎన్ని దరఖాస్తులు చేసుకున్నా.. ఒకే అప్లికేషన్‌గా పరిగణించనున్నారు. రిజిస్ట్రేషన్ల సంఖ్యతో

మిగతా 2లో..

## కొత్త ఎమ్మెల్సీల ప్రమాణం

**హైదరాబాద్(జనంసాక్షి):** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్ లు ప్రమాణ స్వీకారం చేశారు. శాసన మండలిలో చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వీరిచేత ప్రమాణం చేయించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి శాసన సభా వ్యవహారాలా మంత్రి శ్రీధర్ బాబు, పలువురు ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నేతలు హాజరయ్యారు. అయితే గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ఎన్నికల ప్రొ.కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ ప్రమాణ స్వీకారం ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉండగా..

మిగతా 2లో..

## ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాలు

అని సీఎం తెలిపారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్1బీ వీసాలపై కొత్త నిబంధనలు

సంబంధం లేకుండా.. దరఖాస్తులు చేసుకున్నవారందరికీ సమానంగా అవకాశాలను కల్పించేందుకు కేంద్రీకృత-ఎంపిక ప్రక్రియ నిర్ణయం తీసుకున్నట్లు అమెరికా పౌరసత్వ, వలస సేవల విభాగం తెలిపింది. ఈ నిబంధనలను 2025 ఆర్థిక సంవత్సరానికి మొదదలయ్యే వీసాల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అమలు చేయనున్నారు. ప్రతి లబ్ధిదారు.. సరైన పాస్ పోర్టు వివరాలు, ప్రయాణ పత్రాలను తప్పనిసరిగా సమర్పించాలి. తప్పుడు సమాచారం ఇస్తే.. ఆ పిటిషన్లను రిజెక్ట్ చేయడం లేదా డిస్మిస్ చేసే అధికారం ఉంటుంది. అలాగే పాస్ పోర్టు, ఇతర గుర్తింపు వివరాల ఆధారంగా దరఖాస్తుదారుడి రిజిస్ట్రేషన్ ను పరిగణలోకి తీసుకుంటారు. 2025 హెచ్1బీ వీసాల కోసం మొదటి రిజిస్ట్రేషన్ ప్రక్రియ మార్చి 6 నుంచి మొదలై మార్చి 22 వరకూ జరుగుతుంది. ఈ వ్యవధిలో పిటిషనర్లు, సంస్థలు.. రిజిస్ట్రేషన్, దరఖాస్తు ఫీజు చెల్లింపుల కోసం తప్పనిసరిగా ఆన్ లైన్ అకౌంట్ ను వాడాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 28వ తేదీ నుంచి కంపెనీలు.. వినియోగదారులు అకౌంట్లను తెరుచుకునేందుకు అనుమతివ్వనున్నాయి. ఫామ్ ఐ-129, నాన్ క్యాప్ హెచ్ 1 బీ పిటిషన్ల కోసం ఫామ్ ఐ-907 పత్రాలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాల్సి ఉంటుందని వెల్లడించింది.

## అసెంబ్లీ సమావేశాలపై ప్రభుత్వం కసరత్తు

**రాష్ట్రంలోనూ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కే ప్రభుత్వం మొగ్గు**

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి రెండో వారంలో జరగనున్నాయి. శాసనసభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నట్లు అధికార వర్గాల సమాచారం. కేంద్ర ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెడుతున్న నేపథ్యంలో కేంద్రం నుంచి రాష్ట్రానికి అందనున్న నిధుల మొత్తాన్ని బేరీజు వేసుకొని పూర్తిస్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టే దిశలో ప్రభుత్వ యోచిస్తోంది. ఈ బడ్జెట్ సమావేశాలు సుమారు 6 రోజులు కొనసాగనున్నాయి. కాగా.. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన మొదటి అసెంబ్లీ సమావేశాల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్ సంతాప తీర్మానాలను ప్రవేశపెట్టారు. మెదక్ జిల్లా పూర్వ రామాయంపేట మాజీ ఎమ్మెల్యే రామన్నగారి శ్రీనివాస్ రెడ్డి మృతిపట్ల సభ సంతాపం తెలిపింది. పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల హరిశ్వర్ రెడ్డి, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి మృతిపట్ల శాసనసభ సంతాపాన్ని తెలియజేసింది.

## రాహుల్ యాత్రపై దుండగుడి దాడి

నుంచి రాహుల్ గాంధీ సురక్షితంగా బయటపట్టారు. దాడి తర్వాత రాహుల్ కారు దిగి బస్సులో కూర్చున్నారు. మాల్దా జిల్లాలోని హరిశ్చంద్రపుర్ లో రాహుల్ ప్రయాణిస్తున్న కారుపై దాడి జరిగిందని బెంగాల్ కాంగ్రెస్ చీఫ్ అధీర్ రంజన్ చౌదరి తెలిపారు. ఇలాంటి దాడులు సరికాదన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర చేపట్టినప్పటి నుంచి నిత్యం ఆటంకాలు సృష్టిస్తున్నారు దుండగులు. ఇటీవల మణిపూర్ లో రాహుల్ యాత్రను అడ్డుకున్న సంగతి తెలిసిందే.. తాజా గా పశ్చిమ బెంగాల్లో రాహుల్ ను అడ్డుకోవడం కూడా రాజకీయ కుట్రలో భాగమేనని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న భారత్ జోడో న్యాయ యాత్ర కాన్వాయ్‌పై బెంగాల్, బీహార్ సరిహద్దులో దాడి జరిగింది. బెంగాల్‌లోని మాల్దాలో ఈ ఘటన చోటుచేసుకోగా.. గుర్తుతెలియని వ్యక్తుల దాడిలో రాయి విసరడంతో కారు వెనుక అద్దాలు పగిలిపోయాయి. అయితే ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు. ఈ విషయాన్ని పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ చీఫ్ అధిర్ రంజన్ చౌదరి వెల్లడించారు. ఘటన నేపథ్యంలో మాల్దాలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కాన్వాయ్‌ను కొందరు టార్గెట్ చేశారని అక్కడి నేతలు పేర్కొన్నారు. ఈ దాడి ఘటన వెనుక అధికార పార్టీకి సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. అయితే దీనికి సంబంధించి ఎలాంటి అధికారిక ధృవీకరణ రాలేదు. రాహుల్ 'న్యాయ యాత్ర'కు పదే పదే అడ్డంకులు జరుగుతున్న నేపథ్యంలో తగిన భద్రత కల్పించాలంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే లేఖ పంపారు. ఈ క్రమంలోనే మాల్దాలోకి ప్రవేశించిన తర్వాతే అయన భయాలు నిజమయ్యాయి. బెంగాల్-బీహార్ సరిహద్దుల్లో ఈ దాడికి పాల్పడింది ఎవరన్నదానిపై విచారణ జరపాలని కాంగ్రెస్ సీనియర్ నేత ప్రదీప్ భట్టాచార్య డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో రెండు రాష్ట్రాల్లో శాంతిభద్రతల పరిస్థితిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని అన్నారు. మరోవైపు తృణమూల్ ప్రభుత్వం ఈ యాత్రకు సహకరించడం లేదని కాంగ్రెస్ ఆరోపించింది. ముర్షిదాబాద్ జిల్లాలోకి అడుగుపెట్టిన తర్వాత రాహుల్ బస చేయాల్సిన స్టేడియానికి కూడా అనుమతి ఇవ్వలేదని కాంగ్రెస్ తెలిపింది. ఇది కుట్రలో భాగంగానే జరిగిందని ఆరోపించింది.

## ఝార్ఖండ్ కొత్త సీఎంగా చంపై సోరెన్

జరుగుతున్నాయి. భారీ పోలీసు బందోబస్తు, రాజకీయ హైడ్రామా నడుమ మధ్యాహ్నం నుంచి దాదాపు ఆరు గంటలకు పైగా హేమంత్‌ను ఈడీ అధికారులు విచారించారు.చంపై సోరెన్ సెరైకెల్లా నియోజవకర్గం నుంచి ఏడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. జేఎంఎంలో చేరకమముందు ఆయన స్వతంత్ర ఎమ్మెల్యేగానూ ఎన్నికై సేవలందించారు. ప్రస్తుతం రవాణాశాఖ మంత్రిగా ఉన్నారు. ఝార్ఖండ్ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన చంపై సోరెన్ ఝార్ఖండ్ టైగర్ గా పేరొందారు. రైతు బిడ్డ ఆయనకు హేమంత్ సోరెన్ కుటుంబానికి ఎలాంటి బంధుత్వం లేదు.

## ఈడీ అధికారులపై హేమంత్ సోరెన్ కేసు

పోలీసు కేసు పెట్టడం గమనార్హం. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద చర్యలు తీసుకోవాలని ఆయన ఈ ఫిర్యాదు చేశారు.భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో విచారణ నిమిత్తం భారీ భద్రత నడుమ మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో రాంచీలోని సోరెన్ అధికారిక నివాసానికి ఈడీ బృందాలు చేరుకున్నాయి. 10 రోజుల వ్యవధిలో రెండోసారి ఆయన్ను దర్యాప్తు సంస్థ ప్రశ్నిస్తోంది.

ఝార్ఖండ్‌లో ఉత్కంఠ..

మనీలాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారించింది భారీ భద్రత నడుమ మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో రాంచీలోని ఆయన అధికారిక నివాసానికి ఈడీ బృందాలు చేరుకున్నాయి. ఈక్రమంలో రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య తలెత్తే ప్రమాదం ఉందని భావించిన ఈడీ.. విచారణ సమయంలో అదనపు భద్రత కల్పించాలని డిమాండ్ చేసినట్లు సమాచారం. దీనికి సంబంధించి ఝార్ఖండ్ ప్రభుత్వానికి ముందస్తుగానే లేఖ రాసినట్లు తెలిసింది.ఈడీ విచారణ నేపథ్యంలో హేమంత్ తన తండ్రి, జేఎంఎం అధినేత శిబు సోరెన్ ఆశీర్వాదం తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే సోరెన్ నివాసంతో పాటు రాజ్‌భవన్, ఈడీ కార్యాలయం వద్ద 144 సెక్షన్ విధించారు. దాదాపు 7 వేల మంది పోలీసు సిబ్బందితో భద్రత కట్టుదిట్టం చేశారు. పర్యవేక్షణ కోసం ముగ్గురు ఉన్నతాధికారుల బృందాన్ని ఏర్పాటు చేశారు.

## నేడు ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణం

**- స్పీకర్ ఛాంబర్‌లో కార్యక్రమం**

**హైదరాబాద్(జనంసాక్షి):** బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గురువారం మధ్యాహ్నం 12 గంటలకు శాసనసభకు చేరుకోనున్నారు. ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో కేసీఆర్ పూజలు చేయనున్నారు. అనంతరం సభాపతి గడ్డం ప్రసాద్ సమక్షంలో కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనున్నారు. తుంటికి ఆపరేషన్ కావడంతో డాక్టర్ల సూచన మేరకు కేసీఆర్ గత కొంతకాలంగా విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల కర్ర సాయంతో నడవగలుగుతున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరినీ ఆహ్వానించారు. కెసిఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనుండడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులు

హైదరాబాద్‌లోని బీఆర్ అంబేడ్కర్ సచివాలయంలో బుధవారం సమ్మక-సారలమ్మ జాతర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. చిత్రంలో మంత్రి కొండా సురేఖ, మేడారం కోయపూజారులు తదితరులు

చైతన్యం చేసేందుకు గజ్జె కట్టి గళం విప్పిన గొప్ప వ్యక్తి గద్దరన్న అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయాలని ఉద్యమం మొదలు పెట్టిన వ్యక్తి గద్దర్ అని పేర్కొన్నారు. త్యాగాల పునాదులపై ఏర్పడిన రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదని మళ్లీ ఉద్యమం మొదలు పెట్టింది గద్దరన్న అని గుర్తుచేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడాలన్న గద్దరన్న మాటలు మాకు స్ఫూర్తి.. ఆయనతో మాట్లాడితే మాకు 1000 ఏనుగుల బలం వస్తుందన్నారు. ఆ బలంతోనే గడీల ఇనుప కంచెల బద్దలు కొట్టి ప్రజా ప్రభుత్వంలో జ్యోతిరావు పూలే భవన్ గా మార్చినట్లు తెలిపారు. ఏ దళితుడిని సీఎం చేస్తానని మాట ఇచ్చి కేసీఆర్ మోసం చేశారో... తమ ప్రజా ప్రభుత్వంలో ఆ దళితుడికే వచ్చి ఎమ్మెల్సీ కవిత పూలే విగ్రహం కోసం వినతిపత్రం ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఎవరైనా వచ్చి వినతిపత్రం ఇచ్చే స్వేచ్ఛ ఈ ప్రభుత్వంలో ఉందన్నారు. గద్దర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నాం, కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన ప్రతిపక్ష నాయకులు శాపనార్థాలు పెడుతున్నారు. ఆరు నెలల్లో కేసీఆర్ సీఎం అవుతారంటూ కొందరు కలలు కంటున్నారు. అలాంటి ఆలోచన చేసిన వారిని తెలంగాణ ప్రజలు ఘోరీ కడతారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలా అలాచించడం వాళ్ల ఒంటికి.. ఇంటికి మంచిది కాదన్నారు. ఇది ప్రజలు ఎన్నుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని, రానున్న ఐదేళ్లు సుస్థిరమైన పాలన అందించే బాధ్యత తమపై ఉందన్నారు.

# నగర ట్రాఫిక్ చిక్కులు వీడేలా చర్యలు

**మూడు కమిషనరేట్ల పరిధిలో కార్యాచరణ**

**ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు**

**హైదరాబాద్(జనంసాక్షి):** గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఫోకస్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణను పోలీస్ విభాగం అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచిస్తూ సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పోలీస్ అధికారులు, మున్సిపల్ జోనల్ కమిషనర్లు సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి పెట్టాలన్నారు. నెలకోసారి సమావేశమై ట్రాఫిక్ ఇబ్బందులు, వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించాలని సీఎం రేవంత్ రెడ్డి బుధవారం సూచించారు. దరాబాద్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గ్రేటర్ సిటీలో ట్రాఫిక్ నియంత్రణ, నిర్వహణపై సమగ్ర ప్రణాళికను రూపొందించాలని రేవంత్ ఆదేశించారు. కన్సలెన్సీలకు బాధ్యతలు అప్పగించి ప్రత్యేకంగా అధ్యయనం చేయించాలని చెప్పారు. ట్రాఫిక్ సిబ్బంది కొరతను అధిగమించేందుకు వెంటనే తగినంత మంది హోంగార్డుల నియామకాలు చేపట్టాలని... మూడు నెలల్లోగా ఈ ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. వివిధ విభాగాల్లో పని చేస్తున్న హోంగార్డులను వెంటనే ట్రాఫిక్ విభాగానికి తిరిగి రప్పించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ విధులకు వారి సేవలను వాడుకోవాలని రేవంత్ కీలక సూచనలు చేశారు. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో (పీక్ అవర్స్‌లో) లా అండ్ ఆర్డర్ విధులు నిర్వర్తించే పోలీసులను గ్రేటర్ సిటీ ట్రాఫిక్ నియంత్రణ విధులకు వినియోగించుకోవాలన్నారు. జీహెచ్ఎంసీలో ఇప్పుడున్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల స్థాయిని అప్ గ్రేడ్ చేయాలని.. సరిపడే సంఖ్యలో సిబ్బంది ఉండేలా స్టేషన్లను పునర్ వ్యవస్థీకరించాలని రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సిటీలో రహదారులు, జంక్షన్ల విస్తరణపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. రద్దీ ఎక్కువగా ఉండే జంక్షన్లలో ఎల్బీ నగర్ జంక్షన్ తరహాలో సబ్ వే, అండర్ పాస్, సర్ఫేస్ వే నిర్మాణాలు చేపట్టే అవకాశాలను సైతం పరిశీలించాలని రేవంత్ సూచించారు.÷-రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో అన్ని జంక్షన్లు, రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో కేవలం ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థ మీద ఆధారపడుతున్నాం. ట్రాఫిక్ సిబ్బంది అక్కడ ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. సిటీలో పార్కింగ్ సమస్యను అధిగమించేందుకు మల్టీ లెవల్ కార్ పార్కింగ్ సెంటర్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. అందుకు అవసరమైన ప్రత్యేక పార్కింగ్ పాలసీని రూపొందించాలని అధికారులకు రేవంత్ కీలక సూచనలు చేశారు.

# మెదక్ జిల్లాకు గద్దర్ పేరు పెట్టాలి

**అసైన్డ్ భూములకు పట్టలివ్వాలి**

**గద్దర్ సాంస్కృతిక వర్సిటీ ఏర్పాటు చేయాలి**

**డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్**

**పటారుచెరు(జనంసాక్షి):** తెలుగునేలపై అనేక విప్లవ సాయుధ పోరాటాలతోపాటు, ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి తన ఆట,పాటలతో ఊపిరిలూదిన ప్రజాయుద్ధనౌక గద్దర్ పేరును మెదక్ జిల్లాకు పెట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ .ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ లో ప్రజాయుద్ధనౌక గద్దర్ విగ్రహా ఆవిష్కరణ సభలో పాల్గొని ప్రసంగించారు.భూమి కోసం, భుక్తి కోసం తెలంగాణలో భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పాల్గొన్నారని గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ పేరున నంది అవార్డులు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల ఎకరాల దళితుల అసైన్డ్ భూములను బలవంతంగా గుంజుకుని ఒక్కో ఎకరం రూ.100 కోట్లకు బడా కంపెనీలకు అమ్ముకుందని ఆరోపించారు.ఎన్నో ఏళ్ల నుంచి అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రో. కంచ ఐలయ్య విగ్రహదాత కొల్లూరి సత్తయ్య,కౌన్సిలర్ కొల్లూరి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేకాధికారులపై హైకోర్టుకు సర్పంచులు

ప్రత్యేక అధికారులను నియమించకుండా ఆదేశాలివ్వాలని కోరారు. దీనిపై స్టే ఇచ్చేందుకు నిరాకరించిన ధర్మాసనం.. తదుపరి విచారణను నాలుగు వారాల పాటు వాయిదా వేసింది.

## పంజాగుట్ట స్టేషన్ సిబ్బంది మొత్తం బదిలీ

ఎమ్మెల్యే షకీల్ వ్యవహారంతో పాటు కీలకమైన విషయాలు బయటకు పొక్కడంపై సీపీ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ ఎస్ఐ మొదలు.. హోంగార్డ్ వరకు సిబ్బందిని బదిలీ చేశారు. 85 మంది సిబ్బందిని ఒకేసారి బదిలీ చేయడం ఇదే మొదటిసారి. నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్ నుంచి కొత్తగా సిబ్బందిని పంజాగుట్టకు నియామకం జరిగింది. కీలకమైన విషయాలు బయటకి పొక్కడంపై ఆగ్రహంగా ఉన్న ప్రభుత్వం.. ప్రజా భవన్‌లోని ప్రభుత్వ సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేస్తున్నారని ఆరోపణలపై బదిలీ వేటు వేసినట్లు సమాచారం. మాజీ ప్రభుత్వ పెద్దలకు సమాచారం చేరవేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో పంజాగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది మొత్తంపై బదిలీ వేటు పడింది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు కొత్త సిబ్బందిని సీపీ కేటాయించారు. నగరంలోని వివిధ పోలీస్‌స్టేషన్ల నుంచి పంజాగుట్ట పీఎస్‌కు కొత్త సిబ్బంది నియమించారు. ఒకే పోలీస్‌స్టేషన్ నుంచి 85 మంది సిబ్బందిని బదిలీ చేయడం ఇదే మొదటి సారి. ఇప్పటికే 82 మందికి కొత్తగా పోస్టింగ్‌లు ఇచ్చారు.

## చలాన్ల గడువు మళ్లీ పెంపు

**- ఫిబ్రవరి 15 వరకు పొడిగింపు**

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో ట్రాఫిక్ ఛలాన్ల రాయితీ గడువును మరోసారి పెంచారు. ఫిబ్రవరి)15వ తేదీ వరకు పొడిగిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. తొలుత పొడిగింపు ఉండదని అధికార వర్గాలు వెల్లడించినా.. పొడిగింపు వైపే ప్రభుత్వం మొగ్గు చూపించినట్లు స్పష్టమవుతోంది. ఇదిలా ఉంటే.. గత ఏడాది డిసెంబర్ 27వ తేదీ నుంచి పెండింగ్ చలాన్లను రాయితీతో చెల్లించేందుకు అవకాశమిచ్చారు. తొలుత పదిహేను రోజులపాటు అవకాశమిచ్చిన పోలీసులు ఆ తర్వాత జనవరి 10 నుంచి ఈ నెలాఖరు వరకు పొడిగించారు.

## కొత్త ఎమ్మెల్సీల ప్రమాణం..

మంగళవారం హైకోర్టు బ్రేక్ వేసింది. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు రెండు ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి యథాతథ స్థితి కొనసాగించాలని హైకోర్టు ఆదేశించింది. గతేడాది నామినేషన్లను గవర్నర్ తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ ఎస్ నేతలు దాసోజు శ్రవణ్ కుమార్, సత్యనారాయణ దాఖలు చేరసిన పిటిషన్ పై జస్టిస్ అలోక్ ఆరాధే జస్టిస్ ఎస్. నందలతో కూడిన ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## 'కాళేశ్వరం'పై ప్రభుత్వానికి కాగ్ నివేదిక

కాగ్ ఆడిట్ నిర్వహించింది.పనుల పురోగతి, భూసేకరణ, సహాయ - పునరావాసం, డిజైన్ల ఖరారు, ఒప్పందాలు, ప్రణాళిక, అంచనాల తయారీ, వృథా ఖర్చు, టెండరింగ్ విధానం, చెల్లింపులపైనా ఆడిట్ నిర్వహించారు. ప్రాజెక్టులపై లేవనెత్తిన అభ్యంతరాలు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వివరణలతో కూడిన పూర్తి వివరాలను కాగ్ నివేదికలో పొందుపర్చింది. రానున్న బడ్జెట్ సమావేశాల్లో ఈ నివేదిక ఉభయసభల ముందుకు తీసుకురానున్నట్లు తెలుస్తోంది.

# వికసిత భారతావనిని నిర్మించే లక్ష్యం

నిర్మూలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. తెలంగాణలో సమ్మక్క - సారక్క గిరిజన వర్సిటీకి శంకుస్థాపన చేశాం. దేశంలో 5జీ నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోంది. అందుకు తగినట్లు టెక్నాలజీలో మార్పులు తీసుకొచ్చాం. రక్షణ, అంతరిక్ష రంగాల్లో కొత్త ఆవిష్కరణలు జరిగాయి. కొత్త క్రిమినల్ చట్టాలను ఆమోదించుకున్నాం. భగవాన్ బిర్సాముండా జన్మదిన్నాన్ని జన్ జాతీయ దివస్‌గా జరుపుకుంటున్నాం. చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించింది. సూర్యుడిపై ప్రయోగాల్లో భాగంగా ఆదిత్య ఎల్ - 1 మిషన్ విజయవంతం అయింది. జీ 20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించాం' అని ముర్ము తన ప్రసంగంలో ప్రస్తావించారు. 'దేశ అభివృద్ధి యువశక్తి, నారీ శక్తి, రైతులు, పేదలు అనే స్తంభాలపై ఆధారపడి ఉంది. ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ స్ఫూర్తితో ముందుకెళుతున్నాం. గ్రీన్ మొబిలిటీని ప్రోత్సహిస్తున్నాం. సౌర విద్యుదుత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే 5వ స్థానంలో ఉంది. నా చిన్నప్పటి నుంచి గరీబీ హఠావో నినాదాలు వింటున్నా. ప్రస్తుతం దేశంలో పేదరికాన్ని పారద్రోలే కార్యక్రమం జరుగుతోంది. ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాంకింగ్ వ్యవస్థలో భారత్ ఒకటిగా ఉంది. రూ.4 లక్షల కోట్లు వెచ్చించి దేశమంతటా తాగునీటి వసతి కల్పిస్తున్నాం. 10 కోట్లకుపైగా ఉజ్వల కనెక్షన్లు, కరోనా సమయంలో 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందించాం. రూ.7 లక్షల ఆదాయం వరకు పన్ను లేకుండా చేశాం. సామాన్యులపై భారం పడకుండా ట్యాక్సుల్లో సంస్కరణలు తీసుకొచ్చాం. 2 కోట్లకుపైగా మహిళలు స్వయం సమృద్ధి సాధించారు. 4.10 కోట్ల మందికి ఇళ్లు నిర్మించి ఇచ్చాం. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 10 కోట్ల మంది రైతులకు పెట్టుబడి సాయమందిస్తున్నాం. కరోనా, యుద్ధాల ప్రభావం ధరల పెరుగుదలపై పడకుండా జాగ్రత్తపడ్డాం. రష్యా - ఉక్రెయిన్, ఇజ్రాయెల్ - పాలస్తీనా యుద్ధాల వేళ ద్రవ్యోల్బణాన్ని అదుపు చేశాం. పదేళ్లలో ఆదివాసీ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాం. ఆయా ప్రాంతాలకు శుద్ధ జలాలు అందిస్తున్నాం. ట్రాన్స్‌జెండర్లకు సమాజంలో గౌరవస్థానం కల్పించాం' అని రాష్ట్రపతి తన ప్రసంగంలో పేర్కొన్నారు. చైనాలోని హాంగ్‌జౌలో గతేడాది జరిగిన ఆసియా క్రీడల్లో భారత ఆటగాళ్లు సాధించిన విజయాలను ద్రౌపది ముర్ము గుర్తుచేశారు. 2018లో ఇండోనేషియాలోని జకార్తా, పాలెంబాంగ్‌లలో గెలిచిన 70 కంటే ఎక్కువగా భారత్ 107 పతకాలు సాధించిందని ఆమె ప్రశంసించారు. భారత ప్లేయర్లు సునాయాసంగా 100కి పైగా పతకాలను సాధించి చరిత్ర సృష్టించారని కొనియాడారు. 2018 ఆసియా క్రీడల్లో 8వ స్థానంలో నిలిచిన భారత్ గతేడాది క్రీడల్లో నాలుగవ స్థానంలో నిలిందని గుర్తుచేశారు. పతకాల పట్టికలో చైనా, జపాన్, దక్షిణ కొరియా తర్వాతి స్థానంలో ఇండియా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. గతేడాది భారత్ విజయాలతో నిండిందని, అనేక విజయాలు ఉన్నాయని ఆమె ప్రస్తావించారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందని ప్రస్తావించారు. చంద్రుడి దక్షిణ ధ్రువాన్ని చేరుకున్న మొట్టమొదటి దేశంగా నిలిచిందన్నారు. జీ20 సమ్మిట్‌ను భారత్ విజయవంతంగా నిర్వహించిందని చెప్పారు. ఆసియా గేమ్స్‌లో 100కు పైగా పతకాలు, అటల్ టన్నెల్ ప్రారంభంతో పాటు పలు విజయాలను ఆమె పేర్కొన్నారు.

## అల్ఫోర్స్ విద్యార్థికి జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకు

**కరీంనగర్ బ్యూరో, జనవరి 31 (జనంసాక్షి):** గణితానికి ప్రపంచ వ్యాప్తంగా ఒక ప్రత్యేకమైన గుర్తింపున్నదని విజయాలలో కీలకంగా వ్యవహరిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థికి సి.బి.ఎన్.ఇ. వారు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించినటువంటి ఆర్యబట్ట గణిత్ చాలెంజ్లో జాతీయస్థాయిలో అత్యుత్తమైన ర్యాంకు సాధించటం వట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. నేడు ప్రతి విద్యార్థి పోటీ పరీక్షల గురించి తెలుసుకోవల్సిన అవసరం ఎంతగానో ఉన్నదని వారికి కావల్సిన వనరులను పరికరాలను సకాలంలో అందించాలని తద్వారా వారు ఉత్తమంగా తీర్చిదిద్దపడతారని తెలిపారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు గణితంలో మక్కువ కలిగేలా ప్రోత్సాహకాలను అందిస్తున్నామని వారు తెలిపారు. గణితం ద్వారా రోజు వారి కార్యకలాపాలను సునాయసంగా చేపట్టవచ్చని పలు సమస్యలను సులభంగా ఎదురుకోవడమే కాకుండా తగిన పరిష్కారాలను త్వరగతిన తెలుసుకోవచ్చునని అభిప్రాయపడుతు ప్రతిఒక్కరు గణితంలోని విషయాలను వివరణాత్మకంగా తెలుసుకోవడమే కాకుండా వాటిని సాధన చేసి పట్టుసాధించాలని వారు తెలిపారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో సి.బి.ఎన్.ఇ. వారు నిర్వహింపబడిన ఆర్య

# రెండుసార్లు 'ఉత్తమ' అవార్డు ఈ సర్పంచ్ సొంతం

- సిబిఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఉత్తమ నిజాయితీ సర్పంచ్‌గా అవార్డు
- ప్రజలు మెచ్చిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్ల పదవీ విరమణ
- కరోనా, వరదల సందర్భంగా ప్రజల వెన్నంటే సర్పంచ్ మందల సుచరిత శ్రీధర్ రెడ్డి

**ములుగు ప్రతినిధి,జనవరి32 (జనం సాక్షి):** నల్లగుంట గ్రామ పంచాయతీ పాలక వర్గం పదవులు ముగియడం తో ప్రజలు ఘనం వారికి వీడ్కోలు పలికారు. గ్రామంలో గతంతో చూసుకుంటే ఈ సర్పంచ్ అయాం లో అభివృధి బాగా జరిగిందనీ ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు మెచ్చుకున్నారు. నల్లగుంట గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ నల్లగుంట గ్రామ పంచాయతీ పాలకవర్గం ఐదేళ్లు దిగ్విజయంగా పూర్తి చేసుకొని జనవరి 31వ తేదీ నాటికి పదవీకాలం ముగుస్తున్నందున సహకరించిన గ్రామ ప్రజలకు గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలిపింది. గడిచిన ఐదేళ్లలో కరోనా వ్యాధి లాంటి మహమ్మారి వ్యాధి వచ్చినప్పుడు కూడా ఏలాంటి భయం లేకుండా స్వార్థం లేకుండా నల్లగుంట సిబ్బంది,దాతల సహకారంతో మన నల్లగుంట గ్రామ ప్రజల సహకారంతో ఆ వ్యాధి వచ్చిన వారికి సహాయ సహకారాలు అందించగలిగామని తెలిపారు. గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, శుక్రవారం నాటి అంగడిని ప్రజలకు కూరగాయలకు ఇబ్బంది కావద్దని వారం అంగడిని ఇప్పుడు పెట్టాంచామని తెలిపారు. స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్,రైతు వేదిక, పల్లె ప్రకృతి వనం, బహుత్ పల్లె పకృతి వనం, హెల్త్ బిల్లింగ్ కొత్తది, మన ఊరు మన బడి లో మన స్కూల్ ఎంపిక అందులో కొత్త బిల్డింగ్స్, అభివృద్ధి పనులు చేశారు. గ్రామంలో కొత్తగా బతుకమ్మ విగ్రహం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. గతంలో సాంక్షన్ అయిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ను పూర్తి చేసి పేదలకు ఇచ్చామని, 75 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం మరియు మట్టి రోడ్లు వేయడం, 5 సెంట్రల్ లైటింగ్ ఐమాక్స్ పెద్దవి ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. నల్లగుంట గ్రామానికి రెండు పర్యాయాలు ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు తీసుకొచ్చామని తెలిపారు. సిబిఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఉత్తమ నిజాయితీ సర్పంచ్‌గా అవార్డు తీసుకున్నామని, రాష్ట్ర పంచాయతీ పోర్టల్ మన గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు ఉంచామని, మన ఎన్నో ఏండ్ల కళ మన గురువు టీచర్ మల్లారెడ్డి ఆశయం కృష్ణాలయం మందిరం ప్రారంభోత్సవం దాతల సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహించామని తెలిపారు.

గ్రామంలో ఎవరిపై ఎటువంటి కక్షపూరిత వాతావరణం లేకుండా ఎటువంటి సమస్య అయిన, ఏటువంటి పంచాయతీ అయిన,ఇంటి దగ్గర కాకుండా గ్రామపంచాయతీ అవరణ లోనే చిన్న చిన్న సమస్యలు పరిష్కరించామని పాలకవర్గ సభ్యులు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం డబ్బులు ఇవ్వకున్న,అప్పులు తెచ్చి మరీ పనులు చేపించాం.కొన్ని పనులు చేయగలిగామని, కొన్ని చేయలేక పోయామని, అందులో ఒకటి కొత్త గ్రామపంచాయతీ మాడల్ భవనం పెద్ద ఎత్తున కట్టాలి అన్నది మా కోరిక ఉండే కానీ నెరవేరలే. సరియైన టైములో డబ్బులు ఇవ్వకున్నా జెసిపి వాళ్లు మరియు ట్రాక్టర్స్ వాళ్ల సహకారం మరువలేనిది. వెల్దర్ సాగర్ సహకారం మరువలేనిది. గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు,మన గ్రామ పంచాయతీ కార్యదర్శి తీగల రజిత,మందల మధుకర్ రెడ్డి,మరియు మన సిబ్బంది సేవలు మరువలేనివి గడిచిన పదవీకాలంలో మేము ఎవరినన్నా ఇబ్బంది పెట్టిన అనుకోని కారణాల వల్ల ఎవరన్న ఇబ్బంది పడ్డా కొన్ని కారణాల వల్ల కొన్ని పనులు నిర్లక్ష్యం చేసిన మమ్ములను పెద్ద మనసుతో క్షమించగలరని కోరుచున్నాము.గడిచిన ఐదేళ్లలో అభివృద్ధి పనులకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు మరియు గ్రామ పెద్దలకు,గ్రామ ప్రజలకు, జర్నలిస్టులకు వివిధ డిపార్ట్మెంట్ అధికారులకు గ్రామ అభివృద్ధికి సహకరించిన పెద్దలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి తీగల రజిత, పిఎసిఎస్ సొసైటీ డైరెక్టర్ మందల చిన్న వెంకట రమణ రెడ్డి,గ్రామ సర్పంచ్ మందల సుచరిత శ్రీధర్ రెడ్డి,ఉప సర్పంచ్ భూక్యా శంకర్, గుడి కమిటీ చైర్మన్ మందల మధుకర్ రెడ్డి,వార్డ్ మెంబెర్స్ కాంతాల సర్సింహరెడ్డి,సాద అనిత రమేష్,బైరమల్ల రాజయ్య, మోరే సరితరవి,గంప లావణ్య,మాజీ ఎంపీటీసీ జనగాం రవీందర్,చర్లపల్లి సునిత సతీష్,వెలిషోజు ప్రేమ్ సాగర్,గ్రామ సిబ్బంది ఇటుకాల రామయ్య, బొజ్జం సత్యపాల్ రెడ్డి, తంగళ్ళపల్లి వెంకటేష్,గువ్వ రవి,కొమురవెల్లి రమేష్, చిరుతల రామాయణ కళాకారుడు గువ్వ సూరయ్య,మెరుగు మల్లయ్య,రవి,వైద్య సిబ్బంది,అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి పార్లమెంట్ టికెట్ కోసం ఆశావహుల తహతహ

- రేసులో సినీ నటుడు
- నేను సైతం అంటున్న హరి నాయక్, రాజేష్ బాబు, ప్రకాష్ రాథోడ్



**ఖానాపూర్ జనవరి 31 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసేందుకు అభ్యర్థులు నేనంటే నేనంటూ ముందుకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో బిజెపి అధిష్టానం మాత్రం సిట్టింగులకే అవకాశం కల్పిస్తామంటూ అక్కడక్కడ ఇదివరకే ప్రకటనలు చేసిన సంగతి పాఠకులకు విధితమే. ఇదిలా ఉండగా ఇటీవలే ముగిసిన అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల బరిలో పోటీ చేసిన ఎంపీలు తెలంగాణ వ్యాప్తంగా ఓటమి చవి చూసిన సంగతి అందరికీ తెలిసిందే. అధిష్టానం పార్లమెంట్ బరిలో పాత అభ్యర్థులే ఉంటారని తేల్చేసినట్లు విశ్వసనీయ సమాచారం. కాగా ఆదిలాబాద్ పార్లమెంటు టికెట్ కోసం భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేసేందుకు నిర్మల్ జిల్లాలోని బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, గజిటెడ్ అధికారి ప్రకాష్ రాథోడ్ తో పాటు సినీ ప్రముఖుడు మహబూబ్ నగర్ జిల్లా అచ్చంపేట గ్రామానికి చెందిన అభినవ సర్దార్ కేతావత్ బిజెపి టికెట్ ఆశిస్తున్న వారిలో ప్రముఖంగా పేర్లు వినిపిస్తున్నాయి. ఇదివరకే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల బరిలో నిలిచి ఓటమి చవిచూసిన మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ నాకే ఎంపీ టికెట్ వస్తుందని కిందిస్థాయి నాయకుల్లో ప్రకటించు కున్నట్లు కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. కాగా గత మూడు దఫాలుగా అసెంబ్లీ ఎన్నికలలో వివిధ పార్టీల నుండి బరిలో నిలిచి ఓటమిని చవిచూసిన అజ్మీరా హరినాయక్ సైతం ఆదిలాబాద్ పార్లమెంటు బిజెపి పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు పోటీపడుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఎంపీ బాబురావు మాత్రం ఎక్కడ పెదవి విప్పిన దాఖలాలు కానరావడం లేదు. ఎంపీ పదవిని అధిరోహించిన సోయం బాబురావు నియోజకవర్గంలో ఎక్కడా ప్రజలతో సంబంధాలు పెట్టుకున్నట్లు కానీ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన దాఖలాలు కానీ లేవంటూ బిజెపి ఎంపీ టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులు కొందరు చెబుతున్నారు. అభివృద్ధి చేయడం అటు పక్కన పెడితే ప్రజల్లో కూడా బాబురావు ఎక్కడ కానరాడని చర్చలు కూడా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో బిజెపి టికెట్ ఆశిస్తున్న వారి సంఖ్య పెరగడంతో ఎవరికి టికెట్ వస్తుందో తెలియని పరిస్థితిలో అభ్యర్థులు ఉండగా ఓటర్లు మాత్రం ఎవరు పోటీ చేసినా మోడీయే లక్ష్యంగా ఓట్లు వేస్తామని రచ్చబండ చర్చల్లో చెప్పుకోవడం కోస మెరుపు.

## రాజన్న ఆలయానికి 20 కోట్ల నిధులు మంజూరు

- సీఎం రేవంత్ రెడ్డి

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 31 (జనంసాక్షి) :** వేములవాడ రాజన్న ఆలయానికి హెచ్ఎండీఏ నుండి రావాల్సిన రూ 20 కోట్ల నిధులు వెంటనే విడుదల చేయాలని హెచ్ఎండీఏ అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వేములవాడ టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. వేములవాడలో బ్రిడ్జి నిర్మాణానికి రూ 30 కోట్ల నిధులు మంజూరు చేయాలన సీఎం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. వేములవాడ చెరువు సుందరీకరణకు ప్రత్యేక నిధులు ఇస్తామని హామీనిచ్చారు. త్వరలో మరో సమావేశం ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సంబంధిత అధికారులు హాజరయ్యారు.

## టీఎస్ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు

**హైదరాబాద్, జనవరి 31 (జనంసాక్షి) :** నిబద్ధత, క్రమ శిక్షణతో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తోన్న తమ సిబ్బందిపై కొందరు దాడులకు దిగడాన్ని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) యాజమాన్యం తీవ్రంగా ఖండించింది. ప్రతి రోజూ సగటున 55 లక్షల మంది ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తోన్న సిబ్బందిపై దుర్భాషలాడుతూ దాడులు చేయడం ఏమాత్రం సమంజసం కాదని పేర్కొంది. టీఎస్ఆర్టీసీ సిబ్బంది విధులకు ఆటకం కలిగించే, దాడులకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం చర్యలుంటాయని, పోలీస్ శాఖ సహకారంతో నేరస్థులపై హిస్టరీ షీట్స్ తెరిచేలా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. సిబ్బందిలో ఆత్మస్థైర్యం దెబ్బతీసే ఇలాంటి ఘటనలకు పాల్పడితే ఏమాత్రం ఉపేక్షించబోమని టీఎస్ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది. టీఎస్ఆర్టీసీ కండక్టర్లపై ఇటీవల మూడు చోట్ల మహిళలు దాడులకు పాల్పడ్డారు. హయత్ నగర్ డిపో-1కు చెందిన ఇద్దరు కండక్టర్లపై నానా దుర్భాషలాడుతూ వేర్వేరుగా దాడికి దిగారు. చిల్లర విషయంలో ఒక మహిళ.. గుర్తింపు కార్డును చూపించి జీరో టికెట్ ను తీసుకోవాలని కండక్టర్ చెప్పినందుకు.. ఆయన సెల్ ఫోన్ లాక్కుని అసభ్యపదజాలంతో మరొక మహిళ దూషించారు. పికెట్ డిపోనకు చెందిన మహిళా కండక్టర్ పై యాదగిరిగుట్టలో కొందరు మహిళలు సాముహికంగా దాడి చేశారు. పై మూడు ఘటనలపై రాచకొండ కమిషనరేట్ లోని సంబంధిత పోలీస్ స్టేషన్ లలో టీఎస్ఆర్టీసీ అధికారులు వేర్వేరుగా ఫిర్యాదు చేశారు. ఆ కేసుల దర్యాప్తు ప్రస్తుతం కొనసాగుతోంది. చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. టీఎస్ఆర్టీసీ నియమావళి ప్రకారమే సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. నిబంధనల మేరకే టికెట్ల జారీ ప్రక్రియను కండక్టర్లు కొనసాగిస్తున్నారు. ప్రయాణికులు ఒక వేళ టికెట్ తీసుకోకుంటే.. అది చెకింగ్ లో గుర్తిస్తే ఆ సిబ్బంది ఉద్యోగాలు ప్రమాదంలో పడతాయి. వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కావున ప్రతి ఒక్కరూ ప్రయాణ సమయంలో విధిగా టికెట్ తీసుకుని సిబ్బందిని సహకరించాలని టీఎస్ఆర్టీసీ విజ్ఞప్తి చేస్తోంది. మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని టీఎస్ఆర్టీసీ సిబ్బంది సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. ఓపిక, సహనంతో విధులు నిర్వర్తిస్తూ ప్రతి రోజూ సగటున 27 లక్షల మంది మహిళా ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చుతున్నారు. ఒరిజనల్ గుర్తింపు కార్డు తప్పని సరి అని సిబ్బంది చెబుతున్నా.. కొందరు ఇప్పటికీ ఫొటో కాపీలను, స్మార్ట్ ఫోన్ లలో గుర్తింపు కార్డులను చూపిస్తున్నారు. ఈ దాడి ఘటనలు సిబ్బందిలో ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడంతో పాటు మనోవేదనకు గురిచేస్తున్నాయి. మహాలక్ష్మి స్కీంను వినియోగించుకోవాలంటే కచ్చితంగా ఒరిజినల్ గుర్తింపు కార్డును సిబ్బందికి చూపించి.. విధిగా జీరో టికెట్ ను తీసుకోవాలని టీఎస్ఆర్టీసీ సూచిస్తోంది.

## కోదండరాంపై వ్యతిరేక చర్యలను ఖండిస్తున్నాం

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

**మంథని, (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ కోటా కింద ప్రొఫెసర్ కోదండరాం ను ఎమ్మెల్సీగా నియమించడానన్ని కొందరు అడ్డుకుంటున్న విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, ఒకప్పటి జేఏసీ మాజీ కన్వీనర్ కోదండరాం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అలాగే తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు చేసి జైలుకు వెళ్లలేదనే నేపంతో ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు తెలంగాణ ఉద్యమకారులకు చెందవనే అంశాన్ని సవరించాలన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేస్తున్నామని, ఉద్యమకారులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం కొరకు రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు కృషి చేయాలని అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు రామడుగు మారుతి రావు, ప్రధాన కార్యదర్శి ముష్క ఈశ్వరమ్మ, సంయుక్త కార్యదర్శి పల్లె రాజయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంథని పవిజయ్ కుమార్, ఉప్పు మల్లయ్య, కాశిపేట సాంబయ్య, గుండ్రెడ్డి మల్లారెడ్డి, దొడ్డ లింగయ్య, జిమ్మీడ కొండయ్య, కుడుతుల లక్ష్మీనారాయణ కోరారు.

## స్టాఫ్ నర్స్‌లను హైదరాబాద్ తీసుకెళ్లిన వైద్యాధికారులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 31 (జనం సాక్షి) :** కామారెడ్డి జిల్లాలో నూతనంగా టిఎస్‌పిఎస్‌సి ద్వారా ఎంపికైన 176 మంది స్టాఫ్ నర్స్ లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నాలుగు ఆర్టీసీ బస్సుల ద్వారా బుధవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియం కు పంపామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.లక్ష్మణ్ సింగ్ తెలిపారు. బుధవారం కామారెడ్డి నుంచి రెండు బస్సులు, బాన్సువాడ, బిచ్కుంద నుంచి ఒక్కో బస్సును లయజన్ ఆఫీసర్, ఆరోగ్య శాఖ సిబ్బంది సహకారంతో తీసుకెల్లారని చెప్పారు. ప్రతి బస్సులో పోలీస్ కానిస్టేబుల్ వెళ్ళినట్లు ఆయన తెలిపారు. నూతనంగా ఎంపికైన స్టాఫ్ నర్సులు ఎల్.బి.స్టేడియం లో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియమక పత్రాలు అందుకుంటారని లక్ష్మణ్ సింగ్ తెలిపారు. జిల్లా నుండి బయలుదేరి వెళ్లిన స్టాఫ్ నర్స్ లకు భోజన, వసతి కల్పించామన్నరు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ చంద్రశేఖర్, శోభారాణి, శిరీష, మోహన్, ప్రోగ్రాం అధికారులు అనిల్ కుమార్, రాధిక రాణి, వేణుగోపాల్, 20 మంది వైద్యారోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ముస్త్యాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

- మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ముస్త్యాల గ్రామ సర్పంచ్

**రామగిరి, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు బుధవారం హైదరాబాదులో రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిళ్ళ శ్రీదర్ బాబు ని కలిసి పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. నిరుద్యోగుల కోసం స్థానిక ఓబీ కంపెనీలలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని, ముస్త్యాల గ్రామానికి నిధులు మంజూరు చేయాలని, ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని గ్రామానికి నీళ్లకోసం నిధులు మంజూరు చేయాలని, బోర్వెల్స్ మంజూరు చేయాలని సర్పంచ్ రామగిరి లావణ్య ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును కోరారు. సర్పంచి వినతిపై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు.

## గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**వీణవంక జనవరి 31 (జనం సాక్షి) :** వీణవంక మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భవన నిర్మాణానికి అప్పటి తెలంగాణ ప్రభుత్వం 20 లక్షల రూపాయలు మంజూరు చేసిందని ఆయన అన్నారు.అనంతరం సర్పంచుల పదవీకాలం ముగిసే సమయంలో వారిని గౌరవించాలని ఉద్దేశంతో వారి పదవి కాలంలోనే ప్రారంభోత్సవం చేసామన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు అన్నారు ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతి సురేందర్ రెడ్డి లకు శాలువాతోసత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలోజడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ.ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి.జడ్పీటీసీ వనమాల సాదవరెడ్డి గ్రామ సర్పంచ్ జ్యోతి సురేందర్ రెడ్డి.పీఎస్ సిఎస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి లతోపాటు వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన సమాజం కోసం ఉన్నతమైన నాయకున్ని ఎన్నుకోండి

- మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి, రైస్‌అప్ ఇండియా తెలంగాణ స్టేట్ ఇన్‌చార్జ్ కెప్టెన్ మధుసూధన్‌రెడ్డి

**కరీంనగర్, జనవరి 31 (జనంసాక్షి) :** మెరుగైన సమాజం కోసం ఉన్నతమైన నాయకులను ఎన్నుకోవాలని మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి, రైస్‌అప్ ఇండియా తెలంగాణ స్టేట్ ఇన్‌చార్జ్ కెప్టెన్ మధుసూధన్‌రెడ్డి అన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన థింక్ థాంక్ మీట్‌లో వారు మాట్లాడారు. ఈ ఆధునిక సమాజంలో కాలానికి అనుగుణంగా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ సేవలు రాజకీయాలను కూడా ఎంతో ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. ప్రజలను ఏమార్చే డిజిటల్ సేవలు కొన్నైతే, పథకాలు ఆశ చూపేవారు కొందరున్నారని, కులం పేరుతో మతం పేరుతో ప్రాంతం పేరుతో ఓట్లు దండుకునే వారు మరికొందరు, వాటిని కొనుక్కునేవారున్నారని, ఈ మొత్తం ప్రక్రియలో ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టు చూపించి ప్రజలను మభ్యపెట్టడం అన్ని పార్టీలకు ఆనవాయితీ అయిపోయిందని తెలిపారు. ఈ గందరగోళం మధ్య ప్రజలకు ఎవరు మంచి నాయకులు, ఎవరు అర్హులు, ఎవరు సామర్థులు, ఎవరు వారి జీవితాలలో వెలుగులు నింపుతారు, తేల్చుకోలేని పరిస్థితి నెలకొందని, వీటన్నింటికీ సమాధానం వెతికే ప్రక్రియే ఈ రైజప్ ఇండియా క్యాంపెయిన్ ఈరోజు జరిగిన థింగ్ ట్యాంక్ మీట్ లో ఒక రాజకీయ నాయకుడికి ఉండవలసిన లక్షణాలు, అర్హతలు మరియు సామర్థ్యాలు గురించి చర్చించినట్టు తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారి నుండి అభిప్రాయాలు సేకరించారు. వాటిపై మరింత లోతుగా విశ్లేషించి రాబోయే ఎన్నికల్లో మెరుగైన సమాజం కోసం ఉన్నతమైన నాయకులను ఎన్నుకునే దిశగా తదుపరి కార్యాచరణ ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా సేవాభావాలు కలిగిన సమర్థవంతమైన నాయకులను మా ఈ రైస్ అప్ ఇండియా క్యాంపెయిన్ ద్వారా 100 లోక్ సభ స్థానాల్లో మద్దతు ఇవ్వాలనే ఆలోచనతో తమ కార్యాచరణ ఉండబోతోందని తెలిపారు.తమతో చేయి కలిపాలని, చైతన్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ మీటింగ్‌లో డాక్టర్ నాగేశ్వర్, డాక్టర్ వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

## సంకల్ప సాధనలో నీలాకాశంలో

# కలిసిపోయిన కల్పనా చావ్లా

*కలలు కనండి వాటిని నెరవేర్చుకోండి అని ప్రముఖ భారతీయ శాస్త్రవేత్త భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారి మాటలు అప్పటికీ ఇప్పటికీ ఎప్పటికీ మరువలేనివి. నేటి విద్యార్థులను యువతను ప్రభావితం చేసే ఈ వాక్యాలు సరిగ్గా సరిపడతాయి కల్పనా చావ్లా కి ఒక దృఢమైన సంకల్పంతో మనో ధైర్యంతో తెగువతో తన కన్న కలలను నెరవేర్చుకుని నిప్పుల ఎగజిమ్ముతు నింగిలోకి దూసుకుపోయిన రాకేటే కల్పనా చావ్లా. ఆకాశంలో కాంతులు విరజిమ్ముతు రాలిపోయిన ఒక నక్షత్రం కల్పనా చావ్లా. ఈమె కలలన్నీ ఆకాశంలోనే కష్టమంతా ఆశయ సాధనలోనే తన కలలను నెరవేర్చుకునేంతవరకు ఆశయ సాధన అన్వేషణలో ఆకాశంలో కలిసిపోయిన కల్పనా చావ్లా ఆమె జీవిత ప్రస్థానాన్ని ఒక్కసారి స్మరిద్దాం.*

కల్పనా చవ్లా భారతదేశంలోని హర్యానా రాష్ట్రంలోని కర్నాల్ పట్టణంలో 1962 మార్చి 17 న జన్మించారు. ఆమె తల్లిదండ్రులు బనారసీలాల్ చావ్లా, సుఖీల. ఆమెకు సునీత, దీప అనే ఇద్దరు అక్కలు, సంజయ్ అనే ఒక అన్న ఉన్నారు. కల్పనా చిన్నప్పటి నుంచే శాస్త్రం మరియు అంతరిక్షం పట్ల ఆసక్తి కలిగి ఉంది. ఆమె పాఠశాలలో ఉత్తమ విద్యార్థినిగా ఉండేది. ఎల్లప్పుడూ తన లక్ష్యాలను సాధించడానికి కష్టపడేది. కల్పనా 1980లో ఢిల్లీలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి మెకానికల్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందారు. ఆ తర్వాత, ఆమె 1982లో స్కాట్స్డేల్, అరిజోనాలోని యారిజోనా స్టేట్ యూనివర్శిటీ నుండి ఎయిర్క్రాఫ్ట్ ఇంజ నీరింగ్‌లో మాస్టర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందారు.కల్పనా 1988లో నాసాలో చేరారు మరియు 1994లో వ్యోమగామిగా ఎంపికయ్యారు. ఆమె 1997లో మొదటి సారిగా కొలంబియా స్పేస్ షటిల్‌లో అంతరిక్ష ప్రయాణం చేశారు. ఆ ప్రయాణంలో, ఆమె రోబోటిక్ ఆర్మ్‌ను ఉపయోగించి హబుల్ స్పేస్ టెలిస్కోప్‌కు మార్పులు చేశారు.2003లో, కల్పనా చావ్లా రెండవసారిగా కొలంబియా స్పేస్ షటిల్‌లో అంతరిక్ష ప్రయాణం చేయాలని నిర్ణయించుకున్నారు. ఆ ప్రయాణంలో, ఆమె యునైటెడ్ స్టేట్స్ స్పేస్ షటిల్ యొక్క ఫర్నీచర్ మరియు ఇతర వస్తువులను అంతరిక్షంలోకి తీసుకెళ్లాలని భావించారు.అయితే, 2003 ఫిబ్రవరి 1 న కొలంబియా స్పేస్ షటిల్ భూ వాతావరణంలోకి ప్రవేశిస్తుండగా, అది నాశనమైంది. షటిల్‌లో ఉన్న ఏడుగురు సిబ్బందిలో కల్పనా చావ్లా కూడా ఒకరు.కల్పనా చావ్లా భారతదేశానికి ఒక గొప్ప గౌరవం. ఆమె ఒక సాధారణ కుటుంబంలో పుట్టి, తన కృషితో మరియు పట్టుదలతో అంతరిక్షంలోకి వెళ్లగలిగింది. ఆమె భారతీయ మహిళలకు ఒక స్ఫూర్తిదాయక వ్యక్తి. కల్పనా చావ్లా జీవిత చరిత్ర భారతదేశంలోని అనేక పాఠశాలలు మరియు కళాశాలల్లో చదువుతున్నారు. ఆమె గురించి అనేక పుస్తకాలు మరియు వ్యాసాలు వచ్చాయి. ఆమె పేరు మీదుగా అనేక వీధులు, స్కూల్‌లు మరియు సంస్థలు నామకరణం చేయబడ్డాయి. కుటుంబం నా కుటుంబ సభ్యులు అన్న చదువులన్నా చదువులు చెప్పే ఉపాధ్యాయులన్న స్నేహితులన్నా కల్పనా చావ్లాకి ఎనలేని అభిమానం కొత్త కొత్త లోకాలలో కొత్త ఆలోచనలతో ఈమె ఎప్పుడు ఊహల్లో తేలాడుతూ తన ఊహలను దగ్గర చేర్చుకుంటూ తన ఆశయ సాధనలో అంతరిక్షంలోనే అంతులేని అనంత లోకంలో కలిసిపోయింది. భారతదేశ చరిత్రలో మహిళా చరిత్రలో మరీ ముఖ్యంగా అంతరిక్ష చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచిపోయిన ఒక ధ్రువతార కల్పనా చావ్లా ఈమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి విద్యార్థులు తమ ప్రతిభను ఘనపరిచి దేశ భవిష్యత్తుకు సహకరిస్తారని ఆశిద్దాం.

**(ఫిబ్రవరి 1 కల్పనా చావ్లా వర్ధంతి సందర్భంగా)**

**పూసపాటి వేదాద్రి**
కవి, సాహితీ విశ్లేషకులు
9912197694

---

**బిఆర్ఎస్ ఖేల్ ఖతం కానున్నదా? పరిస్థితి చూస్తే ఇది నిజమే అనిపిస్తున్నది. అంతా స్వయం కృతాపరాదమే అనకు తప్పదు. మంచి,చెడులు తెలియనంతగా అహం తలకెక్కితే, తమ తప్పులకన్నా ఎక్కువ, ఇతరుల తప్పులను ఎంచువాడి పరిస్థితే ఇది!తెలంగాణ లో నిర్మాణం లేని పార్టీ అంటే బిఆర్ఎస్ మాత్రమే అని పేర్కొనక తప్పదు! అధికారం కోసం ఏర్పాటు అయ్యో పార్టీలు సైతం కొంత నిర్మాణం తో ఉంటాయి. తెలుగు రాష్ట్రాల్లో టిడిపిని ఒక నిర్మాణం గల రీజినల్ పార్టీ గా పేర్కొనవచ్చు! ఎన్టిఆర్ ఆ పార్టీకి అలాంటి పునాది వేశారు. ఆయన తర్వాత చంద్రబాబు నాయుడు టిడిపి ని ఒక నిర్మాణం గల పార్టీగా తీర్చిదిద్దారు అనవచ్చు! అదే పార్టీ నుంచి బయటకు వచ్చి తెలంగాణ కోసం టీఆరెస్ ను ఏర్పాటు చేసినప్పటికి ఉద్యమం సందర్భంగా ఏమోగానీ, అనంతరం అధికారం లో పది ఏండ్లు ఉన్నా మాజీ సీఎం కేసీఆర్ పార్టీ నిర్మాణం ను నిర్లక్ష్యం చేశారు.**

# బీఆర్ఎస్ 'ఖేల్ 'ఖతం కానుందా?



ఆయన చరిష్మా ఒక్కటే ఇన్నాళ్లు తమని అధికారం లో ఉంచింది, అనే గర్వం, అహం తో కొనసాగారు. అదే అహం వల్ల పార్టీ మూడో సారి ఓటమి చవి చూసినా ఇంకా తగ్గలేదు అనిపిస్తున్నది.టీఆరెస్ ను బిఆర్ఎస్ గా మార్చి తనకు తాను జాతీయ నేతగా ఫోకస్ చేసుకునే ప్రయత్నం లో తెలంగాణ లో అధికారం కోల్పోయారు.తోటి పార్టీ ఎమ్మెల్యే లు, ఎంపీ లు, మంత్రుల పట్ల చులకన భావం, స్థానిక సంస్థల ప్రతినిధులకు సైతం కనీస మర్యాద పార్టీ లో లేకపోవడం, స్థానికేతర మంత్రుల ను , కొందరు స్థానిక, స్థానికేతర,ఎమ్మెల్యే లను జిల్లా పార్టీ అధ్యక్షులు గా నియమించడం, జిల్లా పార్టీ కార్యాలయం ల ఫంక్షనింగ్ లేకపోవడం, అన్ని చోట్ల నిర్లక్ష్యమే, తానా షాహిగిరే, కొట్టొచ్చినట్లు కనబడడం, పార్టీ అనుబంధ సంఘాల పట్ల చిన్న చూపు, పార్టీ తో సంబంధం లేని వారికి, బందువులకు, దోస్తులకు, ప్రభుత్వ పదవులు ఇవ్వడం, ఉద్యమకారులను నిర్లక్ష్యం చేయడం, వెరసి ఇప్పుడు అధికారం కోల్పోయిన పరిస్థితి వచ్చింది. అధికార అహం పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు గా ఉన్న కేటీఆర్ కైతే, అధికారం ఉండగా ఎంత నెత్తిన ఎక్కి నృత్యం చేసిందో, ఇప్పుడు అధికారం పోయిన తర్వాత కూడ అది ఇంకా నెత్తి మీదే ఉంది అనేది తెలంగాణ అంతా చూస్తున్నదే!రాష్ట్రంలో అధికారం కోల్పోయిన తర్వాత పార్టీ అనుబంధ టిబిజీకేఎస్, ఆ యూనియన్ నేతల పట్ల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యవహరించిన తీరు ను, ఆ అవమానం ను నల్ల నేల ఎలా మర్చిపోగలదు?ఇటీవల గవర్నర్ కోటాలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సిఫార్సు తో గవర్నర్ ఎమ్మెల్సీ లుగా నియమించిన తెలంగాణ ఉద్యమం ను నడిపిన జేఏసీ ఛైర్మెన్, టిజెఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ను, సియాసత్ న్యూస్ ఎడిటర్ అమేర్ ఖాన్ లను ప్రమాణ స్వీకారం చేయనీయకుండా అడ్డుకునే పరిస్థితి, కౌన్సిల్ స్పీకర్ కావాలని డిలే చేయడం, కోర్ట్ కు వెళ్లి స్టే తీసుకుని రావడం, ఇదంతా ఎందుకు కెసిఆర్ జీ? కోదండరాం ను ఇంద్రుడు, చంద్రుడు, తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి అని పొగిడిన వారే ఇప్పుడు, మీరు ఇవ్వని గౌరవం ఇంకొకరు ఇస్తే, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తే ఎందుకు అంత కక్ష? ఎందుకు అంత కండ్ల మంట?బిఆర్ఎస్ పార్టీ విధానాల వల్ల ఇప్పటికే స్థానిక సంస్థల నుంచి బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ లోకి వెళ్లి పోతున్నారు.బిఆర్ఎస్ జిల్లా లలో ఖాళీ అవుతున్నది.ఎమ్మెల్యే లు, ఎంపీ లు బిఆర్ఎస్ వైపు చూస్తున్నారు. ఇంకా బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోటానికి కారణం తెలిసి కూడా తెలియకుండా ఇంకా తమ తానా షాహీ గిరిని కొనసాగిస్తే ఎలా?నేల మీది నిజం గ్రహించకుండా, అధికారమే సర్వస్వం అనుకునే వారికి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కర్రు కాల్చి అసెంబ్లీ ఎన్నికలకన్నా, అతి పెద్ద వాత పెట్టనున్నారు అనక తప్పదు! ఒక తెలంగాణాలోనే కాదు, దేశం అంతా కేంద్రం లో 400 ఎంపీ సీట్ల కలలు కంటున్న, ఇప్పుడు అధికారం లో ఉన్న పార్టీ కి సైతం అధోగతి, అదే గతి పట్టనుంది! బీహార్ లో రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు, మీద, కేంద్రం మీద వేలాది మంది నిరుద్యోగ యువత తిరగబడి ప్రస్తుతం పోరాడుతున్న తీరు భవిష్యత్ పరిణామాలను చెప్పకే చెబుతున్నాయి! అక్కడి సీఎం పల్టురాం నితీష్ కుమార్ కు,ఆయనకు మద్దతు నిచ్చిన బీజేపీ కి ఇదో పెద్ద 'షాక్ 'అనక తప్పదు!

**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

---

# సముద్ర తీరాన్ని కాపాడే సాహస వీరులు!!

ఇండియన్ కోస్ట్ గార్డ్ డే ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 1 తేదీన దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు మరియు జైసల్మేర్ నుండి ఇందిరా పాయింట్ వరకు దాదాపు 7516.7 కి.మీ.పొడవు కలిగిన విస్తారమైన తీర ప్రాంతం మన దేశం కలిగి ఉంది. ఈ తీరప్రాంత భద్రతకు ఇండియన్ కోస్ట్ గార్డ్ ( భారతీయ తీర రక్షక దళం ) బాధ్యత వహిస్తుంది. భారతదేశ తీర ప్రాంత సరిహద్దులు, ద్వీపాలను రక్షించడంలో మరియు భారతీయ మత్స్యకారులకు రక్షణ కల్పించడంలో భారతీయ తీర రక్షక దళం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద కోస్ట్ గార్డ్.

**ఇండియన్ కోస్ట్ గార్డ్ డే చరిత్ర:** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత నావికాదళం దేశ సముద్ర సరిహద్దుల భద్రతకు బాధ్యత వహించింది. 1960వ దశకంలో, సముద్రం ద్వారా జరిగే వస్తువుల అక్రమ రవాణా భారతదేశ దేశీయ ఆర్థిక వ్యవస్థకు ముప్పు తెచ్చింది. సముద్రాల మీదుగా సాగే స్మగ్లింగ్ ప్రబలంగా ఉంది మరియు దేశ ఆర్థిక వ్యవస్థకు ముప్పు తెచ్చింది. కస్టమ్స్ మరియు ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ వంటి ప్రస్తుత సముద్ర ఏజెన్సీలకు ఈ పెద్ద ఎత్తున స్మగ్లింగ్ కార్యకలాపాలను నియంత్రించే సామర్థ్యం లేదు మరియు ప్రాదేశిక జలాల్లో కూడా అక్రమ నాళాలను అడ్డగించే సామర్థ్యం లేదు. ఈ సమస్యను పరిష్కరించడానికి, నాగ్ చౌదరి కమిటీని 1970లో ఇండియన్ నేవీ మరియు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేశారు. ఆగస్టు 1971లో, భారతదేశం విస్తారమైన తీరప్రాంతంలో గస్తీ నిర్వహించాల్సిన అవసరాన్ని కమిటీ గుర్తించింది, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను గుర్తించేందుకు ఆఫ్‌షోర్ ఫిషింగ్ ఓడల రిజిస్ట్రీని ఏర్పాటు చేసింది మరియు చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో నిమగ్నమైన నౌకలను అడ్డుకునేందుకు సమర్థమైన మరియు సుసంపన్నమైన దళాన్ని ఏర్పాటు చేసింది. ఆ సేవలను అందించడానికి అవసరమైన పరికరాలు, మౌలిక సదుపాయాలు మరియు సిబ్బంది సంఖ్య మరియు స్వభావాన్ని కూడా కమిటీ పరిశీలించింది. ముంబయి (అప్పటి బొంబాయి) హైలో చమురును కనుగొనడం మరియు అధిక-విలువైన ఆఫ్‌షోర్ ఇన్‌స్టాలేషన్‌ల అభివృద్ధి, భారతదేశ పారిశ్రామిక మరియు ఆర్థిక ప్రయోజనాలలో అత్యంత కీలకమైన ఈ ప్రాంతంలో రక్షణ మరియు విపత్తు ప్రతిస్పందన కోసం చర్యలు కూడా అవసరమైనందువల్ల ప్రభుత్వం స్మగ్లింగ్ మరియు ఇతర చట్టవిరుద్ధమైన సముద్ర కార్యకలాపాలను ఎదుర్కోవడానికి ప్రస్తుతం ఉన్న యంత్రాంగంలోని లోపాలను పరిశీలించడానికి మరియు భారతదేశ సముద్రాన్ని రక్షించడానికి చర్యలను సూచించడానికి కె యఫ్ రుస్తమ్‌జీ అధ్యక్షతన సెప్టెంబర్ 1974లో ఒక కమిటీని నియమించింది. 1975లో ఈ కమిటీ తన నివేదికలో మన సముద్ర ప్రాంతాల సాధారణ పర్యవేక్షణ మరియు పోలీసింగ్ కోసం కోస్ట్ గార్డ్ తరహా సంస్థను ఏర్పాటు చేయాలని గట్టిగా సిఫార్సు చేసింది. 1977లో. భారత నావికా దళం నుండి బదిలీ చేయబడిన రెండు యుద్ధనౌకలు మరియు ఐదు పెట్రోలింగ్ బోట్‌లతో కూడిన కోస్ట్‌గార్డ్‌ను ఏర్పాటు చేయడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. ఈ విధంగా ఇది భారత పార్లమెంటు యొక్క కోస్ట్ గార్డ్ చట్టం 1978 ద్వారా 1 ఫిబ్రవరి 1977న అధికారికంగా స్థాపించబడింది ఇది రక్షణ మంత్రిత్వ శాఖ క్రింద పనిచేస్తుంది. భారత జలాలు మరియు ప్రత్యేక ఆర్థిక మండలిలో నిఘా కోసం కేవలం ఏడు నౌకల బలంతో ఇండియన్ కోస్ట్ గార్డ్‌ను 19 ఆగస్టు 1978న అప్పటి ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ అధికారికంగా ప్రారంభించారు. మొదటి ఇండియన్ కోస్ట్ గార్డ్ షిప్ ఐ యన్ సి జి కుతార్ 1978లో భారత నావికాదళం నుండి ఇండియన్ కోస్ట్ గార్డ్‌కు బదిలీ చేయబడింది. ప్రస్తుతం 158 నౌకలు, 78 విమానాలు మరియు 13,954 మంది సిబ్బంది ఉన్నారు.

**ఇండియన్ కోస్ట్ గార్డ్ డే యొక్క ప్రాముఖ్యత :** ఇండియన్ కోస్ట్ గార్డ్ యొక్క నినాదం "మేము రక్షిస్తాము". మన దేశ సముద్ర సరిహద్దులను రక్షిస్తుంది మరియు సముద్ర మార్గాలలో జరిగే ఏవైనా అనుమానాస్పద లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలను నియంత్రిస్తుంది. సముద్రంలో మత్స్యకారులను కాపాడుతుంది. అవసరమైనప్పుడు వారికి సహాయం చేస్తుంది. సముద్ర జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు కూడా పనిచేస్తుంది. ఇండియన్ కోస్ట్ గార్డ్ సిబ్బంది కూడా శాస్త్రీయ సమాచారాన్ని సేకరిస్తారు.

**విజన్ మరియు మిషన్ :** సముద్ర చట్టాలు మరియు నిబంధనలను అమలు చేస్తుంది, స్మగ్లింగ్, అక్రమ చేపలు పట్టడం మరియు ఇతర సముద్ర నేరాలను అరికడుతుంది. చమురు మరియు ఇతర ఖనిజాలతో సహా మన సముద్రం మరియు ఆఫ్ షోర్ సంపదను తీవ్రవాదం, పైరసీ మరియు అక్రమ చొరబాట్లు నుండి రక్షిస్తుంది. ఆపదలో ఉన్న నావికులకు సహాయం చేస్తుంది. సముద్రం, వేట, అక్రమ రవాణా మరియు మాదక ద్రవ్యాలకు సంబంధించి సముద్ర చట్టాలను అమలు చేస్తుంది. సముద్ర పర్యావరణం మరియు జీవావరణ శాస్త్రాన్ని సంరక్షించి అరుదైన జాతులను కాపాడుతుంది. శాస్త్రీయ డేటాను సేకరించి యుద్ధ సమయంలో నౌకాదళాన్ని బ్యాకప్ చేస్తుంది. స్మగ్లింగ్ వ్యతిరేక కార్యకలాపాలలో కస్టమ్స్ శాఖ మరియు ఇతర అధికారులకు సహాయం చేస్తుంది. ప్రారంభం నుండి నేటి వరకు సముద్రంలో సుమారు 11,561 మంది ప్రాణాలను కాపాడింది. సముద్రంలో స్మగ్లింగ్ నిరోధక మరియు మాదక ద్రవ్యాల నియంత్రణలో పాల్గొని 2023లో 478 కోట్లతో కలిపి 15343 కోట్ల రూపాయల విలువైన నిషిద్ధ వస్తువులను స్వాధీనం చేసుకుంది.

**(ఫిబ్రవరి 1 తేదీ ఇండియన్ కోస్ట్ గార్డ్ డే సందర్భంగా...)**

**జనక మోహన రావు దుంగ**
**8247045230**

---

# గద్దరన్న పేరిట అవార్డ్స్.. నివాళి!

**గద్దరన్న గళం మూగబోయి ఆరునెలలు అయ్యింది.జనవరి 31 న అన్న జయంతి కార్యక్రమం లో సీఎం రేవంత్ రెడ్డి గద్దరన్న పేరు మీద ( నంది అవార్డ్స్ స్థానంలో ) అవార్డ్స్ ఇస్తామని ప్రకటించారు.గద్దర్ పేరు మీద జిల్లా ఉండాలనే ప్రతిపాదనను కూడ అంగీకరించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన పట్ల తెలంగాణ మాత్రమే కాదు, దేశం నలు మూలల ఆయన అభిమానులు, ముఖ్యంగా కళాకారులూ హర్షం వ్యక్తం చేశారు.పాట,మాట అయి పాలకులను ప్రశ్నించే ఆ గళం,గొంతు ఊపిరి విడిచి అరునెలలు దాటినా ఆయన పాట వినిపిస్తూనే ఉన్నది. భారతదేశం లోనే తనకంటూ ఉద్యమాలు, పోరాటలలో ప్రత్యేక గొంతుగా ప్రజల పక్షంలో నిలబడి అయిదు దశాబ్దాల పాటు పోరాడిన గద్దర్ అన్న,**

ప్రజా యుద్ధనౌక 'పొడుస్తున్న పొద్దుమీద అనే పాట పాడిన ఆ గొంతు మాత్రం ఇంకా వినిపిస్తూనే ఉన్నది.అదేవిధంగా 'మాభూమి' చిత్రంలో బండెనక బండికట్టి.... పదహారు బండ్లు కట్టి అనే పాట.. అమ్మ తెలంగాణమా! అని నినదించిన ఆ గొంతు కు నీరజనాలు!. ఆసుపత్రిలో గుండె ఆపరేషన్ చేయించుకున్న తరువాత అనారోగ్యంతో మృత్యువుతో పోరాడి, పోరాడి ఓడిపోయారు. 1997 ఏప్రిల్ 6న ఖమ్మంలో గద్దర్పై పోలీసుల కాల్పులు జరిగాయి. అప్పుడు ప్రాణాపాయంతో బయటపడినప్పటికి ఆయన శరీరంలో బుల్లెట్ మాత్రం.. ఆయన ఊపిర వదిలే వరకు ఆయన వెంటే ఉంది. శరీరంలో బులెట్ ఉంచుకొనే ఆయన 26 ఏళ్లు జనం కోసం బతికారు. 1975లో కెనరా బ్యాంక్ క్లర్క్ పనిచేస్తూ ప్రజా ఉద్యమంలోకి వచ్చిన గద్దర్ 1985లో జన నాట్యమండలిలో చేరారు. 1949లో మెదక్ జిల్లా తుప్రాన్ లోని లచ్చమ్మ-శేషయ్య దంపతులకు జన్మించిన గద్దర్ అసలు పేరు గుమ్మడి విఠల్రావు. ఆయన అలుపెరగని విప్లవోద్యమ నాయకుడు, కళాకారుడు, రచయిత, మానవతావాదిగా పేర్కొనవచ్చు. ఉమ్మడి రాష్ట్రంలోని 23 జిల్లాల తెలుగు ప్రజలతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్, జార్ఖండ్, ఢిల్లీ, కర్ణాటక, కేరళ రాష్ట్రాల ప్రజలకు గుర్తెరిగిన మడిమతిప్పని నాయకుడు. 1987లో కారంచేడులో దళితుల హత్యోదంతంపై నిర్విరామంగా పోరాటం చేశాడు. నీ పాదం మీద పుట్టుమచ్చనై చెల్లమ్మ అనే పాటతో పాటు, అమ్మ తెలంగాణమా అనే పాటలను తన గొంతుతో ఆయన ఎక్కడికి వచ్చినా ఏ కార్యక్రమంలో పాల్గొన్నా అలసటగా ఉన్నా.. పాడే వారు కదం తొక్కే వారు. గోచి, గొంగడి, చేతిలో కర్రకు ఎర్ర జెండా పెట్టుకొని ఆటా పాటలతో కనిపించే గదర్ను అనుకరించే కళాకారులు వేలాది మంది ఉన్నారు. గద్దర్ శిశ్యులకు లెక్కేలేదు. అచ్చం గద్దరన్న గొంతు నీది అంటే మురిసిపోయే వేల కళాకారులు కంట తడి పెడుతున్నారు.1969లో జరిగిన తెలంగాణ ఉద్యమంతో పాటు, 1990 తర్వాత స్వరాష్ట్రం సాధించే వరకు జరిగిన ఉద్యమంలో గద్దర్ పాత్ర కీలకంగా పేర్కొనవచ్చు. ఇటీవలనే గద్దర్ భారత్ జోడో యాత్ర సందర్భంగా ఆ తదుపరి కూడా పలు మార్లు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని కలిశారు. మన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గద్దర్ కు ఆప్తుల్లా ఉండేవారు!పలు సభల్లో నూ గత బిఆర్ ఎస్ నాయకత్వం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ మాట్లాడడం, పాటలు పాడడం జరిగింది. ఢిల్లీలో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు కూడా ఆయన పేర్కొన్నారు. దాని ద్వారా ఎన్నికల్లోకి రావాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు. అ ఆశయం ఫలించకుండానే గద్దరన్న మనల్ని వీడి పోయారు. ప్రభుత్వం నుంచి నంది అవార్డును సైతం తిరస్కరించిన గద్దరన్న మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటుగా పేర్కొనవచ్చు. తెలుగు, హిందీ, ఇంగ్లీషు భాషలను ధారళంగా మాట్లాడగలిగే, డ్రాఫ్ట్ చేయగలిగే, పాటలు రాసి పాడ గలిగే కవి,గాయకుడు గద్దరన్న హైదరాబాదులో ఇంనీరింగ్ చదివారు. విద్యాభ్యాసం నిజామాబాద్, మహేబూబ్నగర్లో పూర్తయింది. దాదాపు అన్ని రాజకీయ పార్టీలతో అయనకు అభినాభావ సంబంధం ఉంటూ వచ్చింది. గద్దరన్నకు భార్య ముగ్గురు పిల్లలున్నారు.గద్దరన్న జయంతి కార్యక్రమం లో వారంతా పాల్గొన్నారు. కళాకారులు అంతడుపుల నాగరాజు, జయరాజు, విమలక్క, ఎంతో మంది పాల్గొన్నారు.

### నల్ల నేలంటే ఆయకు ప్రాణం..

74 సంవత్సరాల వయసులో ఊపిరి విడిచిన గద్దరన్నకు సింగరేణి ప్రాంతంలోని నల్ల నేలంటే ప్రాణం నల్ల నేలలో గోలేటి నుంచి మందమర్రి, బెల్లంపల్లి, గోదావరిఖని, భూపాలపల్లి, కొత్తగూడెం, మనుగూరు వరకు రెండు దశాబ్దాల క్రితమే గద్దరన్న ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సింగరేణీని కాపాడుకునే లక్ష్యంతో సుధీర్ఘ పాదయాత్ర నిర్వహించారు. రాష్ట్రంతో పాటు సింగరేణి ప్రాంతంలో కార్మికులను విప్లవకారులను రాత్రికిరాత్రి ఇంటి నుంచి పట్టుకెల్లి పోలీసులు నకిలీ ఎన్ కౌంటర్ల కిందా కాల్చి చంపిన సందర్భంలో స్వయంగా రంగంలో దిగి నకిలీ ఎన్ కౌంటర్లను ఆయన వ్యతిరేకించారు. ఓపెన్కాస్టు బొగ్గు బావులను వ్యతిరేకిస్తూ ఆదోళనలు జరిగినప్పడల్లా నల్లనేలకు చేరుకుని ఆందోళనల్లో పాల్గొన్నారు. ఓపెన్ కాస్ట్ బొగ్గుబావుల్లో తెలంగాణ ప్రాంతం గ్రామాలు, వ్యవసాయ భూములు బొందల గడ్డలుగా మారుతున్నాయని ఆ ప్రాంత ప్రజలు పౌరహక్కుల నేతలు, కార్మిక సంఘాలు ఉద్యమిస్తున్న నేపథ్యయంలో అక్కడికి వచ్చి కార్మిక వర్గానికి మద్దతు పలికారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు తలపెట్టిన సింగరేణి వ్యాప్త ర్యాలీలు, సభల్లో తెలంగాణకు మద్దతునిచ్చిన అన్ని రాజకీయ పార్టీల నాయకులతో కలిసి పాలుపంచుకున్నారు. నల్లనేలలోని బొగ్గుగని కార్మికుల, కళాకారుల ఇండ్లలో గదర్తో దిగిన ఫోటోలు ఇప్పటికి దర్శనం ఇస్తాయి. ఇక్కడి కళాకారులకు ఆయన ఒక స్ఫూర్తిదాతగా

పేర్కొనవచ్చు. ఇటీవలనే ధూంధాం కళాకారుడు, ధూదాం నిర్మాణంలో కీలకమైన పాత్ర పోశించిన అంతడుపులు నాగరాజు చెల్లి వివాహానికి గద్దరన్న 2023,జూన్ 8న మందమర్రి, మంచిర్యాలకు వచ్చి వెళ్లారు. ఆ సందర్భంగా నేను ఆయనతో చాలా సేపు మాట్లాడడం, గడపడం జరిగింది. ప్రత్యక్ష రాజకీయపై చర్చించారు. తెలంగాణ పోరాడి తెచ్చుకున్నప్పటికి ఆశయాలు, ఆకాంక్షలు నెరవేర లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గద్దరన్నతో వ్యక్తిగతంగా ఒక జర్నలిస్టుగా నాలుగు దశాబ్దాల విడదీయలేని అనుభందం ఉంది. ఆయన లాంటి ఎంతో మందికి మొత్తంగా ఈ దేశానికి తెలుగు రాష్ట్రాలకు ముఖ్యంగా తెలంగాణకు సింగరేణి ప్రాంతానికి ఒక స్ఫూర్తి, ఒక ఆదర్శం, ఆయన జీవితం మొత్తంగా రాష్ట్రంలోని ప్రతి ప్రాంత వ్యక్తులను తమ కుటుంబంగా భావించే వారు ఎక్కడికి వచ్చినా ఆయన ఎలా ఉన్నా తప్పనిసరిగా కనిపిస్తే చాలు కౌగిలించుకొని యోగక్షేమాలు అడిగే వారు. ఇప్పుడు ఆ గొంతు మూగబోయింది. విద్యుత్ లా ఊహించే ఆ ఊహా తరంగాలు నిజం మాట్లడే ఆ ప్రజల గొంతు ఇక మనకు వినిపించదు. కనిపించదు. అయితే రికార్డులలోనే మనం ఆయనను చూసుకుంటాం.. వింటాం. గద్దరన్న దేశ్ కే దిల్మే అభి జిందాహై.. పాడే,ప్రశ్నించే,నిలదీసేగళం లో గద్దర్ అన్న బతికే ఉంటాడు... అమర్ రహే గద్దరన్న!ఈ,మీ నల్ల నేల జర్నలిస్ట్ శిరస్సు వంచి మీకు నివాళులు అర్పిస్తున్నాడు.నల్ల నేల లో మీరు చిరస్మరణీయులు!ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు! జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషం గా ఉన్నది!

**- ఎండీ మునీర్,విశ్లేషకులు,**
**సీనియర్ జర్నలిస్ట్**
**9951865223**

---

## 'ఆదిలాబాద్'లోనూ

# అవిశ్వాసం?

నల్లగొండ, మంచిర్యాల, యాదాద్రి భువనగిరి, నేరేడుచర్లతోపాటు పలు మున్సిపాలిటీల్లో అవిశ్వాసాల కారణంగా చైర్మన్, వైస్ చైర్మన్లు తమ పదవులను కోల్పోయారు. ఆయా చోట్ల చక్రం తిప్పిన కాంగ్రెస్.. బీఆర్ఎస్ ను దెబ్బకొట్టింది. ఇప్పుడు ఆదిలాబాద్ మున్సిపాలిటీని టార్గెట్ పెట్టినట్లు తెలిసింది. ఇప్పటికే ఆదిలాబాద్ జిల్లాలో కీలక నేతలైన జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, డీసీసీబీ చైర్మన్ అడ్డిభోజారెడ్డితోపాటు పలువురు కీలక నేతలు గులాబీ దళాన్ని వీడారు. ఇప్పుడు ఆదిలాబాద్ కౌన్సిలర్లను కూడా తమవైపునకు తిప్పుకొని మున్సిపాలిటీని తమ ఆధీనంలోకి తీసుకోవాలని కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది.

### బీఆర్ఎస్ చేతికి చైర్మన్ పీఠం

శివారు గ్రామాల విలీనం తర్వాత ఆదిలాబాద్ మున్సిపాలిటీలో వార్డుల సంఖ్య 36 నుంచి 49కు పెరిగింది. 2020లో ఎన్నికలు జరిగాయి. మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలంటే 25 కౌన్సిలర్ల మద్దతు అవసరం. అప్పుడు బీఆర్ఎస్ 24, బీజేపీ 11, కాంగ్రెస్ 5, ఎంఐఎం 5, ఇండిపెండెం

ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారాన్ని

# అడ్డుకోవడం సరికాదు

**అల్వాల్, జనవరి 31 (జనంసాక్షి):**
తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ కోదండరామ్ ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారాన్ని బిఆర్ఎస్ పార్టీ అడ్డుకోవడం సరికాదని తెలంగాణ జన సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏర్పుల దయాకర్ డిమాండ్ చేశారు. అల్వాల్ పట్టణ కేంద్రంలోని జేఏసీ సెంటర్లో వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులను నిరుద్యోగులను సకలజనులను ఏకం చేసిన వ్యక్తి కోదండరాం అని అన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఎమ్మెల్సీగా చేస్తే కేసీఆర్ కేటీఆర్ కు జీర్ణించుకోలేక కోర్టుకు పోయి ప్రమాణస్వీకారం అడ్డుకోవడం ఇది దుర్మార్గమైన చర్యలను ప్రజలు గమనిస్తున్నారు. అందుకే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి నియోజకవర్గం టీజేఎస్ నాయకులు రెడ్డిపల్లి శ్రీనివాస్, సురేష్, రవి ముదిరాజ్, పాల్గొన్నారు.

# ప్రతిపక్షంలో ఉండి ప్రజల పక్షాన నిలబడతాం

### గ్రామాల అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమిస్తాం

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్, జనవరి 31 (జనంసాక్షి)**
తెలంగాణవ్యాప్తంగా సర్పంచుల కాలపరిమితి బుధవారంతో ముగిసి పోవడంతో చివరి రోజు శంషాద్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు. శంషాబాద్ మండల పరిధిలోని కాచారం, రషీద్ గూడా, చౌదర్ గుడా పోశెట్టి గూడ గ్రామాలలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, ద్వారకా మహిళా భవనం, బిసి భవనాల నిర్మాణానికి సుమారు 71 లక్షల నిధులతో ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, జడ్పిటిసి నిరటి తన్విరాజ్, సర్పంచ్ రాజ్ కుమార్, రాంగోపాల్, రాణి రవి లతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వసంతలక్ష్మి, వైస్ ఎంపీపీ నీలా మోహన్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్, పంచాయతీ కార్యదర్శులు, బిఆర్ఎస్ నాయకులు నిరటి రాజు, మోహన్ రావు శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వార్డ్ మెంబర్లు పార్టీ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మరో మూడు కొత్త విభాగాలు

**మణుగూరు, జనవరి 31 (జనంసాక్షి):**
ప్రభుత్వా సుపత్రిలో మరో కొత్త విభాగాలు ఏర్పాటు చేశారు. బుధవారం మణుగూరు మండలంలో 100 పడకల ఆసుపత్రి లో ఐసోలేషన్ సెంటర్, డెంటల్ విభాగం, బ్లడ్ బ్యాంక్ నూతన సెంటర్లను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఉన్న పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మూడు కొత్త విభాగాలు1, పిల్లల సంరక్షణ కేంద్రం (ఐసోలేషన్) 2, బ్లడ్ బ్యాంక్ (రక్త నిధి) సెంటర్, 3, దంత ( డెంటల్) విభాగాలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. వైద్య పరికరాలు వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. అనంతరం హాస్పిటల్ పరిసర ప్రాంతంలో మొక్కలు నాటారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య , డి సి హెచ్ ఎస్ కొత్తగూడెం డా.. రవిబాబు , సూపరిండెంట్ డా. సునీల్ , డా. సంజీవరావు, ఆసుపత్రి సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- పార్లమెంట్ అభివృద్ధి (ఎంపీ ల్యాడ్స్) నిధులను మార్చినెలాఖరుకు వినియోగించాలి
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 31 (జనంసాక్షి):**
అభివృద్ధి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని ఎక్కడ కూడా పనులు పెండింగ్‌లో ఉండకుండా, అధికారులు పూర్తి సమన్వ యంతో పనులను చేపట్టాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మంది రంలో జిల్లా ప్రణాళిక అధికారి (సీపీవో) ఎం.మోహన్ రావు తో కలిసి నియోజకవర్గ అభివృద్ధి నిధులు (కాన్సిట్యూషన్సీ డెవల ప్మెంట్ ఫండ్స్, సీడీఎఫ్) పార్లమెంట్ ప్రాంత అభివృద్ధి నిధులు (మెంబెర్ అఫ్ పార్లమెంట్ లోకల్ ఏరియా డెవలప్మెంట్ ఎంపీ ల్యాడ్స్) క్రుషియల్ బ్యాలెన్స్ ఫండ్ (సీబీఎఫ్), ప్రత్యేక అభివృద్ధి నిధులు (స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ %--% ఎస్డీఎఫ్)కు సంధించి జిల్లాలోని రహదారులు భవనాలు (ఆర్ అండ్ బీ ) పంచాయతీరాజ్, అటవీ శాఖ (డీఎఫ్వో), జిల్లా అభివృద్ధి నిధులు, డీడబ్ల్యువో, డీఆర్డీఏ, ఇరిగేషన్, జీహెచ్ ఎంసీ, వాటర్ వర్క్స్ మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, పోలీసు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ.. జిల్లాలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని, ఎంపీ ల్యాడ్స్ కు సంబంధించి మార్చి 31వ తేదీ వరకు పూర్తి చేయాలని ఈ విషయంలో ఏ మాత్రం అశ్రద్ధ వహించరాదని సూచించారు. అలాగే జిల్లాలోని ఆయా ని యోజకవర్గాల అభివృద్ధి నిధులతో పాటు ప్రత్యేక అభివృద్ధి నిధులు (ఎస్డీఎఫ్) వర్క్స్ సంబంధించి పనులు ఫిబ్రవరి చివరి వరకు పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. అంతకు ముందు అధికారులతో అభివృద్ధి పనులపై నియోజకవర్గాల వారీగా పనుల పురోగతిని ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు ఇప్పటి వరకు ఎన్ని పనులు పూర్తి అయ్యాయి ? ఇంకా ఎన్ని పనులు ఏఏ స్థాయిలో పెండింగ్ దశల ఉన్నాయి...? పూర్తిగా క్యాన్సల్ అయినవి ఎన్ని ? అనే వివరాలను తెలుసు కున్నారు. జిల్లాలో పనులు చేయని కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఈ విషయంలో వేరే వారికి ఆ పనులను అప్పగించడం జరుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని పెండింగ్ పనులను కాంట్రాక్టర్లు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు ప్రజల కోసం అభివృద్ధి పనుల కోసం కేటాయించిన నిధులను, సద్వినియోగం చేసుకునే దిశగా అధికారులు కృషి చేయాని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. అలాగే మరో పదిహేను రోజుల తర్వాత సమావేశాన్ని నిర్వహిస్తామని, ఆ సమావేశం సమయం వరకు అభివృద్ధి పనులు పూర్తయ్యేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి..

### ఏసిపి రామచంద్రరావు

**శంషాబాద్, జనవరి 31 (జనంసాక్షి):**
చదువుకునే యువత మత్తు పదార్థాలు వాడితే జీవితం అంధకార మవుతుందని శంషాబాద్ ఏసీపీ రామచంద్రరావు విద్యార్థులకు తెలిపారు. శంషాబాద్ మండల పరిధిలోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ వాడితే కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. బుధవారం శంషాబాద్ మండల పరిధిలోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల వాడడం వల్ల కలిగే నష్టాల గురించి సీఐ శ్రీనాథ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎసిపి రామచంద్రారావు మాట్లాడుతూ.. యువత మత్తు మందు వాడడం వలన శరీరంలో తెలియని మార్పులు చోటు చేసుకుంటాయన్నారు. విద్యార్థులు చెడు మార్గాలకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్సు బారిన పడి ఎంతోమంది జీవితాలు దుర్భరం మయ్యాయని, వ్యసనాలకు బానిసలు కారాదు, ఎక్కడైనా డ్రగ్స్ విషయం తెలిసిన తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యార్థులు మత్తు పదార్థాలపై అవగాహన పెంచుకొని గ్రామాల్లోని యువతకు ప్రజలకు వాటి పరిస్థితి గురించి వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధమాన్ కాలేజీ విద్యార్థిని, విద్యార్థులు, కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, ఎస్సై రాజ్ కుమార్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సందడి చేసే సైబీరియా కొంగల జాడేది.!

## నాగరికత మాటున జరుగుతున్న ప్రకృతి విధ్వంసం

**ఖమ్మంజిల్లా బ్యూరో / భవాని సింగ్ (జనంసాక్షి)**
తాజాగా ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి గ్రామంలో ప్రతేటా వేసవిలో సందడి చేసే సైబీరియా కొంగలు గడిచిన రెండేళ్లుగా ముఖం చాటేస్తున్నాయి. గడిచిన 50 ఏళ్లుగా ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఈ ఊరికి వచ్చే కొంగలు ఈసారి కూడా రాకపోవడం వెనుక అనేక రకాల కారణాలను చర్చించుకున్నప్పటికీ వీటన్నింటి వెనుక ప్రకృతి సమతుల్యతలో వ్యత్యాసం చోటుచేసుకోవడమే అసలు కారణంగా చెప్పుకోవచ్చు. ఖమ్మం జిల్లా కేంద్రానికి 12 కిలోమీటర్ల దూరంలో ఉండే ఈ చింతపల్లి గ్రామం అనాదిగా వ్యవసాయాధారిత పల్లెగా వర్ధిల్లుతోంది. ఇక ఈ ఊరి నిండా చింతచెట్లు విరివిగా ఉండేవి. అందుకే ఈ ఊరికి చింతపల్లి అనే పేరు వచ్చిందని గ్రామవాసులు చెబుతుంటారు. ఈ చెట్లతో పాటు గ్రామానికి నలు దిక్కులా తివాచీ పరిచినట్లు పచ్చని పంట పొలాలు విరాజిల్లేవి. అలాగే ఇక్కడికి సమీపంలోనే ఉండే చెరువులు, కుంటలు ఈ పక్షులు చింతలేకుండా జీవించేందుకు కావాల్సిన వనరులను ఏర్పరచేవి. ఇలాంటి వనరులున్న చింతపల్లికి ప్రతేటా జనవరి నెలలో రష్యాలోని ఒక ప్రాంతమైన సైబీరియా నుంచి వేలాదిగా కొంగలు తరలివచ్చేవి. గడిచిన ఐదు దశాబ్దాలుగా ఈ చింతపల్లి గ్రామం సైబీరియా కొంగలకు ఆవాసాన్ని కల్పిస్తోంది. తొలుత డిసెంబర్ నెలలోనే కొన్ని కొంగలు ఈ గ్రామ పరిసరాలకు చేరుకుని ఇక్కడి అనుకూలతలు, ప్రతికూలతలను చూసుకుని వెళ్లేవి. ఎప్పట్లాగా వీటి ఆవాసానికి డోకాలేదని భావిస్తే అవి మిగతా కొంగలకు గ్రీన్ సిగ్నల్ అందించేవి. ముందుగా వచ్చేవి కాబట్టి వీటిని పైలెట్ కొంగలు అని కూడా సంబోధించేవారు. ఇక ఆ తర్వాత గుంపులు, గుంపులుగా సైబీరియా కొంగలు కొన్ని వేల సంఖ్యలో ఈ పల్లెకు నేరుకునేవి. వచ్చీరాగానే చింత చెట్ల చిటారు కొమ్మలను వెతుక్కుని ఆ కొమ్మల్లో గూళ్లను ఏర్పాటు చేసుకుని అవాసానికి సిద్ధం చేసుకుంటాయి. ఇలా వచ్చిన కొంగలు ప్రతి రోజూ ఆహారం వేటకు సుదూర ప్రాంతాలకు సైతం వెళ్లివచ్చేవి. ప్రధానంగా పాలేరు రిజర్వాయర్ తో పాటు ఇక్కడికి సమీపంలో ఉండే పెద్ద చెరువుల్లో చేపల వేటకు వెళ్లేవి. ఇలా నివశిస్తూ ఆ గూళ్లలో గుడ్లను పెట్టి పొదిగేవి. ఆ పిల్లలు పెరిగి పెద్దయ్యే వరకూ వాటి అలనాపాలనా చూసుకుంటూ నివశించేవి. తొలకరి వర్షాలు పడే సమయం వరకూ అంటే జూన్ ప్రవేశం వరకు ఉండి ఆ తర్వాత వాటి పిల్లలతో కలిసి సైబీరియాకు బయలుదేరి వెళ్లేవి. ఇలా ప్రతేటా వచ్చి వెళ్లే కొంగలు ఈ గ్రామ ప్రజల జీవితాల్లో ఒక భాగంగా మారాయి. ఇవి వస్తే గ్రామానికి శుభం జరుగుతుందని, రాని సంవత్సరాల్లో కరువు కాటకాలు తాండవించి అశుభం కలుగుతుందని విశ్వసించేవారు.

**ముఖం చాటేయడానికి కారణాలివే..**
ఎప్పట్లాగే డిసెంబర్ నెలలో వచ్చిన పైలెట్ కొంగలు తిరిగి వెళ్లి మళ్లీ ఒక్క కొంగను కూడా తోడ్కొని రాలేదు. అయితే గడిచిన ఐదు దశాబ్దాలుగా వేసవి బంధువుల్లా వచ్చి విడిది చేసి వెళుతున్న సైబీరియా కొంగలు గడిచిన రెండేళ్లుగా రాకపోవడానికి అనేక కారణాలను చర్చించుకుని ముక్కున వేలేసుకోవాల్సిన తరుణం వచ్చేసింది. పైలెట్ కొంగలు వచ్చి వెళ్లాక ఎప్పుడూ గుంపులు, గుంపులుగా వచ్చే కొంగలు ఈసారి ఎందుకు రాలేదు.? అంటే తొలుత వచ్చిన పైలెట్ కొంగలు ఇక్కడ వాటి ఆవాసానికి ఎప్పట్లాగా అనుకూల పరిస్థితులు లేవన్న విషయాన్ని గమనించినట్లేనన్న విషయాన్ని మనం పరిగణలోకి తీసుకోవాలి. పైలెట్ కొంగలు చింతపల్లి గ్రామంలో ఎన్నడూ లేనంతగా అంతటి ప్రతికూలతలను ఏం గమనించాయన్నదే చర్చనీయాంశం ఇప్పుడు విషయానికొస్తే.. చెరువుల నిండా నీళ్లు పుష్కలంగా కళకళలాడుతున్నా మునుపటిలా ఊరి చుట్టూ పచ్చని పంట పొలాలు మాత్రం లేనేలేవు. ఊరికి నలుదిక్కులా గ్రీన్ కార్పెట్ పరిచినట్లుండే పంట పొలాలు ఇప్పుడు రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారిపోవడాన్ని స్వయంగా మనందరం చూస్తూనే ఉన్నాం. జిల్లా కేంద్రానికి అనుకుని ఉన్న ఖమ్మం రూరల్ మండలంలో భూముల ధరలకు రెక్కలు రావడంతో పచ్చని పొలాల్లో రియల్ చిచ్చు రాజుకుంది. ఫలితంగా పంటలు పండే పచ్చని పొలాలు క్రమంగా కనుమరుగయ్యాయి. మరో ప్రధాన కారణం ఏంటంటే విపరీతమైన కోతుల బెడద. గ్రామాలకు వెలుపల అటవీ సంపద కుంచించుకుపోతున్న నేపథ్యంలో అడవులనే ఆవాసాలుగా చేసుకొని జీవించే కోతులు, ఇతర జంతువులు ఆహారం కోసం అనివార్యంగా ఊళ్లపై పడే పరిస్థితి ఏర్పడింది. ఇది అన్ని చోట్లా జరుగుతున్న తంతే కావడం గమనార్హం. పక్షులు చెట్లపై ఏర్పాటు చేసుకున్న గూళ్లను ధ్వంసం చేసి చిన్నాభిన్నం చేయడంలో కోతులు అరితేరిన ప్రతిభను కనబరుస్తాయి. పొంచి ఉన్న ఈ ప్రమాదాన్ని కూడా కొంగలు పసిగట్టాయి. సైబీరియా కొంగలు మొఖం చాటేయడానికి ఇది ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. అలాగే ప్రకృతి అసమతుల్యతకు మరో కారణం చెట్ల నరికివేత. గతంలో పచ్చని చింత చెట్లతో విరాజిల్లిన చింతపల్లి గ్రామం ఇప్పుడు చింత చెట్లే లేక బోసిబోతోంది. గ్రామం నామకరణానికి కారణమైన చెట్లు ఇప్పుడు కనిపించడం లేదు. ఏ విషయంలోనైనా "గతమెంతో ఘనం" అని చెప్పుకున్నట్లుగా గడిచిన పదేళ్ల కిందటి వాతావరణ పరిస్థితి ఇప్పుడు ఇక్కడ లేనేలేదని చెప్పాలి. పూర్తిగా చింతచెట్లపైనే ఆవాసాలను ఏర్పరచుకుని జీవించే సైబీరియా కొంగలు ఆ చెట్లే కనుమరుగైన దుస్థితితో ముఖం చాటేసిన తీరు స్పష్టమవుతోంది. వీటికితోడు బ్లాస్టింగ్ చప్పుళ్లు కూడా మరో కారణంగా తెలుస్తోంది. వెంచర్లలో బండ రాళ్లను పగలగొట్టేందుకు చట్టుపక్కల ఏర్పడిన క్వారీల్లో రాళ్లను వెలికితీసేందుకు బాంబ్ బ్లాస్టింగ్ లు నిత్యకృత్యంగా మారాయి. పక్షులు చప్పుళ్ల మధ్య నివశించలేవన్న విషయం మనందరికీ తెలుసు. ఇలాంటి పరిణామాలు సైబీరియా కొంగల చరిత్రాత్మక పర్యటనకు ఫుల్ స్టాప్ పెట్టాయన్న చర్చ సబబైందిగానే భావించాలి. కొన్ని వేల మైళ్ల దూరం ప్రయాణించి ప్రత్యేకించి చింతపల్లికి చుట్టాలుగా వచ్చే సైబీరియా కొంగలు కిందటి సంవత్సరంతో పాటు ఈ ఏడాది సైతం రాకపోవడంపై సర్వత్రా ఆందోళన కలగడంతో పాటు ఆలోచనలను సైతం రేకెత్తిస్తోంది. కనుమరుగవుతున్న బంతుజాలాన్ని మనం ఆన్లైన్లో చూస్తున్నట్లు ఇకపై సైబీరియా కొంగల్ని కూడా గూగుల్ లో వెతుక్కోవాల్సి వస్తుందేమో.!

> నాగరికత మాటున జరుగుతున్న ప్రకృతి విధ్వంసం ఈ విశ్వంలో అనేక రకాల జీవరాశుల ఉనికిని ప్రశ్నార్థకంగా చూరుస్తున్న తీరును గమనిస్తూనే ఉన్నాం. వేకువ జామున పక్షుల కిలకిలారావాల చప్పుళ్లు క్రమంగా తగ్గిపోతున్న వైనం ఈ పరిస్థితికి అద్దం పడుతోంది. ఇక అభివృద్ధి చాటున పచ్చని పంట పొలాలు, వందల ఏళ్ల చరిత్ర కలిగిన భారీ వృక్షాలు కనుమరుగవుతున్న దుస్థితి కళ్లకు కనిపిస్తూనే ఉంది. హైవే రోడ్ల పేరుతో వందల ఏళ్ల వయసున్న భారీ వృక్షాలను నిలువునా కూల్చేస్తూ పక్షి వాలడానికి కూడా చోటు లేకుండా చేస్తున్నాం. అలాగే దశాబ్దంన్నర కిందట రోడ్ల వెంట విరాజిల్లిన పచ్చని పంట పొలాలు ఇప్పుడు రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారిపోయాయి. ఊళ్ల చుట్టూ ఉండే అడవులు సైతం అంతరించిపోతున్న దుస్థితితో అక్కడి జంతుజాలం ఊళ్లపైకి దండెతుతున్న వైనం చూస్తున్నాం..



# కేజీబీవీ పాఠశాల ఆకస్మిత తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ ప్రియాంక

### పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ ప్రియాంక

**పెన్ పహాడ్, జనవరి 31 (జనంసాక్షి):**
మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను సూర్యాపేట అడిషనల్ కలెక్టర్ ,ఎస్సీ ఎల్ బి ప్రియాంక ఆకస్మిక తనిఖీ చేశారు, ఈ సందర్భంగా పాఠశాలలోని మధ్యాహ్నం భోజనం మెనూ పాటించాలని సూచించారు, అనంతరం విద్యార్థుల కు నాణ్యమైన విద్యను అందించి విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు సురక్షితమైన త్రాగునీరు అందించుటకు, పాఠశాలలోని ఆరో ప్లాంట్ 50వేల రూపాయలు మంజూరు చేశారు అనంతరం నర్సరీని పరిశీలించారు చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటి హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, ఎంపి ఓ నరేష్ , ఏపీవో రవి , ఏపిఎం అజయ్ కుమార్ , ఈసీ ఏక స్వామి , పంచాయతీ కార్యదర్శి శివ నాయక్ ఫీల్డ్ అసిస్టెంట్ కవిత తదితరులు పాల్గొన్నారు.

# సంఘటితమే బలం : ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**మహేశ్వరం, జనవరి 31 (జనంసాక్షి):**
సంఘటితమే బలం అని మనందరం మరింత ఐకమత్యంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని రాజ్య సభ సభ్యులు వద్ది రాజు రవిచంద్ర చెప్పారు. మున్నూరు కాపు సంక్షేమ సంఘం డిల్సుఖ్ నగర్, ఎల్బీనగర్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. మెదక్ జిల్లా పాపన్న పేట మండలం ఏడుపాయల వనదుర్గల భవానీ మాత పాదాల చెంత సంఘం అప్లికేషన్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుట్టాం పురుషోత్తం రావ్ ఆధ్వర్యంలో లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎంపి రవిచంద్ర, మాజీ ఎమ్మెల్సీ పూలబ్రవిందర్, జీహెచ్ ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, ప్రముఖులు భట్టి జగతి రైతు కనకయ్య, గాలి అనిల్ కుమార్, ఆకుల రంజిత్ ఉషా, రఘు, నాగేందర్, కల్లూరి హనుమంత్ రావ్ ఆవుల రామారావు దేమా యాదగిరి సివంపేట ఎంపిపి కల్లూరి హరికృష్ణ నర్సింగ్ ఎంపిపి సబిత ముఖ్య అతిథులు గా హాజరు కాగా సంఘం అధ్యక్షులు అనంతుల నవీన్ ప్రధాన కార్యదర్శి చక్రం నాగరాజు కోశాధికారి అక్కేనపల్లి వేణుగోపాల్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ అందరితో స్నేహ సంబంధాలు పెంచుకుంటూ సమయస్ఫూర్తితో మే లుగుతూ అన్ని రంగాల్లో ఉన్నతంగా ఎదిగేందుకు తమ ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు ప్రమాణ స్వీకారం చేసిన వారిలో సంఘం అధ్యక్షులు అబంటుల నవీన్ ప్రధ ,అనంతుల నవీన్, ప్రధాన కార్యదర్శి చక్రం నాగరాజు,అక్కినేనిపల్లి వేణుగోపాల్, సంయుక్త కార్యదర్శి అశోక్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తో పాటు ప్రముఖులను అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి బ్యూరో జనవరి31 (జనంసాక్షి)**

కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని రంగాలలో అభివృద్ధి సాధ్యమవుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల సందర్భంగా బుధవారం ఖిల్లా ఘనపురం మండలంలోని గట్టుకాడి పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయ నూతన భవన ప్రారంభం, నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపం ప్రారంభోత్సవం చేశారు. అనంతరం రుక్కనపల్లి గ్రామంలో నర్సరీ, గ్రామపంచాయని కార్యాలయం నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 ఏళ్ల బిఆరెస్ పాలనలో గ్రామాలలో అభివృద్ధి పూర్తిగా కుంటుబడిందని నేడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణ నాయక్, మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య, రైతుబంధు సమితి మండలాధ్యక్షులు వెంకట్రావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు సోలిపురం రవీందర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ వెళ్తున్న స్టాఫ్ నర్సుల బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్య తూడి మేఘా రెడ్డి

స్టాఫ్ నర్స్‌లుగా ఉద్యోగాలు పొంది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందుకునేందుకు ఎల్ బి స్టేడియం హైదరాబాద్ వెళుతున్న బస్సులను ఎమ్మెల్యే మేఘా రెడ్డి జండా ఊపి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ పరిధిలో 99 మంది స్టాఫ్ నర్సులుగా ఉద్యోగాలు పొందారని గత బిఆరెస్ పదేళ్ల పాలనలో ఏ ఒక్కరికి ఉద్యోగం రాలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉద్యోగాల కల్పన మొదలైందని అందుకు నిదర్శనం ఈ స్టాఫ్ నర్స్ ల నియామకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సాయినాథ్ రెడ్డి, శ్రీనివాసులు, కౌన్సిలర్లు జయసుధ మధు, బ్రహ్మం, లక్ష్మీ రవి యాదవ్, నాయకులు కార్యకర్తలు అధికారులు స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**క్రిష్ణ జనవరి 31 (జనం సాక్షి)**

మండలం ఖాన్ దొడ్డి గ్రామంలో సర్పంచ్ నూకలి జయలక్ష్మి తిప్పయ్య అధ్వర్యంలో బుధవారం ఉదయం మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి మరియు ఎంపీపీ పూర్ణిమ వెంకట్ రెడ్డి సమక్షంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. తమ గ్రామానికి నూతన గ్రామపంచాయతీ మంజూరు కావడం భవన నిర్మాణం పనులు పూర్తి కావడం పట్ల పలువురు గ్రామస్తులు వార్డు సభ్యులు సంతోషం ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రజలు కలిసిమెలిసి జీవించాలని అందరూ ఐక్యమత్యంగా ఉన్నప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. కొత్త ప్రభుత్వం ఇప్పుడు కొలువుదీరిందని అందరికీ అన్ని సౌకర్యాలను సమకూర్చుతామని పేర్కొన్నారు. ప్రజలు ఈ ప్రజా ప్రభుత్వానికి తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కొత్తపల్లి వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ మ్యాకల్ రాంచంద్ర, సింగిల్ విండో డైరెక్టర్ సొమ్ శేఖర్ గౌడ్,పంచాయతీ కార్యదర్శి నర్సింహ రెడ్డి, ఉప సర్పంచ్ సంగోల్ల అశోక్,వార్డు సభ్యులు వణుకు జ్యోతి, నూకలి రాజేశ్వరి, వర్కుర్ జ్యోతి, బైకడి మల్లికార్జున్, సంగొల్ల లక్ష్మి,బైకడి తయాప్పా, కృష్ణ మండల అధ్యక్షుడు రాజప్ప గౌడ్, సుదర్శన్, తిప్పాయ్య,దత్తు, బస్వరాజ్, బిల్దర్ తాయప్ప, శివరాం రెడ్డి, వెంకటేష్, ఆనంద్, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు, యువకులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## గూగుల్ మీట్‌కు హాజరైన జిల్లా కలెక్టర్ జి రవి నాయక్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఫిబ్రవరి 5 నుండి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను మొదటి విడత తనిఖీలు చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల అదనపు ప్రధాన అధికారి లోకేష్ కుమార్ అన్నారు. ఈవీఎంల మొదటి విడత తనిఖీ పై బుధవారం ఆయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో గూగుల్ మీట్ నిర్వహించారు. ఫిబ్రవరి 5 నుండి చేపట్టనున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి విడత తనిఖీ సందర్భంగా తనిఖీకి ఎంపిక చేయాల్సిన ఈవీఎంలు, వాటి వినియోగం తదితర అంశాలపై ఆయన సూచనలను, సలహాలను ఇచ్చారు. గతంలో మాదిరిగానే ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈవీఎంల మొదటి విడత ఎఫ్ఎల్‌సిని నిర్వహించాల్సిందిగా ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవి నాయక్ ఈ గూగుల్ మీట్ కు జిల్లా నుండి హాజరయ్యారు.

## బిజెపి అధ్యక్షుని మార్పులో బీసీ సమాజ్ తొలి విజయం

### బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్ సాగర్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

బిజెపి పార్టీ ఇటీవల ప్రకటించిన జిల్లాల అధ్యక్షుల మార్పు విషయంలో నారాయణపేట జిల్లా అధ్యక్షునిగా మళ్లీ బిసి సామాజిక వర్గానికి చెందిన పి.శ్రీనివాస్‌ను నియమించడంలో బీసీ సమాజ్ తన తొలి విజయంగా భావిస్తున్నట్లు బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం శ్రీనివాస సాగర్ అన్నారు. బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో బుధవారం ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలమూరు పార్లమెంటు పరిధిలోని రెండు జిల్లాల అధ్యక్షులుగా ఉన్న బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులను తొలగించి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికి ఇచ్చిన రోజు నుంచి బీసీ సమాజ్ ఆద్వర్యంలో అన్ని నియోజకవర్గాల్లో కుల సంఘాలతో, ప్రజాసంఘాలతో, విద్యార్థి సంఘాలతో కలిసి తాము చేసిన పోరాట ఫలితమే ఈరోజు నారాయణపేట జిల్లా అధ్యక్షునిగా బీసీ అభ్యర్థినీ మళ్ళీ నియమించడంతో తమ పాత్ర ఎంతో ఉందని బీసీ సమాజ్ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో దృష్టిలో పెట్టుకొని బీసీలకు సముచిత స్థానం కల్పిస్తే బీసీ సమాజ్ వారి వెన్నంటే ఉంటుందన్నారు. పాలమూరు పార్లమెంటు నియోజకవర్గంలో 60 నుంచి 70 శాతం ఉన్న బీసీలను

దృష్టిలో ఉంచుకొని త్వరలో జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బీసీ అభ్యర్థికి ఎంపీ సీటు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు . పాలమూరు పార్లమెంట్ పరిధిలో బీసీలు గెలిచే అవకాశం ఉంది కనుక కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని బీసీ అభ్యర్థులకే పార్లమెంట్ సీటు కేటాయించాలని ఆయన కోరారు.. లేనిపక్షంలో బీసీ సమాజ్ సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకొని భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ కో కన్వీనర్ సవారి సత్యం, ముదిరాజ్ సంఘం నాయకులు ఆశన్న ముదిరాజ్, రజక సంఘం నాయకులు ఆర్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన నిరంజన్ రెడ్డి

**వనపర్తి బ్యూరో జనవరి31 (జనంసాక్షి)**

వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి స్వగృహంలో సీఐటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల అనునిత్యం పోరాటాలు చేస్తూన్నా సిపిఎం, సీఐటీయూ సంస్థలు ప్రజలలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాయని ప్రశంసించారు.వారు చేసే మంచి కార్యక్రమాలకు తమ సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ గట్టు యాదవ్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు మండ్ల రాజు, పుట్ట ఆంజనేయులు, మండ్ల బాలస్వామి, డి. కురుమయ్య, సునీత, గట్టయ్య, డి.బాలరాజు, నాయకులు నక్క రాములు, గోపాల్ యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, ఎం.బాయిల్ శ్రీను, జోహెబ్, చిట్యాల రాము పాల్గొన్నారు.

## పెన్షనర్‌ల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

పెన్షనర్ సమస్యల కోసం కృషి చేస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు . బుధవారం స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అన్ని రకాలుగా అండగా ఉంటానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు కేసి వెంకటేశ్వర్లు, వి పరమేశ్వర్, వీణా దేవి, వీరేందర్ జి, వెంకట్ రాములు, పి రాజు, బాలశివుడు, చెన్నయ్య రాజసింహుడు, ఆంజనేయులు, బుచ్చయ్య, గన్నోజు శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

### ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**శివ్వంపేట జనవరి 31 జనంసాక్షి :**

మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల గ్రామ శివారు లక్ష్మాపూర్ రోడ్ లో వెలసిన సమ్మక్క సారలమ్మ జాతరొత్సవాలు ఫిబ్రవరి 22 నుంచి 25 వరకు నిర్వహించినట్లు గద్దెల పూజారి శశికళ నర్సింలు బుధవారం తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతరకు సంబంధించిన వాల్ పోస్టర్ ను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి శివ్వంపేట మండలానికి చెందిన ప్రజాప్రతినిధులతో కలిసి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాలకు తను తప్పకుండా హాజరవుతానని, వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకుందామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, ఎంఈఓ బుచ్చనాయక్, సొసైటీ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, నాయకులు మర్రి మహేందర్ రెడ్డి, సిల్వర్ వీరేష్, శభాష్ పల్లి వెంకటేష్, చింత స్వామి లతో పాటుగా చిన్నగొట్టిముక్ల గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోదండరాం ఎమ్మెల్సీ పదవిపై రాజకీయం తగదు

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కరుణాకర్ రెడ్డి

**శివ్వంపేట జనవరి 31 జనం సాక్షి :**

తెలంగాణ ఉద్యమమే ఊపిరిగా, ఆశయ సాధననే లక్ష్యంగా, తెలంగాణ రాజకీయ జేఏసీ చైర్మన్ గా వ్యవహరించి, తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించిన ప్రొఫెసర్ కోదండరాంను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆయనకు ఒక పదవి ఇచ్చి గౌరవించాలని కాంగ్రెస్ భావించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేయాలని సంకల్పించరని కాం గ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం శివంపేట వచ్చిన సందర్భంగా కర్ణాకర్ రెడ్డి జనంసాక్షి ప్రతినిధితో మాట్లాడారు. గత శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి చెందిన తర్వాత ఆ ఓటమిని జీర్ణించు కోలేని స్థితిలో ఉన్న మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు కోదండరాం ఎమ్మెల్సీ వ్యవహారంపై ఇష్టం వచ్చినట్టు వ్యాఖ్యానాలు చేస్తా ఉన్నారని తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన కోదండరాం కు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ పదవి ఇస్తే, తట్టుకోలేని దుస్థితిలో కేటీఆర్ హరీష్ రావు లు ఉన్నారని కర్ణాకర్ రెడ్డి అన్నారు. గత టిఆర్ఎస్ పార్టీలో 2001 నుంచి పనిచేసిన క్రియాశీల కార్యకర్తలకు సరైన గుర్తింపు ఇవ్వకుండా, తెలంగాణ అమరవీరుల కుటుంబాలను పట్టించుకోకుండా, మధ్యలో వచ్చిన డబ్బాగాండ్లను, రాజకీయ రెడీమేడ్ గాండ్లను పక్కన చేర్చుకొని, ఆ కోటరీ మాటలతో మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోర రాజకీయ చావు దెబ్బ తిన్నదని అయిన ఆ రాజకీయ ఆజ్ఞానులకు ప్రజలు ఇచ్చిన తీర్పు ద్వారా కూడా బుద్ధిరాలేదని అదే అహంకారం, అదే అహంభావంతో చెలరేగుతూ కోదండరాం ఎమ్మెల్సీ పదవి పై ఇష్ట రీతిలో వ్యాఖ్యానాలు చేస్తా ఉన్నారని ఇది సరైన రాజకీయ విధానం కాదన్నారు. ఒక ఉద్యమకారుడికి పదవి వస్తే, అభినందించాల్సింది పోయి ఇష్టానుసారంగా వ్యాఖ్యానాలు చేయడం టిఆర్ఎస్ నాయకులకు తగదన్నారు. సాంకేతిక కారణాలవల్ల ఎమ్మెల్సీ పదవి ఆగిపోతే దానిని రాజకీయం చేయాలనుకోవడం దుర్మార్గకరమని చింతల కర్ణాకర్ రెడ్డి వాపోయారు. ఇకపై కోదండరాం ఎమ్మెల్సీ పదవి పై పిచ్చి పిచ్చి వ్యాఖ్యానాలు చేస్తే, కారు కూతలు కూస్తే, ఊరుకుండే సమస్య లేదని ఆయన హెచ్చరించారు.

## శ్రీరామ క్లాస్టోర్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు

**తూప్రాన్ జనవరి 31( జనం సాక్షి):**

వ్యాపార వాణిజ్య రంగంలో తూప్రాన్ పట్టణం అభివృద్ధి చెందుతుందని దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. బుధవారం నాడు తూప్రాన్ కౌన్సిలర్ నర్సోజికి చెందిన శ్రీరామ క్లాస్టోర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల నుండి అనేక అవసరాల కోసం పట్టణాలకు వెళ్లే ప్రజలకు తూప్రాన్ కేంద్రంగా మారిందని వ్యాపార రంగంలో అనేక రకాలుగా అభివృద్ధి చెందుతుందని మా ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ ఫోరం ఉపాధ్యక్షుడు నత్తి, మల్లేష్, బిజేపి నాయకులు భాష బోయిన చంద్రశేఖర్, మహేష్, జానకి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దు

### జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్.

**తెల్కపల్లి/నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జనవరి 31(జనం సాక్షి):**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు అడుగులు వేయాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ సూచించారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా తెల్కపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినిలు సమీకృత కలెక్టరేట్ భవనాన్ని సందర్శనకై వచ్చిన సందర్భంగా విద్యార్థినిలు జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థినిలతో మాట్లాడుతూ రానున్న ఇంటర్, పదవ తరగతి పరీక్షల్లో సత్తా చాటాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాన్ని చేరుకునేలా ప్రతీ అంశాన్ని లోతుగా విశ్లేసిస్తూ నూతన పరిశోధనలు చేయాలన్నారు. రోజు రోజుకూ టెక్నాలజీపరంగా ఎన్నో మార్పులు వస్తున్నాయని, వాటిని ఆకలింపు జేసుకుని ముందుకు పోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా విద్యార్థులకు పిలుపునిచ్చారు. కొత్తగా గురుకుల పాఠశాల నిర్వహణ కమిటీకి ఎన్నికైన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. విద్యార్థినిల వెంట తెలకపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సాయిలత ఉన్నారు.

# సర్పంచుల సేవలు మరువలేనివి

### దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**దౌల్తాబాద్ జనవరి 31(జనం సాక్షి)**

తెలంగాణ గ్రామీణ అభివృద్ధి లో సర్పంచులు కీలక పాత్ర పోషించారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రశంసించారు. 5 ఏళ్ల పదవీ కాలం పూర్తి కావడంతో వారి వీడ్కోలు సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో నూతన పంచాయతీ రాజ్ చట్టానికి రూపకల్పన చేసి గ్రామీణాభివృద్ధికి పెద్ద పీఠ వేయడం జరిగిందన్నారు. కేసీఆర్ అడుగు జాడల్లో సర్పంచులు ముందుకు సాగడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా గ్రామ గ్రామాన స్మశాన వాటికలు, చెత్త సేకరణ కోసం ట్రాక్టర్‌లు, డంపింగ్ షేడ్, నర్సరీలు, పార్కులు, క్రీడా మైదానాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామీణ అభివృద్ధి లో కీలకపాత్ర పాత్ర పోషించిన సర్పంచుల పాత్ర మరువలేమన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో అభివృద్ధితో పాటు గత ఎన్నికల్లో ఎమ్మెల్యే గా ఘన విజయం అందించడంలో ప్రత్యేక కృషి చేసిన సర్పంచులు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజల్లో ఉన్న వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దుబ్బాక నియోజకవర్గ ప్రజల

పక్షాన గ్రామ పంచాయతీ పాలక వర్గంకు ధన్యవాదాలు తెలిపారు.

## నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు

### కలెక్టర్ శ్రీహర్ష

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా నిరుద్యోగ యువతి,యువకులకు మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీహర్ష ఒకప్రకటనలో కోరారు. ధరణి గ్రూప్ ఆఫ్ ఇన్ ఫ్రా డెవలపర్స్ కంపెనీలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూ హైదరాబాద్ లో ధరణి గ్రూప్ ఆఫ్ ఇన్ ఫ్రా డెవలపర్స్ కంపెనీలో 100 పోస్టుల ఉద్యోగాల కోసం నారాయణపేట జిల్లాలోని డి ఆర్ డి ఏ ట్రైనింగ్, స్కిల్ సెంటర్‌లో ఫిబ్రవరి 3న ఉదయం 10:30 గంటల నుంచి 1:30 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్ ధరణి గ్రూప్ ఆఫ్ ఇన్ ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో నెలకు రూ. 25 వేల వేతనం (జీతం) ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# బ్యారేజీ ఉండేనా.. కూలేనా..?

- మేడిగడ్డపై తొలగని ప్రతిష్టంభన..
- పెరుగుతున్న పగుళ్లు..
- విచారణలో అధికారులు..
- అవినీతి ఉచ్చులో చిక్కేదెందరు..
- ప్రత్యామ్నాయ చర్యలేంటి..?
- చెదిరిన భారీ ప్రాజెక్టుపై సందేహాలెన్నో..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ(లక్ష్మీ) బ్యారేజీ నిలకడగా ఉండేనా.. కూలిపోయేనా..? అనే సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. రోజులు గడిచిన కొలది పగుళ్లు పెరుగుతూ వస్తున్నాయి. దీంతో ప్రాజెక్టు కూలిపోయే ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రికార్డుల కోసం 24 నెలల్లోనే కొన్ని వేలకోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టును అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేయించినప్పటికీ ఐదేళ్లు కూడా గడువక ముందే ప్రాజెక్టులో లోపాలు బయటపడడం అందరినీ విస్మయానికి గురిచేస్తుంది. మేడిగడ్డ బ్యారేజీ వంతెన కుంగడం, పియర్లకు పగుళ్లు ఏర్పడడం, అన్నారం సరస్వతి బ్యారేజ్ లో బుంగలు పడడం లాంటి సంఘట నలు వెలుగులోకి వచ్చి ప్రాజెక్టులో లోపాలను ఎత్తిచూపాయి. నాలుగు నెలలుగా ఈ సంఘటనపై పరిశీలన లు, విచారణలు కొనసాగుతూనే ఉన్నప్పటికీ, ఇప్పటివరకు దీనిపై స్పష్టమైన చర్యలేమి చేపట్టలేదు. బ్యారేజీని కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులు, అధికారులు పరిశీలించి, ప్రభుత్వ ఆదేశాల కనుగుణంగా ముందుకు సాగుతున్నారు. ఈ మేరకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ శాఖలో జరిగిన అవకతవకలు, మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజీపై కాంగ్రెస్ సర్కార్ విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాలతో రంగంలోకి దిగిన విజిలెన్స్ అధికారులు, ఇరిగేషన్ శాఖ కార్యాలయంతో పాటు, డ్యామేజీ అయిన మేడిగడ్డ బ్యారేజీని క్షేత్రస్థాయిలో పరిశీలించి, నివేదికను రూపొందించారు. మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణంలో భారీ స్కాం జరిగిందని విజిలెన్స్ గుర్తించినట్లు బహిరంగంగానే చర్చలు వినిపించసాగాయి. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణం పేరుతో రూ.3,200 కోట్ల ప్రజాధనం వృథా చేశారని రిపోర్ట్‌లో పేర్కొన్నట్లు తెలిసింది. మేడిగడ్డ బ్యారేజీలో మొత్తం 11 పిల్లర్లు డ్యామేజ్ అయ్యాయని, మరమ్మతులు చేసినంత మాత్రన మొత్తం బ్యారేజీకి గ్యారెంటీ లేదనేది స్పష్టం చేసినట్లు ప్రచారంలో ఉంది. వరద ఉధృతి అంచనా వేయకుండానే మేడిగడ్డ బ్యారేజీ డిజైన్ చేశారని, ఈ బ్యారేజ్ కుంగడం అకస్మాత్తుగా జరిగింది కాదనేది సుస్పష్టమైంది. మేడిగడ్డ బ్యారేజీ లోకేషన్, డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ వరకు అంతా గందరగోళమని నిర్మాణంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరు దోషులేనని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ రిపోర్ట్‌లో పేర్కొన్నట్లు తెలిసింది. ఆ రిపోర్టు ఆధారంగా అవినీతి ఉచ్చులో ఎంతమంది పడుతారు.. ప్రత్యామ్నయంగా ఎలాంటి

చర్యలు చేపట్టబోతుందనే సందేహాలు ఉత్పన్నమవుతున్నాయి.

**- కూలిపోయే స్థితిలో మెడిగడ్డ బ్యారేజ్**

%ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం భారీ నీటి ప్రాజెక్టు నాణ్యతపై విమర్శలు మర్చిపోక ముందే ఇప్పుడు మరికొన్ని అవకతవకలు వెలుగులోకి వచ్చాయి. వేల కోట్ల రూపాయలతో చేపట్టిన పనులు పూర్తిగా నిర్లక్ష్యంగా, కాంట్రాక్టర్ల కక్కుర్తితో నాణ్యత లేకుండా చేపట్టారనడానికి మరో ఉదాహరణ బయటపడింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ మండలం మేడిగడ్డ దగ్గర కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజ్ స్వరూపం మారిపోయింది. గేట్ల కింది భాగంతో పాటు, గేట్లు అమర్చడానికి ఏర్పాటు చేసిన సపోర్ట్ వాల్స్ తాజాగా పగుళ్లు రావడమే కాకుండా 6,8 బ్లాకులలో మరిన్ని పియర్స్ కు నష్టం వాటిల్లింది. బ్యారేజీకి దిగువన 20 టన్నుల బరువుతో ఉన్న సిమెంట్ బ్లాక్స్ సుమారు 100 మీటర్ల మేర కొట్టుకుపోయింది. మేడిగడ్డ బ్యారేజ్ పనుల కోసం 3652 కోట్ల రూపాయలను ఖర్చు చేసినా, నాణ్యత లేకుండా నిర్మించడం పట్ల మేధావి వర్గాలు మండిపడు తున్నాయి. మేడిగడ్డ బ్యారేజీ దగ్గర గేట్ల కింద నిర్మించిన వాల్ పూర్తిగా ధ్వంసమయ్యే పరిస్థితికి వచ్చింది. పెచ్చులు పెచ్చులుగా కాకుండా భారీగా పగుళ్లు, గోడలు క్రాక్స్ రావడంతో స్థానికులతో పాటు ప్రస్తుత అధికార పార్టీకి చెందిన నేతలు గత పాలకులపై మండిపడు తున్నారు. ఇదంతా కాంట్రాక్టు డబ్బులు మిగుల్చుకునేందుకు నాణ్యత లేకుండా పనులు చేపట్టడం వల్లే జరిగిందని దీనికి గత పాలకుల వైఖరే కారణమని ఈ ప్రాంతంలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**- రికార్డు కోసం పనుల్లో వేగిరం..**

ప్రపంచ రికార్డు కోసం ప్రాజెక్టు నిర్మాణ పనులను వేగిరం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగంగా గోదావరి నదిపై రూ.1,849 కోట్ల వ్యయంతో 16.17 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో మేడిగడ్డ(లక్ష్మి) బ్యారేజీని నిర్మించారు. ఎల్ అండ్ టీ సంస్థ కేవలం 24 నెలల్లోనే బ్యారేజీ నిర్మాణాన్ని పూర్తి చేసింది. బ్యారేజీ పొడవు 1.6 కిలోమీటర్లు, దీనికి 87 హైడ్రో మెకానికల్ రేడియల్ గేట్లు ఏర్పాటు చేశారు. ఒక్కోటీ 110 మీటర్ల పొడవు, 4 నుంచి 6 మీటర్ల వెడల్పు, 25 మీటర్ల ఎత్తుతో నిర్మించిన పియర్స్ (గేట్ల మధ్య పిల్లర్లలా ఉండే కాంక్రీట్ నిర్మాణం) మధ్య ఈ గేట్లను అమర్చారు. బ్యారేజీ నిర్మాణంలో భాగంగా ఒకదశలో కేవలం 72 గంటల్లోనే ఏకంగా 25,584 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు చేసి ప్రపంచ రికార్డు సృష్టించినట్టు నిర్మాణ సంస్థ తమ వెబ్‌సైట్లో పేర్కొనడం కూడా జరిగింది.

## జర్నలిస్టులకు పోలీసుల నుంచి ఇబ్బందులుండవు..

- పోలీస్‌కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- ప్రెస్ క్లబ్ సభ్యులకు ఐడి కార్డుల పంపిణీ

**వరంగల్ బ్యూరో, జనవరి 31 (జనంసాక్షి):**
విధి నిర్వహణలో ఉండే వర్కింగ్ జర్నలిస్టులకు పోలీస్ శాఖ నుంచి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. హైదరాబాద్, బెంగళూర్, మైసూర్ లాంటి నగరాలతో సమానంగా గ్రేటర్ వరంగల్ నగరం అభివృద్ధి చెందాలంటే జర్నలిస్టులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులకు ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ మీటింగ్ హాల్‌లో బుధవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా కొందరు ప్రెస్ క్లబ్ సీనియర్ సభ్యులకు ఐడీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ ఎంతో చరిత్ర గలిగిన వరంగల్ గడ్డపైన పనిచేస్తున్నందుకు గొప్పగా ఉందన్నారు. వరంగల్ నగరంలో పనిచేసిన అధికారులకు దేశంలో ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తున్నామన్నారు. పోలీస్ శాఖ నుంచి జర్నలిస్టులకు పూర్తి సహకారం ఉంటుందన్నారు. విధి నిర్వహణలో భాగంగా జర్నలిస్టులకు ట్రాఫిక్ ఆంక్షలతో కలిగే ఇబ్బందులను తొలిగించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులు వార్తా సేకరణలో ఇతరులను వ్యక్తిగతంగా చూడకుండా విషయపరంగా దృష్టిసారించాలన్నారు. సమస్యలను వెలికితీయడంతోపాటు, పరిష్కార మార్గాలను కూడా జర్నలిస్టులు తెలియజేయాలని సీపీ అంబర్ కిషోర్ ఝా సూచించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ సభ్యులకు అత్యాధునిక సాంకేతిక సహకారంతో రూపొందించిన ఐడీ కార్డులను అందజేస్తున్నామని తెలిపారు. డూప్లికేట్ చేయడానికి వీలులేకుండా సభ్యుల ప్రాథమిక సమాచారం తెలియజేసే కార్డులు ఇస్తున్నామన్నారు. అర్హులైన సభ్యుల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. కొందరు పనిగట్టుకుని బురద జల్లే విధంగా చేసే ఆరోపణలను సభ్యులు పట్టించు కోవద్దన్నారు. సీనియర్ జర్నలిస్టులు కృష్ణారెడ్డి, బీఆర్ లెనిన్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులకు ఐడీ కార్డులు అందజేయడంతోపాటు ఇతర హామీలను కూడా త్వరలో అమలు చేయాలన్నారు. ప్రజాస్వామ్యం లో నాలుగో స్తంభమైన జర్నలిజం మిగితా స్తంభాలలో కూడా అనవసర జోక్యం చేసుకుంటుదన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హన్మకొండ అధ్యక్షుడు తోట సుధాకర్, వరంగల్ అధ్యక్షుడు మట్టా దుర్గాప్రసాద్, టీయూడబ్ల్యూజే (143) వరంగల్ అధ్యక్షుడు మెండు రవీందర్ , టీఏజేఎఫ్ రాష్ట్ర నాయకుడు నూటంకి ప్రభాకర్, సీనియర్ జర్నలిస్టులు పెండెం వేణుమాధవ్, వేముల సదానందం, గునిశెట్టి విజయ్‌భాస్కర్, ప్రెస్ క్లబ్ కమిటీ వైస్ ప్రెసిడెంట్లు గోకారపు శ్యామ్, బొడిగె శ్రీను, దుర్గా ప్రసాద్, అల్లం రాజేశ్ వర్మ, యాంసాని శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు సంపెట సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు నయీంపాషా, వేణుగోపాల్, దిలీప్ కుమార్, సంజీవ్, భరత్,విజయ్‌రాజ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండాలి : ఎంపీపీ నాగిరెడ్డి

**పాలకుర్తి, జనవరి 31 (జనంసాక్షి):** ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి ఆదేశించారు. బుధవారం పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావుతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రికార్డు లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలి తీవ్రతతో పాటు మంచు ఎక్కువగా కురుస్తుండడం వల్ల ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నా రని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

## పెండింగ్ చలాన్ల చెల్లింపు గడువు పెంపు

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్ ఈస్ట్, జనవరి 31 (జనంసాక్షి):**
పెండింగ్ ట్రాఫిక్ చలాన్లపై రాయితీతో చెల్లించే గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వరంగల్ నగర కమిషనర్ అంబర్ కిషోర్ ఝు తెలిపారు. గతంలో విధించిన గడువు నేటితో ముగుస్తున్న నేపథ్యంలో ఫిబ్రవరి 15 వరకు పొడిగిస్తూ తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. డిసెంబర్ 25 వరకు ఉన్న చలాన్లపై మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుంది. బైక్, ఆటోలకు 80 శాతం, ఆర్టీసీ బస్సులకు 90 శాతం, ఇతర వాహనాలకు 60 శాతం డిస్కౌంట్ ప్రకటించింది.

## ప్రజలకు చేరువలో పంచాయతీ పాలన ఎంపీపీ నాగిరెడ్డి

**పాలకుర్తి, జనవరి 31 (జనంసాక్షి):**
గ్రామ పంచాయతీల పాలన ప్రజలకు చేరువలో ఉండే విధంగా ప్రభుత్వాలు కృషి చేశాయని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. మండలంలోని గుడికుంట తండాలో 22 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని బుధవారం సర్పంచ్ బానోతు క్రాంతి యాకూబ్ నాయక్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నాగిరెడ్డి మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా తండాలు ఆవాస ప్రాంతాలు గ్రామపంచాయతీలకు దూరంగా ఉండటంతో పాలన సౌలభ్యం కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారిని తెలిపారు. చట్టసభల్లో గిరిజనులకు ప్రాధాన్యత కల్పించి గ్రామపంచాయతీ పాలనను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో, దృఢ సంకల్పంతో సుపరి పాలన కోసం కొత్త గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసిందని తెలిపారు. కొత్త గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వీరమనేని యాకాంతరావు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మాటూరి యాకయ్య, రైతుబంధు సమితి జిల్లా మాజీ డైరెక్టర్ జరుకుల బాలు నాయక్, ఉప సర్పంచ్ బానోతు మూర్తి, మంచుప్పుల సర్పంచ్ బొమ్మగాని కొమురయ్య, పంచాయతీరాజ్ శాఖ ఏఈ శ్రీనివాస్, నాయకులు బానోతు బొజ్జ నాయక్, బానోతు మహేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి..

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వేణుగోపాల్

**రేపటి నుంచి ప్రాక్టికల్ పరీక్షలు..**

**ఒక్క నిమిషం ఆలస్యమైన అనుమతి ఉండదు..**

**పరీక్ష కేంద్రాలకు ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు..**

**ములుగు ప్రతినిధి,జనవరి31 (జనంసాక్షి):**
ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బుధవారం తన ఛాంబర్ లో ఇంటర్మీడియట్ జిల్లా విద్య అధికారి వెంకటేశ్వర్లు తో కలిసి అధికారుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గురువారం నుంచి జరిగే ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అన్నారు.పరీక్ష కేంద్రానికి ఒక్క నిమిషం ఆలస్యమైన అనుమతి లేదు అనే నిబంధన వర్తిస్తుందని తెలిపారు.ప్రతి పరీక్షా కేంద్రంలో మెడికల్ సిబ్బంది ఏఎన్ఎం ఉండాలని,పరీక్షల సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని,విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ఫిబ్రవరి 15 వరకు ప్రయోగ పరీక్షలు మొదటి సెషన్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రెండవ సెషన్ మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించబడతాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రయోగ పరీక్షల కోసం 13 పరీక్షా కేంద్రాలను థియరీ పరీక్షల కోసం పది పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి జయదేవ్,ములుగు సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్,విద్యుత్ శాఖ ఈఈ , తపాల శాఖ అధికారి రామ్మూర్తి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసే ప్రాణదాతలు కావాలి..

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**ఖానాపురం జనవరి 31 జనంసాక్షి :**
రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం మండలం బుధరావుపేట గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న అనాథ పిల్లల కోసం ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ రక్త దానం చేయడం మరొకరికి ప్రాణదానంచేయడం లాంటిదేనని అదేవిధంగా తలాసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదానం చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులకు మరియు రక్త దాతలను అభినందించారు.

## తిమ్మంపేటలో విద్యుత్ ఘాతంతో ఇల్లు దగ్ధం..

### మూడు లక్షల మేర ఆస్తి నష్టం..

**వరంగల్ ప్రతినిధి జనవరి 31 (జనంసాక్షి):**
విద్యుత్ ఘాతంతో ఇల్లు దగ్ధమై ఇంట్లోని విలువైన సామాగ్రి అగ్నికి ఆహుతైన ఘటన వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేటలో బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నల్గొండ నర్సయ్య సాయంత్రం సమయంలో ఇంట్లో నిద్రిస్తుండగా ఇల్లు విద్యుత్ ఘాతంతో మంటలు అంటుకుని ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో సామాగ్రి కాలిపోతుండగా స్థానికులు చూసి ఇంట్లో నిద్రిస్తున్న వృద్ధుడైన నర్సయ్యను బయటకు తీసుకొని వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా అదుపులోకి రాకపోవడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా ఫైర్ ఇంజన్ తో మంటలను అదుపులోకి తీసుకోని వచ్చారు. నర్సయ్య ఇంట్లో ఉన్న నగదు రూ. 20 వేలు బట్టలు, గృహోపకారణాలు, మంచం, బీరువా, ఇతర వస్తువులు మంటల్లో కాలిపోయాయి.

## మేడారం కమ్యూనిటీ సెంటర్ల ఏర్పాట్లను పరిశీలించిన ప్రాజెక్ట్ అధికారి పిఓఅంకిత్

**ఏటూరు నాగారం జనవరి 31 (జనంసాక్షి)**
ఈ రోజు ప్రాజెక్ట్ అధికారి ఏటూరునాగారం అంకిత్ సర్ ఐ ఏ ఎస్ గారు మేడారం కమ్యూనిటీ సెంటర్ 3 మరియు 4 నీ సందర్శించి అక్కడ పనిచేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది, మేడారం ట్రైబల్ మ్యూజియం నీ పరిశీలించి అక్కడ చేయవలసిన పెయింటింగ్ (గిరిజనుల సంప్రదాయాలు సంస్కృతి ప్రతీబంభించే లా ) పనుల మరియు ఏర్పాట్ల పైన మ్యూజియం అధికారులకు వివరించారు. అలాగే జాతర సమయం లో వస్తున్న వాహన దారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మోడల్ పార్కింగ్ 40 ఎకరాలలో ఏర్పాట్లు చేసే విధంగా లైటింగ్ మరియు వాటర్ సప్లై కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు పైన అనంతరం ఇంగ్లీష్ మీడియం స్కూల్ మేడారం జాతరకు డ్యూటీకి వచ్చే అధికారుల కోసం అధికారుల కోసం భోజన మరియు వసతి ఏర్పాట్లను పరిశీలించారు అధికారులతో చర్చించి తగు సూచనలు చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ అంకిత్ సర్ తో పాటు ఐటీడీఏ ఏ పి ఓ వసంత రావు, ఐటీడీఏ ఇంజనీరింగ్ ఈ ఈ హేమలత, రాజు, ఏటిదడబ్ల్యుఓ దేసిరామ్, తదితరులు పాల్గొన్నారు..

## ద్విచక్రవాహనంపై పారిశుద్ధ్య, స్థానిక సమస్యలు తనిఖీ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం బ్యూరో, జనవరి 31 (జనంసాక్షి)**
రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 59వ డివిజన్ దానవాయిగూడెం, 60వ డివిజన్ రామన్నపేట, ఒకటో డివిజన్ కైకొండాయిగూడెంలో ఆకస్మిక పర్యటన చేసి, పారిశుద్ధ్య, స్థానిక సమస్యల తనిఖీలు చేశారు. ద్విచక్రవాహనం పై నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభితో కలిసి స్థానిక స్థితిగతులు పరిశీలించారు. వీధుల్లో తిరుగుతూ ప్రజలను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వెంటనే ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఆకస్మిక పర్యటనలు చేయనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అధికారులందరూ ఎప్పటికప్పుడు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలను అందించే బాధ్యత అధికారులు, సిబ్బంది తీసుకోవాలని మంత్రి సూచించారు. సంవత్సరాలుగా పరిష్కారం కాని సమస్యలు సైతం తన దృష్టికి వచ్చాయని ఆ సమస్యలను కూడా వీలైనంత త్వరగా పరిష్కరించి ప్రజలకు న్యాయం చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి తనిఖీల సందర్భంగా పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు, ప్రజాప్రతినిధులు.

## అభివృద్ధి పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలి

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం బ్యూరో, జనవరి 31 (జనంసాక్షి) :**
అభివృద్ధి పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి కూసుమంచి మండలంలో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ. 135 లక్షల అంచనా వ్యయంతో రాజుపేట పెరికసింగారం ఆర్ అండ్ బి రోడ్డు నుండి గొర్రెలపాడు తండా వరకు చేపట్టే బిటి రోడ్డు పనులకు, రూ. 130 లక్షల అంచనా వ్యయంతో బొర్రినగూడెం(బూరెన్ గుట్ట తండా) నుండి గొర్రెలపాడు తండా వరకు బిటి రోడ్డు పనులకు, రూ. 20 లక్షల అంచనా వ్యయంతో లింగారం తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు, రూ. 15 లక్షల వ్యయంతో కూసుమంచి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో నిర్మించనున్న ప్రభుత్వ హోమియో వైద్యశాల భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అభివృద్ధి పనులకు సంబంధించి నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఒప్పందం ప్రకారం నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని అన్నారు. అధికారులు పనుల పర్యవేక్షణ చేయాలన్నారు. అభివృద్ధి, సంక్షేమాలకు సమ ప్రాధాన్యత నిస్తూ, ప్రభుత్వం పాలన చేస్తుందన్నారు. గ్రామాలకు రవాణాకు రహదారులు, గ్రామాల్లో అంతర్గత రహదారులు ఉండేలా చర్యలు చేపడతామన్నారు. గ్రామ పంచాయతీలకు భవనాల నిర్మాణం చేస్తున్నట్లు, ప్రతి గ్రామ పంచాయతీకి స్వంత భవనం నిర్మిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేస్తుందని, పేదలకు ఉచిత మెరుగైన వైద్యం అందేలా అన్ని చర్యలు చేపడుతుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాల కల్పనతో పాటు, వైద్యులు, సిబ్బంది నియామకం చేస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకం కలిగేలా వైద్యాధికారులు అందుబాటులో ఉండి, సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 24%ఇ%7 సేవలకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, పంచాయతీ రాజ్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఇఇ కె. శ్యామ్ ప్రసాద్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రాములు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ చేపట్టి, వినతులు స్వీకరించి కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**కూసుమంచి ,జనవరి 31 (జనంసాక్షి) :**
బుధవారం రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి పథక లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళ్యాణలక్ష్మి పథకం క్రింద కూసుమంచి, నేలకొండపల్లి మండలాలకు చెందిన 43 మంది లబ్ధిదారులకు రూ. 1,00,116 ల చొప్పున చెక్కులను అందజేసినట్లు అన్నారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ చేపట్టి, ప్రజల నుండి వినతులు స్వీకరించారు. నేలకొండపల్లి మండలం చెరువుమాధారం గ్రామానికి చెందిన రైతులు 110 ఎకరాల్లో అంకుర్ వరి విత్తనాలు సాగుకు విత్తగా, 60 రోజుల్లోనే ఈనిందని, న్యాయం చేయాలని రైతులు మంత్రిని కోరగా, వ్యవసాయ శాఖ జెడి తో ఫోన్లో మాట్లాడి, విచారణ చేసి, కంపెనీపై చర్యలు తీసుకోవాలని, రైతులకు నష్టపరిహారం అందించేలా చూడాలని, నకిలీ, నాసిరకం విత్తనాలు ఇస్తే పిడి యాక్ట్ పెట్టాలని ఆదేశించారు. సర్వే పరీక్ష ఉత్తీర్ణత పొందిన ప్రయివేటు సర్వేయర్లకు తగు పరీక్ష చేపట్టి, లైసెన్స్ ఇవ్వాలని జెడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ను మంత్రి ఆదేశించారు. సదరం సర్టిఫికెట్ కొరకు దరఖాస్తుదారులు రాగా, సదరం క్యాంపు చేపట్టి, వైకల్యం ఉన్న వారికి సర్టిఫికెట్ అందజేయాలని మంత్రి తెలిపారు. నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామం చెరువు శిఖం, పట్టా భూముల సమస్యను సర్వే చేసి పరిష్కరించాలన్నారు. కూసుమంచి మండలం రాజుపేట గ్రామంలో ఖబరస్థాన్ కి ప్రహారి గోడ, 2 విద్యుత్ స్తంభాలు అవసరమున్నట్లు, వీటికై చర్యలు తీసుకోవాలన్నారు. 11కెవి, 22కెవి లకు షిఫ్టింగ్ నిమిత్తం విద్యుత్ శాఖ అధికారులను ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. తిరుమలాయపాలెం మండలం కేశవాపురం గ్రామంలో ప్రభుత్వ భూమి

కబ్జా కు సంబంధించి, వెంటనే చర్యలు తీసుకోవాలని ఆర్డీవో ను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ, దేవాదాయ భూమి ఒక్క గజాన్ని వదిలే ప్రసక్తి లేదని, ఫెన్సింగ్, రక్షణ ఏర్పాట్లు చేసి, అన్యాక్రాంతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అనంతరం తీర్థాల, కూసుమంచి శివాలయం జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాలని, త్రాగునీటికీ ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. జాతరలకు వచ్చే రహదారుల ప్యాచ్ వర్క్ పూర్తి చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. గత జాతరల కంటే మంచిగా, ఎలాంటి లోతుపాట్లు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఆర్ అండ్ బి ఇఇ కె. శ్యామ్ప్రసాద్, ఎండోమెంట్ అసిస్టెంట్ కమీషనర్ సులోచన, ఎడి ఫిషరీస్ ఆంజనేయ స్వామి, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, వ్యవసాయ, విద్యుత్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనల అభ్యున్నతికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మం బ్యూరొ,జనవరి31(జనంసాక్షి)
గిరిజనల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల లబ్ధిని సక్రమంగా గిరిజనులకు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, భద్రాచలం ప్రాజెక్టు అధికారి ప్రతీక్జైన్‌తో కలిసి సిఎం గిరివికాసం, ప్రధానమంత్రి ఆది ఆవాస్ గ్రామయోజన, ట్రైకార్ పథకాలు, ఆర్.ఓ.ఎఫ్.ఆర్ (డిఎల్‌సి) పరిధిలో వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిఎంఏఏజివై పథకంకు మొదటి దశ రూ.2 కోట్లతో మంజూరు చేసిన ఇంజనీరింగ్ మరమ్మత్తుల పనుల పురోగితిపై వివరాలను తెలుసుకొని మిగులు వేగవంతం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. , రెండవ దశకు సంబంధించి రూ.2 కోట్ల 40 లక్షలతో చేపట్టనున్న ప్రతిపాదిత పనుల నిమిత్తం ఆయా శాఖల వారీగా వివరాలను సమీక్షించారు. గిరిజనుల ఆర్థిక స్వావలంభన కొరకు ట్రైకార్ పథకం క్రింద 2020-21 ఆర్థిక సంవత్సరంనకు సంబంధించి యూనిట్ల స్థిరీకరణలో పెండిరగ్ యునిట్లపై ప్రత్యేక దృష్టిసారించి వెంటనే పూర్తి చేయాలన్నారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్‌కు

సంబంధించి కొనిజర్ల, సింగరేణి, రఘునాథపాలెం మండలాలకు సంబంధించి పోడు పట్టాలు పొందిన గిరిజనులు సాగునీటికి బోర్‌వెల్స్ అనుమతించగలరని, మట్టి రోడ్లను నిర్మించవలసినదిగా సమర్పించిన దరఖాస్తులను కమిటీ పరిశీలనచేసి ఆమోదించడం జరిగింది. వన్యమృగాలను వేటాడటం నిషేదమని, చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, జిల్లా అటవిశాఖ అధికారి సిద్దార్థ విక్రమ్‌సింగ్, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఏ.పి.ఓ డెవిడ్‌రాజ్, అటవి, నీటిపారుదల, విద్యుత్, వైద్య, వ్యవసాయ, పంచాయితీరాజ్, రహదారులు భవనాల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు

## విద్యార్థులను సమాయత్తం చేయాలి : జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మం బ్యూరో,జనవరి,31(జనంసాక్షి)
పదవ తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టిసారించి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులను సమాయత్తం చేయాలని, ప్రాథమిక విద్యా ప్రమాణాలను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ విద్యాశాఖా అధికారులను ఆదేశించారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవతరగతి గత సంవత్సరం ఫలితాలు, ఎఫ్ఎల్ఎమ్, డిశంబరు నెల పరీక్షా ఫలితాలపై సమగ్ర శిక్ష సెక్రోరియల్ అధికారులు, మండల విద్యాధికారులు, మండల నోడల్ అధికారులు, ఎఫ్ఎల్ఎన్ రిసోర్స్ పర్సన్స్ సిపిడి బృంధం పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2022%--%23 సంవత్సరంలో 10 వ తరగతి ఉత్తీర్ణత శాతంను బేరిజి వేసుకొని ఈ విద్యాసంవత్సరంలో 10వ తరగతి నూరుశాతం ఫలితాలు సాధించే లక్ష్యంతో పాఠ్యాంశం వారిగా ఉపాధ్యాయులతో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించడంతో పాటు ఎఫ్ఏ1,2 మార్కుల సాధన, ఎస్.ఏ1 లో 80 నుండి 100 శాతం సాధించిన విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి వారిని ఉత్తేజపర్చాల న్నారు. పబ్లిక్ పరీక్షలలో వంద శాతం ఫలితాల సాధనకు పాఠశాల స్థాయి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. 1 నుండి 5వ తరగతి విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించడానికి ఎఫ్ఎల్ఎమ్ కార్యక్రమాల అమలును పెంపొందించాలన్నారు. ఇంగ్లీషు మీడియం బోధనను పటిష్టంగా అమలు చేయుటకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. వర్క్‌బుక్స్, అభ్యాస దీపికాలు, ఐఎఫ్‌పిలు, ఇతర డిజిటల్ రిసోర్సెస్ వినియోగంతో విద్యార్థుల విద్యాప్రమాణాలను పెంపొందించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు ప్రతి విద్యార్థినిపై దృష్టి సారించి వారిలో ఉన్న నిమ్నతను తొలగించి వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేకంగా ఆయ సబ్జెక్టుల ఉపాధ్యాయులతో పాఠ్యాంశంపై ఉన్న సందేహాలను నివృత్తి చేయించేలా చూడాలన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ, ట్రైబల్ వెల్ఫేర్ డి.డి. విజయ వివిధ అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రదానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో

## రాజీ పడవద్దు

### ప్రాథమిక పాఠశాల అంగన్వాడి సెంటర్ ఆకస్మిక తనిఖీ

### ప్రతి కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

### జిల్లా కలెక్టర్ వెంకట్రావు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్ర సమీపంలోని బీలో అంగన్వాడీ సెంటర్, ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు బుదవారం ఆకస్మికంగా సందర్శించారు. అంగన్వాడి కేంద్రంలోని పిల్లల వివరాలను, వారికి అందిస్తున్న పౌష్టికాహారన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో 2 వ తరగతిలో టీచర్ శకుంతల బోర్డుపై రాసిన తెలుగు సరళ పదాలను విద్యార్థి జి.నికెతన్ తో చదివించి పిల్లలను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఆటపాటలతో విద్యానందిస్తూ నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. అధికారులు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని,విధిగా పిల్లల బరువు, ఎత్తు చూడాలని అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రంగారావు,టీచర్ శకుంతల, ఆర్పీ బీబీ,సూపర్వైజర్ ఏంజలీనా,టీచర్ సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో నిఘాను పటిష్టం చేయాలి

### రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణ రెగ్యులేషన్ చేయాలి

### జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలో నిఘాను పటిష్టం చేయాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. బుధవారం ట్రైనీ ఐపీఎస్ అధికారి రాజేష్ మీనాతో కలిసి సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ డైరీ, పిటిషన్ మేనేజ్మెంట్ రిజిష్టర్, డయల్ 100 కాల్ స్పందనను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పట్టణంలో నిఘా కట్టుదిట్టం చేయాలని, నిరంతరం పెట్రోలింగ్ చేయాలని ఆదేశించారు. నిఘా సిబ్బంది అప్రమత్తంగా ఉండి అనుమానితుల సమాచారాన్ని సేకరించాలని సూచించారు. జిల్లా కేంద్రంలో వ్యాపారాల నిర్వహకులు రాత్రి వేళ సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్కువ మొత్తంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయించాలని అన్నారు. జిల్లా కేంద్రంలో ప్రజల అవసరాల దృష్ట్యా రోడ్లపై రద్దీ బాగా పెరుగుతుందని, రద్దీకి అను గుణంగా ట్రాఫిక్ నియంత్రణ, రెగ్యులేషన్ చర్యలు తీసుకో వాలని ఆదే శించారు. సిబ్బంది నిర్వహణ కచ్చితంగా ఉండాలని, ప్రజ లకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ బాగా పని చేయాలన్నారు. సూర్యాపేట టౌన్ సీఐ రాజశేఖర్, ట్రాఫిక్ ఎస్ఐ నవీన్, సిబ్బంది ఉన్నారు.

## నోరు అదుపులో పెట్టుకో జగదీశ్వర్ రెడ్డి..

### ఎమ్మెల్యే మందల సామిల్..

**తిరుమలగిరి జనవరి 31 జనంసాక్షి.**
రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదని నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల షామిలి అన్నారు . బుధవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించి ఇచ్చింది కాంగ్రెస్ పార్టీని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని మరిచిన పార్టీ బీఆర్ఎస్ అని తెలంగాణ రాష్ట్ర కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసి 14 రోజులు నల్లగొండలో ఆమరణ నిరాహార దీక్ష చేసిన వ్యక్తి కోమటిరెడ్డి అని ఆయన అన్నారు కార్యకర్తల కోసం ఆపదొస్తే నేనున్నా అని కోమటిరెడ్డి బ్రదర్స్ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన మహోన్నత వ్యక్తులని ఆయన చెప్పారు అలాంటి వ్యక్తిపై నోరు జారితే ఖబర్దార్ జాగ్రత్త అని ఆయన హెచ్చరించారు తెలంగాణ ఉద్యమంలో నీ పాత్రంతా మంత్రి అయిన తర్వాత నీ పాత్రెంత మంత్రి కాకముందుకు నాగారంలో నీ ఇల్లు ఎంత ఈరోజు నీ ఇల్లు ఎంత నీ ఆస్తులు ఎంత లెక్క చెప్పవలసిన పరిస్థితి వస్తుందని గుర్తుపెట్టుకోవాలన్నారు ఉద్యమంలో తోటి ఉద్యమ కారుని సహించలేని నువ్వు ఒక నీచమైన మనిషివి గుర్తుపెట్టుకో అన్నారు త్వరలోనే తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టే సమయం ఆసన్నమైందని తెలిపారు కెసిఆర్ కాడ పబ్బం గడుపుకొని వ్యక్తిని ఆయన చెప్పారు విద్యాశాఖ మంత్రి ఇస్తే సరిగ్గా పనిచేయలేని నువ్వు మా మంత్రి ని విమర్శించే స్థాయి నీది కాదని తెలిపారు గతంలో నీ ఆస్తి ఎంత ఇప్పుడు నీ ఆస్తి ఎంత గుర్తుపెట్టుకోవాలన్నారు ఇసుక మాఫియా తో చేతులు కలిపిన వ్యక్తివి నువ్వు నీతులు చెప్పే వ్యక్తిని హెచ్చరించారు అడ్డగుడు మండలంలో నేను

గిడ్డంగులు కడితే ప్రారంభానికి మంత్రులను రానివ్వని వ్యక్తివి నువ్వు నీతులు చెబుతున్నావంటే నీవెందువు నీ సంగతి ఎందుకు మా ప్రజలకు తెలుసు అని అందుకే తగిన సమయంలో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని రాష్ట్రంలో టిఆర్ఎస్ను బొంద పెట్టడం ఖాయమని తెలిపారు ఇప్పటికైనా రాష్ట్రంలో మా కాంగ్రెస్ మంత్రులను ఎమ్మెల్యేలను విమర్శించే స్థాయి నీది కాదని విమర్శిస్తే తగిన బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు త్వరలోనే నిన్ను అరెస్టు చేసి జైలుకు పంపే సమయం ఆసన్నమైంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు ఎల్సోజు నరేష్ పాలకుర్తి రాజయ్య కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్ బత్తుల శ్రీనివాస్ తిరుమని యాదగిరి ఎంపీటీసీ జమ్మిలాల్ కందుకూరి లక్ష్మయ్య దాచేపల్లి వెంకన్న కిష్టు నాయక్ మోహన్ కృష్ణ సుధాకర్ యాకన్న కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అబివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**చిలుకూరు,జనవరి 31(జనంసాక్షి):**
మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి వారితో పాటు జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జ దీపిక, యుగంధర్ రావు పాల్గొన్నారు. బుధవారం మండలంలోని జెర్రిపోతుల గూడెం గ్రామంలో మన ఊరు మన బడి 39 లక్షలతో నిర్మించిన పాఠశాల భవనం, 9 లక్షల సిసి రోడ్లు, బేతవోలు గ్రామంలో 30 లక్షలతో నిర్మించిన అంగనవాడి కేంద్రాలు, 35 లక్షల సిసి రోడ్లు ప్రారంబించారు. అనంతరం బేతవోలు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెన్నారి గూడెం గ్రామం లోని 13 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రం, 5 లక్షల సీసీ రోడ్లు, 15 లక్షల సిసి డ్రైన్లు, ఆచార్యుల గూడెం గ్రామంలోని 30.50 లక్షల వంతెనలు ప్రారంబించారు . మండల కేంద్రంలో 9 లక్షల సిసి రోడ్లు, రామాపురం గ్రామంలో 10 లక్షలతో నిర్మాణం చేసిన మన ఊరు మన బడి పాఠశాల భవనం ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన శక్తి మేరకు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేస్తానని మాటిచ్చినందుకు ఆదిశగా అడుగులు

వేస్తానని అన్నారు. తనను గెలిపించిన కోదాడ నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతూనే ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, మండల జెడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, మండల ఎంపీడీవో ఈదయ్య, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, వైస్ ఎంపీపీ జనపనేని జానకి కృష్ణారావు ఆయా గ్రామాల సర్పంచులు వట్టికూటి చంద్రకళ నాగయ్య, నలబోలు సుజాత శ్రీనివాసరెడ్డి, కమతం కొండలు, ముసి లక్ష్మీనారాయణ, కోడారు వెంకటేశ్వర్లు, యడవెల్లి పుల్లారావు, కీత వెంకటేశ్వర్లు ,మీసాల గంగా లింగయ్య, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

## 2023లో 5 శాతం
# పడిపోయిన పసిడికి గిరాకీ

**ముంబయి జనం సాక్షి:**
ప్రపంచవ్యాప్తంగా బంగారం గిరాకీ 2023లో ఐదు శాతం తగ్గి 4,448.4 టన్నులకు చేరిందని 'ప్రపంచ స్వర్ణ మండలి' నివేదిక తెలిపింది. ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల పెట్టుబడుల నుంచి ఉపసంహరణల వల్లే గిరాకీ తగ్గిందని వివరించింది. 2022లో 4,699 టన్నుల బంగారానికి గిరాకీ నమోదైనట్లు గుర్తు చేసింది. అత్యధికంగా ఐరోపాలో పసిడి గిరాకీ 180 టన్నుల మేర తగ్గింది. 2013 తర్వాత ఈ ప్రాంతంలో ఈస్థాయి క్షీణత ఇదే తొలిసారి. ఈక్విటీ మార్కెట్లు రాణించడం, వడ్డీరేట్ల కోత అంచనాల్లో అనిశ్చితి వల్లే పసిడి ఈటీఎఫ్‌ల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ పెద్దఎత్తున నమోదైందని డబ్ల్యూజీసీ నివేదిక వివరించింది. కేంద్ర బ్యాంకుల పసిడి కొనుగోళ్లు వార్షిక ప్రాతిపదికన 45 టన్నులు తగ్గి 1,037 టన్నులకు చేరింది. అత్యధికంగా పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా 225 టన్నులు, బ్యాంక్ ఆఫ్ పోలెండ్ 130 టన్నుల బంగారాన్ని తమ నిల్వల్లో చేర్చుకున్నాయని వెల్లడించింది. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఉజ్బెకిస్థాన్, నేషనల్ బ్యాంక్ ఆఫ్ కజకిస్థాన్ అత్యధికంగా విక్రయించాయి. 2010 నుంచి కేంద్ర బ్యాంకులు నికర పసిడి కొనుగోలుదారులుగా నిలుస్తున్నాయి. అప్పటినుంచి దాదాపు 7,800 టన్నుల బంగారాన్ని కొన్నాయి. దీంట్లో మూడోవంతు నిల్వలను గత రెండేళ్లలోనే సమకూర్చుకొన్నాయి. మన భారతీయ రిజర్వు బ్యాంకు గత ఏడాది 16.2 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. నాణేలు, బిస్కెట్లకు గిరాకీ మూడు శాతం తగ్గింది. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా ఆభరణాల మార్కెట్‌లో గిరాకీ 17 శాతం పుంజుకోవటం విశేషం. భారత్‌లో మాత్రం ఈ విభాగంలో తొమ్మిది శాతం క్షీణత నమోదైంది.

# రిలయన్స్ మళ్లీ నం.1

### ఈ జాబితాలో 3 అదానీ కంపెనీలు ఔట్!

ప్రముఖ వ్యాపార సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ మరోసారి సత్తా చాటింది. భారత్ నుంచి అత్యంత విలువైన కంపెనీల జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది. 2023 సంవత్సరానికి సంబంధించి హురున్ గ్లోబల్ ప్రపంచంలో అత్యంత విలువైన 500 కంపెనీల జాబితాను బుధవారం విడుదల చేసింది. ఈ జాబితాలో రిలయన్స్ 44వ స్థానంలో నిలిచింది. భారత్ నుంచి గతేడాది సైతం అగ్రస్థానంలో నిలిచిన రిలయన్స్.. ఈసారి మాత్రం 198 బిలియన్ డాలర్ల విలువతో తన స్థానాన్ని పదిలపరు చుకుంది. అయితే, కంపెనీ విలువ 2 శాతం మేర క్షీణించడంతో ఓవరాల్ ర్యాంకుల్లో 10 స్థానాలు కోల్పో యింది. టాప్-500 జాబితాలో భారత్ నుంచి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ 60వ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 68వ ర్యాంకులను దక్కించుకున్నాయి. 2023లో టీసీఎస్ విలు వ 14 శాతం పెరిగి 158 బిలియన్ డాలర్లకు చేరింది. దీంతో అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఐదు స్థానాలను మెరుగుపరు చుకుంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో హెచ్‌ఈఎ ఫ్‌సీ విలీనం వల్ల కంపెనీ విలువ అమాంతం పెరిగింది. దీంతో ఆ బ్యాంక్ ఏకంగా 43 స్థానాలను మెరుగుపరుచు కుంది. భారత్ నుంచి కొత్తగా టైటాన్, సన్‌ఫార్మా కొత్తగా టాప్-500 జాబితాలో చోటు దక్కించుకున్నాయి. అదానీ గ్రూప్‌నకు చెందిన అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ టోటల్ గ్యాస్ కంపెనీలు వాటి విలువలు కోల్పోయి ఈ జాబితాలో నుంచి వైదొలిగాయి. ఇటీవల కాలంలో ఆయా కంపెనీల విలువలు పెరగడం గమ నార్హం. భారత్ నుంచి మొత్తంగా 18 కంపెనీలతో ఈ జాబితాలో భారత్ ఆరో స్థానంలో నిలిచింది. ఇక ప్రపంచ వ్యాప్తంగా చూస్తే.. యాపిల్, మైక్రోసాఫ్ట్, అల్ఫాబెట్, అమెజాన్, ఎన్విడియా అత్యంత విలువైన కంపెనీల జాబితాలో టాప్-5లో చోటు దక్కించుకున్నాయి. ఈ కం పెనీలన్నీ తొలిసారి 1 ట్రిలియన్ డాలర్లు దాటడం గమ నార్హం. ఇందులో తొలి నాలుగు కంపెనీలు గతేడాది కూ డా అవే స్థానాల్లో ఉన్నాయి. మైక్రోసాఫ్ట్, ఎన్విడియా ఏఐ కంపెనీ చాట్‌జీఎ టీతో సంబంధం కలిగి ఉండడంతో వాటి విలువ భారీగా పెంచుకోగలిగాయి. చాట్‌జీపీటీ మాతృ సంస్థ ఓపెన్‌ఏఐలో మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు పెట్టింది. ఎన్విడియా ఆ కంపెనీకి సెమీకండక్టర్లను సమకూరు స్తోంది. దీంతో కంపెనీ విలువ మూడు రెట్లు పెరిగింది. ఇక ఓపెన్‌ఏఐ 50 బిలియన్ డాలర్లతో 291వ స్థానంలో నిలిచింది.

## ఫిబ్రవరి 7న పార్క్ హొటల్స్ ఐపీఓ..
# ధరల శ్రేణి ఖరారు

**దిల్లీ జనం సాక్షి:**
'ది పార్క్' బ్రాండ్‌పై హొటళ్లు నిర్వహిస్తున్న ఏపీజే సురేంద్ర పార్క్ హొటల్స్ లిమిటెడ్ ఐపీఓ ఫిబ్రవరి 5న ప్రారంభమై 7 వరకు కొనసాగనుంది. షేరు ధరల శ్రేణిని కంపెనీ రూ.147- 155గా నిర్ణయించింది. గరిష్ఠ ధర వద్ద రూ.920 కోట్లు సమీకరించనుంది. అందులో తాజా ఈక్విటీ షేర్ల జారీ ద్వారా రూ.600 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిలో షేర్లను విక్రయించడం ద్వారా రూ.320 కోట్లు సేకరించనుంది. కనీసం 96 (ఒక లాట్) షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ లెక్కన ఐపీఓలో పాల్గొనాలనుకునేవారు గరిష్ఠ ధర కనీసం రూ.14,880 పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. ఐపీఓలో 75 శాతం పైగా షేర్లను అర్హత గల సంస్థాగత కొనుగోలుదారులకు కేటాయించారు. 15 శాతం అత్యంత సంపన్నులకు, 10 శాతం రిటైల్ మదుపరులకు రిజర్వ్ చేశారు. 1987లో స్థాపించిన ఏపీజే సురేంద్ర పార్క్ హొటల్స్ లిమిటెడ్ 'ది పార్క్' బ్రాండ్‌పై వ్యాపారాలు నిర్వహిస్తోంది. ఫ్లూరిస్ బ్రాండ్ పేరుతో రిటైల్ ఫుడ్, పానీయాలను విక్రయిస్తోంది.

## మొబైల్ ఫోన్ విడి భాగాలపై
# దిగుమతి సుంకాన్ని తగ్గించిన కేంద్రం

**దిల్లీ జనం సాక్షి:**
మొబైల్ ఫోన్ విడిభాగాలపై దిగుమతి సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం 15 శాతం నుంచి పది శాతానికి తగ్గించింది. ఈ మేరకు ఆర్థిక శాఖ మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో స్మార్ట్ ఫోన్ అసెంబ్లింగ్ కంపెనీలకు లబ్ధి చేకూర నుంది. ''బ్యాటరీ కవర్లు, కెమెరా లెన్స్, ఫోన్ వెనుక భాగం కవర్, జీఎస్ఎమ్ యాంటెన్నాతోపాటు ఫోన్ తయారీ కోసం ఉపయోగించే ప్లాస్టిక్, మెటల్ తదితర విడిభాగాలపై దిగుమతి సుంకం పది శాతానికి తగ్గించాం'' అని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. భారత్‌లో అసెంబ్లింగ్ చేస్తున్న అంతర్జాతీయ సంస్థలు దేశీయంగా మరిన్ని యూనిట్లు ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయం తోడ్పడుతుందని మొబైల్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. దాంతోపాటు ఎగుమతులూ పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం ప్రపంచ మార్కెట్‌లో భారత మొబైల్ పరిశ్రమ వృద్ధిని, పోటీతత్వాన్ని ప్రోత్సహిస్తుందని 'ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్' తెలిపింది. కేంద్రం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో ఫోన్ విడిభాగాల దిగుమతిపై విధించే సుంకంలో ఎలాంటి కోత పెట్టొద్దని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనీషియేటివ్ కొద్ది రోజుల క్రితం కోరింది. ప్రస్తుతం అమల్లో ఉన్న వ్యవస్థ సత్ఫలితాలిస్తున్న నేపథ్యంలో ఎలాంటి మార్పులు చేయొద్దని విజ్ఞప్తి చేసింది. లేదంటే భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో నమోదవుతున్న వృద్ధి దెబ్బతింటుందని వివరించింది. ఈ క్రమంలో జీటీఆర్ఐ వాదనతో ఐసీఈఏ విభేదించింది. దిగుమతి సుంకాన్ని తగ్గిస్తే దేశీయంగా ఫోన్ల తయారీ విలువ 28 శాతం పెరిగి.. 82 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా వేసింది.

## బడ్జెట్‌కు ముందు భారీ లాభాల్లో సూచీలు

**ముంబయి జనం సాక్షి:**
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. గురువారం కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టనుండగా.. ఈ సాయంత్రం అమెరికా ఫెడ్ నిర్ణయాలు వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో అధిక వెయిటేజీ కలిగిన హెచ్‌డీఎఫ్‌సీ, రిలయన్స్ షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది. ఉదయం స్వల్ప నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. భారీ లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 71,073.04 పాయింట్ల (క్రితం ముగింపు 71,139.90) వద్ద నష్టాల్లో మొదలైంది. తర్వాత కాసేపటికే లాభాల్లోకి వెళ్లింది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 70,846.04- 71,851.39 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ.. చివరికి 612.21 పాయింట్ల లాభంతో 71,752.11 వద్ద ముగిసింది. నిఫ్టీ 203.60 పాయింట్ల లాభంతో 21,725.70 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.04గా ఉంది. సెన్సెక్స్‌లో ఎల్‌అండ్‌టీ, టైటాన్ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 81.78 వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు ధర 2055 డాలర్ల స్థాయిలో కొనసాగుతోంది.

# సోరెన్ 'అదృశ్యం' వెనుక కేజ్రీవాల్

### భాజపా తీవ్ర ఆరోపణలు

**రాంచీ జనం సాక్షి:**
కొన్ని గంటల పాటు కనిపించకుండా పోయిన ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ తిరిగి రాంచీ చేరుకోవడంపై భాజపా విమర్శలు గుప్పించింది. ఆయన దిల్లీ నుంచి రాంచీకి వచ్చేందుకు సీఎం అరవింద్ కేజ్రీవాల్ సహాయం చేసినట్లు ఆ పార్టీ నేత నిషికాంత్ దూబే ఆరోపించారు. భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న హేమంత్ సోరెన్‌ను విచారించేందుకు ఈడీ అధికారులు దిల్లీలోని ఆయన నివాసానికి సోమవారం వచ్చారు. రాత్రి వరకు ఎదురు చూసినా ఆయన రాలేదు. దీంతో ఆయనకు చెందిన రెండు కార్లు, రూ.36 లక్షల నగదు, కొన్ని పత్రాలను స్వాధీనం చేసుకుని అధికారులు వెళ్లిపోయారు. ఆ తర్వాత దిల్లీ నుంచి రాంచీకి సోరెన్ చేరుకున్నారు. సంకీర్ణ ప్రభుత్వ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. ''హేమంత్ సోరెన్ తిరిగి రాంచీ చేరుకోవడానికి సీఎం అరవింద్ కేజ్రీవాల్ సహాయం చేసినట్లు మాకు సమాచారం అందింది. దిల్లీ నుంచి వారణాసికి చేరుకున్న సోరెన్‌ను.. అక్కడి నుంచి ఝార?ండ్ మంత్రి ఒకరు రాంచీకి తీసుకెళ్లారు'' అని ఎక్స్(ట్విటర్)లో నిషికాంత్ దూబే ఆరోపించారు. ఇద్దరు నేతలు కలిసి కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. సోరెన్ ఏర్పాటు చేసిన సమావేశానికి 35 మంది ఎమ్మెల్యేలు మాత్రమే హాజరయ్యారని.. ఆయన సతీమణి కల్పనా సోరెన్‌కు సీఎం బాధ్యతలను అప్పగించే ప్రతిపాదనపై సమావేశంలో ఏకాభిప్రాయం కుదరలేదని పేర్కొన్నారు.

# జాతీయం అంతర్జాతీయం

## ఝార్ఖండ్‌లో ఉత్కంఠ..!

### హేమంత్ సోరెన్ ఇంటికి ఈడీ.. విచారణ షురూ!

మనీలాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారిస్తోంది. భారీ భద్రత నడుమ మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో రాంచీలోని ఆయన అధికారిక నివాసానికి ఈడీ బృందాలు చేరుకున్నాయి. ఈక్రమంలో రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య తలెత్తే ప్రమాదం ఉందని భావించిన ఈడీ.. విచారణ సమయంలో అదనపు భద్రత కల్పించాలని డిమాండ్ చేసినట్లు సమాచారం. దీనికి సంబంధించి ఝార?ండ్ ప్రభుత్వానికి ముందస్తుగానే లేఖ రాసినట్లు తెలిసింది.

### 7 వేల మందితో భద్రత..

ఈడీ విచారణ నేపథ్యంలో హేమంత్ తన తండ్రి, జేఎంఎం అధినేత శిబు సోరెన్ ఆశీర్వాదం తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే సోరెన్ నివాసంతో పాటు రాజ్‌భవన్, ఈడీ కార్యాలయం వద్ద 144 సెక్షన్ విధించారు. దాదాపు 7 వేల మంది పోలీసు సిబ్బందితో భద్రత కట్టుదిట్టం చేశారు. పర్యవేక్షణ కోసం ముగ్గురు ఉన్నతాధికారుల బృందాన్ని ఏర్పాటు చేశారు.

## చైనా సైనికులకు ఎదురొడ్డి నిల్చిన గొర్రెల కాపరులు

### వాస్తవాధీన రేఖ వద్ద అరుదైన ఘటన

**శ్రీనగర్ జనం సాక్షి:**
వాస్తవాధీన రేఖ వద్ద మన గొర్రెల కాపరులు చైనా సైన్యానికి ఎదురొడ్డి నిలబడిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. సరిహద్దు ప్రాంతంలో భారత భూభాగం వైపు జీవాలను మేపొద్దంటూ పీఎల్ఏ దళాలు అభ్యంతరాలు తెలిపినా.. వారు లెక్కచేయ లేదు. మన సైన్యం సాయంతో అక్కడి నుంచి చైనా సేనలను వెనక్కి పంపించారు. లద్దాఖ్‌లోని కాక్‌జంగ్ గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలను చుషుల్ కౌన్సిలర్ కొంచోక్ స్టాంజిన్ షేర్ చేశారు. కొద్దిరోజుల క్రితం కాపరులు, చైనా సైన్యానికి మధ్య వాగ్వాదానికి సంబంధించిన వీడియోను కూడా కొంచోక్ షేర్ చేశారు. గొర్రెల కాపరులు ఆ ప్రాంతాన్ని వీడాలని చైనా సైనికులు హారన్ కొట్టి సంకేతాలు ఇచ్చారు. తాము భారత భూభాగం వైపే మేపుతున్నామని మనవాళ్లు స్పష్టంగా చెప్పేశారు. వారి మధ్య గొడవ ముదిరినప్పుడు కాపరులు రాళ్లు తీయడం ఆ వీడియోలో కనిపించింది. అయితే.. రెండు వర్గాల మధ్య ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటుచేసుకోలేదు. 2020 ఏప్రిల్‌లో గల్వాన్ వద్ద భారత్-చైనా సైన్యాలు ఘర్షణ పడ్డాయి. ఈ ఘటనలో 20 మంది భారత జవాన్లు మరణించారు. 1967 తర్వాత భారత్-చైనా మధ్య జరిగిన అతిపెద్ద ఘర్షణ ఇదే. అప్పటినుంచి వాస్తవాధీన రేఖ సమీపంలో సంచార జాతులు గొర్రెలను మేపడం మానేశాయి. మూడేళ్ల తర్వాత మొదటిసారి భారత సైన్యం సహాయంతో కాపరులు.. పీఎల్ఏ దళాలకు తమ హక్కును స్పష్టంగా తెలియజేశారు. సరిహద్దు ప్రాంత ప్రజల ప్రయోజనాలు రక్షించేందుకు కృషి చేస్తున్న మన బలగాలకు కొంచోక్ కృతజ్ఞతలు చెప్పారు.

## మనోవ్యాధిని బయటపెట్టని భారతీయులు

**దిల్లీ జనం సాక్షి:**
తమకు మానసిక అస్వస్థత ఉందని స్వయంగా తెలిపేవారి సంఖ్య మన దేశంలో ఒక్క శాతానికి లోపేనని 2017-18లో జరిగిన 75వ జాతీయ నమూనా సర్వే తెలిపింది. మానసిక అనారోగ్యం ఉందని అంగీకరిస్తే సమాజంలో వెలివేసినట్లు చూస్తారనే భయమే దీనికి కారణమని, ఈ భయాన్ని తొలగించడం మానసిక ఆరోగ్య సాధనలో తొలి మెట్టు అని ఐఐటీ జోధ్‌పుర్‌కు చెందిన డాక్టర్ అలోక్ రంజన్ పేర్కొన్నారు. అమెరికాలోని ఒహాయో విశ్వవిద్యాలయానికి చెందిన జుయెల్ క్యాస్ట్రోతో కలసి ఆయన చేసిన అధ్యయనం ఓ అంతర్జాతీయ సైన్స్ పత్రికలో ప్రచురితమైంది. భారత్‌లో మానసిక ఆరోగ్య సేవలను అందిస్తున్నది ప్రధానంగా ప్రైవేటు రంగమే కాబట్టి, భారతీయులు మానసిక చికిత్స కోసం సొంతంగా ఖర్చు చేసుకోవలసి వస్తోందని, ఈ బిల్లు సామాన్యులు భరించలేనంతగా ఉంటోందని రంజన్ తెలిపారు. మానసిక అస్వస్థుల్లో 66.1 శాతం మందికి అవుట్ పేషెంట్ సేవలు, 59.2 శాతంమందికి ఆస్పత్రుల్లో సేవలను అందిస్తున్నది ప్రైవేటు రంగమే. అల్పాదాయ వర్గాలతో పోలిస్తే అధికాదాయ వర్గాలు 1.73 రెట్లు ఎక్కువగా మానసిక అస్వస్థత గురించి వైద్యులకు తెలుపుతారని నమూనా సర్వే వెల్లడించింది. మానసిక రోగుల్లో కేవలం 23 శాతానికి ఆరోగ్య బీమా సౌకర్యం ఉంది.

## అతిగా స్పందిస్తే రాజకీయాల్లో మనలేరు: సుప్రీంకోర్టు

**దిల్లీ జనం సాక్షి**
రాజకీయ నాయకులు తమపై వచ్చే అన్ని విమర్శలకు అతిగా స్పందించరాదని, కొన్నింటిని పట్టించుకోకపోవడమే ఉత్తమమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. న్యాయమూర్తులు కూడా తమపై వచ్చే ఆరోపణలు, విమర్శల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అదే సమయంలో వాటన్నింటినీ పట్టించుకోరాదని జస్టిస్ బి.ఆర్.గవాయి, జస్టిస్ సంజయ్ కరోల్ సభ్యులుగా ఉన్న ధర్మాసనం తెలిపింది. ఇలాంటి విషయాలకు స్పందిస్తూ పోతే మన పని మనం చేసుకోలేమని పేర్కొంది. ఈ రోజుల్లో ఇంటర్వ్యూలలో విమర్శలు చేయడం సాధారణ వ్యవహారంగా మారిందని చెప్పింది. కొన్ని విషయాలను పట్టించుకోనంత దళసరి చర్మాన్ని కలిగి ఉండడం నేటి అవసరంగా తెలిపింది. తనపై అస్సాం ప్రభుత్వం అనేక కేసులు నమోదు చేసిందని, అరెస్టు చేయకుండా రక్షణ కల్పించాలని కోరుతూ పశ్చిమ బెంగాల్‌కు చెందిన రాజకీయ వ్యాఖ్యాత గర్గా ఛటర్జీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు విచారణ సందర్భంగా ధర్మాసనం మంగళవారం పై వ్యాఖ్యలు చేసింది. 2022 సెప్టెంబరు 9న సుప్రీంకోర్టు రక్షణ కల్పిస్తూ ఉత్తర్వులిచ్చిన విషయాన్ని ధర్మాసనం అడిగిన ఓ ప్రశ్నకు పిటిషనర్ సమాధానంగా తెలిపారు. కేసులో తుది వాదనల కోసం విచారణ వాయిదా పడింది.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
01.01.2024

## జమ్మికుంటలో 13 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్ల రాజీనామా

జమ్మికుంట,(జనంసాక్షి):జమ్మికుంట పట్టణానికి చెందిన 13 మంది బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్లు ఈరోజు రాజినామా చేస్తున్నట్టు ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. రాజీనామా చేసిన కౌన్సిలర్లు పంపిన ప్రకటన లో మున్సిపల్ చైర్మెన్ తక్కలపల్లి రాణేశ్వరావు అవినీతి పాలన, విపరీతమైన నిధుల దుర్వినియోగం, ఒంటెద్దు పోకడలకు విసిగిపోయి ఇటీవల మెజారిటీ కాన్సిలర్ల ము అవిశ్వాస తీర్మానము ప్రవేశపెడితే చైర్మన్ మరియు హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, వారి బృందం కలిసి అక్రమంగా, దౌర్జన్యంగా మా క్యాంపు లోకి చొరబడి కొంతమంది సభ్యులను అపహరించి, మమ్ములను భయభ్రాంతులకు గురి చేయడం జరిగిందని తెలియజేశారు. కొన్ని కారణాల వలన అవిశ్వాసం వీగిపోయేలా వారు చేయడం జరిగిందన్నారు. హుజురాబాద్ శాసన సభ్యులు పాడికాశకరెడ్డి, చైర్మన్ రాజేశ్వరరావు ల అవినీతికి విసిగిపోయి బి.ఆర్.ఎస్ పార్టీకి ఈరోజు రాజనామా చేస్తున్నట్టు కౌన్సిల్ సభ్యులు తెలియజేశారు. ఈ రాజీనామాలలో పాల్గొన్న కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారేపల్లి బిక్షపతి, మేడిపల్లి రవీందర్, ఎలగందుల స్వరూప శ్రీహరి, పిట్టల శ్వేత రమేష్, పొనగంటి సారంగం, పొనగంటి రాము, బిట్ల కళావతి మోహన్, కుతాడు రాజయ్య, దేశిని రాధా సదానందం, గుల్లి పూలమ్మ మొగిలి, దిడ్డి రామ్మోహన్, రావికంటి రాజ్ కుమార్ లు ఉన్నారు.

## నంబర్ ప్లేట్లు లేని వాహనాలకు స్పెషల్ డ్రైవ్

నిర్వహించిన ఎస్సై మురళి

బిచ్కుంద జనవరి (జనంసాక్షి)

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రంలో గల అంబేద్కర్ చౌరస్తా వద్ద నంబర్ ప్లేట్లు లేని వాహనాలపైన బుధవారం నాడు ఎస్సై మురళి అధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా పలు మోటార్ సైకిల్ లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించి బండి యజమానులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని ఎస్సై మురళి పేర్కొన్నారు. వాహనదారులు తమ తమ వాహనాలకు సంబంధించిన ఆర్ సి లైసెన్స్, ఇన్సూరెన్స్ ఇతర ధ్రువపత్రాలను కలిగి ఉండాలని ఎస్సై మురళి తెలిపారు.

# సామాన్యులకు గంటలు.. పైరవీకారులకు క్షణాల్లో..

**వేములవాడలో రాజన్న దర్శనానికి భక్తుల నానా తంటాలు**

**అన్ని వసతులు కల్పించాలనే డిమాండ్లు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** పేదల కొంగు బంగారమైన ఏములాడ రాజన్నను పేద భక్తుడు దర్శించుకోవాలంటే గంటల తరబడి క్యూలైన్లో నిల్చోవలసిందే. పైరవీల ద్వారా వచ్చే భక్తులకు క్షణాల్లో స్వామివారి దర్శనం అవుతుంది. తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద శైవక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శించేందుకు నిత్యము వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఈనెల 26 నుండి నేటి వరకు ప్రతిరోజు సుమారు 50 నుండి 80 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. రాజన్న ఆలయానికి వచ్చిన ప్రతి భక్తుడు కోడే మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీ ఆ క్రమంలో సామాన్య భక్తుడు కోడే మొక్కు చెల్లించుకోవడనికి గంటల తరబడి క్యూలైన్లో నిల్చోవలసిందే. కోడె మొక్కు చెల్లించుకున్న భక్తుడి స్వామివారి దర్శనాని గంటకు పైగా క్యూలైన్లో ఉండాల్సిందే. కానీ పైరవీకారులతో వచ్చే భక్తులకు క్షణాల్లోనే కోడె మొక్కుబడి

టిక్కెట్లు, స్వామివారి దర్శనం చక చక జరిగిపోతుంటాయి. కోడే మొక్కులు చెల్లించుకునేందుకు ఆలయ అధికారులు ఏర్పాటు చేసిన క్యూలైన్లో కనీసం బాత్రూంలు సక్రమంగా లేకపోవడం, దుర్గంధ పూరితమైన వాసనతో గంటల తరబడి వారు నిల్చోనే ఉంటారు. ఉన్నత స్థాయి అధికారులు, వీఐపీలు వస్తున్న క్రమంలో ఆలయములో పరిమళమైన వాసన వస్తుంది. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న తరుణంలో భక్తులు ముందుగా రాజన్న దర్శించుకుని మేడారం వెళ్తుంటారు. ఈ క్రమంలో సంక్రాంతి పండుగ నుండి ప్రతినిత్యం వేలాదిమంది భక్తులు వస్తున్న వారికి సరిపడే సౌకర్యాలు కల్పించడంలో ఆలయ అధికారులు విఫలమయ్యారని భక్తులు వాపోతున్నారు. వేలాది మంది భక్తులు వస్తున్నప్పటికీ ఆలయ అధికారులు శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించడం లేదని ఆలయంతో పాటు పరిసర ప్రాంతాల్లో కూడా చెత్తా చెదారం పేరుకుపోతున్న పట్టించుకోవడం భక్తులు మొరపెట్టుకుంటున్నారు. మేడారం జాతర సందర్భంగా వస్తున్న భక్తులకు ఆలయ అధికారులు ఎలాంటి ముందస్తు ఏర్పాటు చేయకపోవడం మార్చి మాసంలో మహాశివరాత్రి జాతర ఉన్న క్రమంలో జనవరి మాసంలోనే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని వసతులు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

# ఉచిత ఐవిఎఫ్ క్యాంప్ ప్రారంభం

- **సంతానలేమి సమస్యకు చికిత్స ఉంది**
- **డా. బంగారి రజనీ ప్రియదర్శిని.**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 31 (జనంసాక్షి) :** బుధవారం రజనీ ఫెర్టిలిటీ సెంటర్ శ్రీలక్ష్మీ మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించు ఉచిత ఫెర్టిలిటీ వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. భారత దేశవ్యాప్తం ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలతో పాటు నేడు సంతానలేమి లేదా వంధ్యత్వ సమస్య జంటలకు వేధిస్తున్నదని నేడు మన దేశంలోని 14 శాతం జంటలు సంతానలేమి సమస్యతో బాధపడుతున్నారని, ఆధునిక జీవనశైలితో రానున్న రోజుల్లో ఈ సమస్య మరింత జటిలం అయ్యే ప్రమాదం ఉందని డా.బంగారి రజనీ ప్రియదర్శిని స్వామి అన్నారు. బుధవారంరెనే ఆసుపత్రి సమావేశ మందిరంలో నిర్వహించిన ఉచిత సంతానలేమి సమస్యలతో బాధపడుతున్న జంటలను ఎంపిక చేసే శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ... ఈ శిబిరంలో లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసిన 10 మందికి ఉచిత ఐవిఎఫ్ చికిత్సలు చేస్తామని, శిబిరంలో పాల్గొన్న ఇతర జంటలకు తక్కువ ఖర్చుతో ఐవిఎఫ్ ప్రక్రియను చేస్తామని తెలియజేశారు.

సంతానలేమి సమస్యతో బాధపడుతున్న జంటలు నేటి నుంచి 8 మార్చి 2024 వరకు డా. రజనిప్రియదర్శిని ని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెనే ఆసుపత్రి చైర్మన్ ప్రో.డా. బంగారి స్వామి మాట్లాడుతూ... తమ అమ్మ నాన్నల పేరున 10 మందికి ఉచిత కీళ్ల మార్పిడి ఆపరేషన్లు చేస్తున్నామని, అదే విధంగా ఉచిత ఐవిఎఫ్ చికిత్సను 10 మంది నిరుపేదలకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగర సీనియర్ వైద్యులు మాట్లాడుతూ... డా. బంగారు రజనీ స్వామి జంట ఆదర్శంగా నిలుస్తూ ప్రతి ఏట 20 మంది పేదలకు ఉచితంగా చికిత్సలు/ ఆపరేషన్లు అందించడం హర్షదాయకం అని అన్నారు. శరీరతత్వం, జీవనశైలి, పెళ్లి వయస్సు లాంటి అనేక కారణాలతో సంతానలేమి క్రమంగా పెరగడం గమనిస్తున్నామని, ఈ సంతానలేమి సంక్షోభంతో సమాజం ప్రతికూల ప్రభావాలను చూడనుందని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.బిఎన్ రావు, డా.రామ్ కిరణ్, టిఎస్ఎంసి సభ్యులు డా. బండారి రాజ్ కుమార్, సీనియర్ వైద్యులు డా. అలీం, డా.శేష శైలజ, డా.కొల్లూరి రాధ, డా.విజయలక్ష్మి, సీనియర్ న్యాయవాది అంబళ్ళ మాధవి, ఎస్ఆర్ఆర్ కళాశాల విశ్రాంత ప్రధానాచార్యులు డా.కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి, శాతవాహన యూనివర్సిటీ ఆచార్యులు డా.సరసిజ, పరిపాలనాధికారి అరవింద్ రావు, రెనే ఆసుపత్రి సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల వేతనాలు తొందరలోనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** మున్సిపల్ కార్మికుల వేతనాలు తొందరలోనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని,వచ్చే వేసవిలో కామారెడ్డి లో నీటి కొరత లేకుండా ఇప్పటి నుండి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, కామారెడ్డి సమగ్ర అభివృద్ధికి మున్సిపల్ చైర్మెన్, కౌన్సిలర్ లతో సమావేశమై భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని,కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అన్నారు.కామారెడ్డి మున్సిపల్ పారిశుధ్య కార్మికుల వేతనాలు ఇతర సమస్యల పరిష్కారం కోసం నిన్న కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించిన సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.సమావేశం అనంతరం కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మున్సిపల్ కార్మికులతో మాట్లాడి సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని అన్నారు. మీడియా తో మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల వేతనాలు తొందరలోనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలనీ అధికారులకు చెప్పానని, వచ్చే వేసవిలో కామారెడ్డి లో నీటి కొరత లేకుండా ఇప్పటి నుండి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలనీ,కామారెడ్డి సమగ్ర అభివృద్ధికి మున్సిపల్ చైర్మెన్, కౌన్సిలర్ లతో సమావేశమై భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేస్తామని అన్నారని. ప్రభుత్వ అధికారులు, మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్ లు, అందరూ కలిసి సమిష్టిగా కామారెడ్డి పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తాం అని అన్నారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దేవేందర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మున్సిపల్ పట్టణంలో సాధారణ సమావేశం

కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు

**కరీంనగర్ బ్యూరో , జనవరి 31 (జనంసాక్షి) :** బుధవారం రోజు కొత్తపెల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఈ సాధారణ సమావేశంలో 36 అంశాలు ప్రస్తావించగా వాటిలో రాబోవు వేసవికాలం దృష్టిలో ఉంచుకొని మంచి నీటికి ఎలాంటి ఆటంకం కలగకుండా దృష్టి సారించాలని కమిషనర్ ని ఆదేశించారు. పట్టణంలో దోమల నివారణకు తప్పకుండా ఫాగింగ్ చేయాలని, పలు వార్డులను అవసరమైన విద్యుత్ స్తంభాలను అత్యవసరంగా తెప్పించి పోల్స్ వేసి వాటికి స్ట్రీట్ లైఫ్ బిగించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఏర్పడి నాలుగు సంవత్సరాల పూర్తయిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు కౌన్సిలర్లకు , ఆప్షన్ సభ్యులకు కమిషనర్ కు మున్సిపల్ అధికారులకు సనిటేషన్ సిబ్బందికి, ప్రత్యేక అభినందన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్, కౌన్సిలర్లు వాసాల రమేష్ , జేరిపోతుల మొండయ్య, జేరిపోతుల అంజలి, మనుపాటి వేణుగోపాల్, గుణాల విజయ, ఎస్ కే నాజియా, స్వర్గం వజ్రా దేవి, గండు రాంబాబు, చింతల సత్యనారాయణ రెడ్డి, వేముల కవిత, కో ఆప్షన్ సభ్యులు కట్ల మమత, ఎండి ఫక్రుద్దీన్, శెట్టిపల్లి ప్రభాకర్, ఎస్ కె షహనాజ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

**– ఆర్బిఎస్కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్**

**మంథని, (జనంసాక్షి) :** ప్రతి ఒక్క విద్యార్థి తమ తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు హీమోగ్లోబిన్ రక్త పరీక్షలు, వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తహీనతతో బాధపడుతున్న విద్యార్థులు సంపూర్ణ ఆహారం తీసుకోవాలని ఆయన సూచించారు. వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ వైద్య శిబిరంలో విద్యార్థులకు హిమగ్లోబిన్ పరీక్షలు నిర్వహించగా నలుగురు రక్తహీనతతో ఉన్నట్లు గుర్తించారు. హిమోగ్లోబిన్ పెరుగుదలకు విద్యార్థులు ఆహార నియమ నిబంధనలు పాటించి మంచి ఆహారం తీసుకున్నట్లయితే వారికి హీమా గ్లోబిన్ పెరుగుతుందని, హిమాగ్లోబిన్ తగ్గడంతో అనారోగ్యం పాలవుతారని ఆయన విద్యార్థులకు సూచించారు హిమగ్రోవిన్ తక్కువగా ఉన్న విద్యార్థులకు ఐరన్ మాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె సురేష్ కుమార్, ఉపాధ్యాయులు జక్కీ రాజేందర్, చౌదారపు శ్రీనివాస్, బిరుదు మధుకర్, ఉమా మహేశ్వర్, శ్రీ లక్ష్మీ, శ్రీదేవి, పుష్పలత, ఫార్మసిస్ట్ శారద, ఏఎన్ఎం నిర్మల,ఆశ వర్కర్, ఇతర అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాకనే పూర్తిస్థాయి బడ్జెట్

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1వ తేదీన తాత్కాలిక బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి రంగం సిద్ధమైంది. బడ్జెట్‌కు ముందు రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టాల్సిన ఎకనామిక్ సర్వేను ఈసారి ఎన్నికల సంవత్సరం కావడంతో సభలో ప్రవేశపెట్టడం లేదు. బుధవారంనాడు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం చేయడంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభ మయ్యాయి. తాత్కాలిక బడ్జెట్లో ప్రధానంగా మహిళా రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద ఇచ్చే నగదు సాయాన్ని కేంద్రం రెట్టింపు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. బడ్జెట్ సమావేశాల అనంతరం ఏ క్షణమైనా లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించే వీలుంది.బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అవుతున్న క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్ ముందు మీడియాతో మాట్లాడారు. పద్దు ఎలా ఉండబోతోందో వెల్లడించారు. భారత్ రోజురోజుకీ అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోందని, ఈ మధ్యంతర బడ్జెట్ అందుకు తగ్గట్టుగానే ఉంటుందని తెలిపారు. ప్రజల ఆశీర్వాదాలతో ఈ ప్రయాణం ఇలాగే కొనసాగుతుందని స్పష్టం చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక పూర్తి స్థాయిబడ్జెట్‌ని ప్రవేశపెట్టే సంప్రదాయాన్నీ తాము అనుసరిస్తామని వివరించారు. 'కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక పూర్తి స్థాయి బడ్జెట్‌ని ప్రవేశపెడతారు. మేమూ అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాం. దేశానికి కొత్త దిశానిర్దేశర చేసే విధంగా ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఈ పద్దుని తయారు చేశారు. రోజురోజుకీ భారత్ అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోందని బలంగా విశ్వసిస్తున్నాను. సమ్మిళిత అభివృద్ధి కనిపిస్తోంది. ప్రజల ఆశీర్వాదాలతో ఇది కచ్చితంగా కొనసాగుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇదే సమయంలో నారీశక్తి గురించి ప్రస్తావించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో సమావేశాలు ప్రారంభం కావడం..నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రవేశపెట్టడం నారీశక్తికి గొప్ప ఉదాహరణ అని అన్నారు. 'తొలిసారి కొత్త పార్లమెంట్ బిల్డింగ్‌లో బ్జడెట్ సమావేశాలు జరుగుతున్నాయి. నారీశక్తికి ఈ సమావేశాలు అద్దం పట్టనున్నాయి. జనవరి 26వ తేదీన రిపబ్లిక్ డే పరేడ్‌లోనే ఇది కనిపించింది. నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా బ్జడెట్ ప్రవేశపెట్టడం నారీశక్తికి మరో సాక్ష్యమని అన్నారు. గత పార్లమెంట్ సమావేశాల్లో సభలో గందరగోళం సృష్టించిన ఎంపీలు ఓసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని సున్నితంగా హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని ముక్కలు చేయాలని చూస్తున్నారని మండి పడ్డారు. 'గత పార్లమెంట్ సమావేశాల్లో కొందరు ప్రతిపక్ష ఎంపీలు సభలో గందరగోళం సృష్టించారు.ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ 2024కు సంబంధించిన మధ్యంతర బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. ముందుగా ఉదయం 9 గంటలకు కేంద్ర ఆర్థిక శాఖ కార్యాలయానికి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేరుకుంటారు. అక్కడి నుంచి అధికారులతో కలిసి రాష్ట్రపతి భవన్‌కు వెళ్లనున్నారు. ఆ తర్వాత ఉదయం 9.30 గంటలకు రాష్ట్రపతిని కలిసి బ్జడెట్ సమర్పణకు అనుమతి తీసుకుంటారు. అనంతరం ఉదయం 10 గంటలకు పార్లమెంటుకు నిర్మలా సీతారామన్ ముఖ్య అధికారులు చేరుకుంటారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్థోపెడిక్ వైద్యుల 9వ రాష్ట్ర సదస్సు టోసకాన్

**కరీంనగర్ బ్యూరో,జనవరి 31 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఆర్థోపెడిక్ వైద్యుల 9వ రాష్ట్ర సదస్సు టోసకాన్ మొట్ట మొదటి సారిగా మన కరీంనగర్ లో కరీంనగర్ ఆర్థోపెడిక్ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో 2024 ఫిబ్రవరి 1వ తేదీ నుండి 4 వ తేదీ వరకు స్థానిక వి కన్వెన్షన్ సెంటర్ బొమ్మకల్ లో జరుగుతుందని తెలిపి ఈ సదస్సులో టోసకాన్ 2024 పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సదస్సు ఆర్థోపెడిక్ విద్యార్థులకు, ఆర్థోపెడిక్ వైద్యులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ శిబిరం లో నేటి ఆర్థోపెడిక్ వైద్యవిధానం లో ఆధునిక పద్ధతుల ఆవిష్కరణలు, నూతన వైద్య విధానాలను వివరించడం జరుగుతుందని ఈ సదస్సును విజయవంతం చేయాలని కోరారు. పత్రిక విలేకరుల సమావేశంలో కరీంనగర్ ఆర్తో పెడిక్ సర్జన్స్ అసోసియేషన్ అధ్యక్షులు టోసకాన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రోపెసర్ . డా. బంగారి స్వామి, టోసకాన్ ఆర్గనైజింగ్ చైర్మన్ ప్రో.డా.మోతీలాల్, కొ – చైర్మన్ డా.నర్సింహులు,

కొ– ఆర్గనైజింగ్ సెక్రెటరీ డా. వంశిధర్ రెడ్డి, కోశాధికారి డా. వేముల చంద్రశేఖర్, సైంటిఫిక్ కమిటీ చైర్మన్ డా. వెంకటరెడ్డి, కొ – చైర్మన్ డా.పవన్ శర్మ, సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యులు డా. వి.రాం రెడ్డి, డా.శివ కుమార్, డా.చొక్కారపు రాము, డా.వంశీ చాట్ల, డా.వేణు, డా.కృష్ణ కుంకుమల్ల డా.అభిలాష్ , డా.కీర్తన పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన సాలూర సహకార సంఘం చైర్మన్

ఎంపీటీసీ, సహకార సంఘం డైరెక్టర్లు

**బోధన్(జనంసాక్షి):** సాలూర సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్ధన్ బుధవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రెంజల్ పర్యటనలో ఉన్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో సాలూర సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్ధన్ తో సొసైటీ డైరెక్టర్లు కన్నె రమేష్, లింబయ్య, గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ డిస్కో సాయిలు, రైతు సమితి అధ్యక్షుడు కన్నె సాయిలు, మైనార్టీ ప్రెసిడెంట్ జాఫర్, హైమద్, సాలూర ఎంపిటిసి కండెల సవిత తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్, సాలూర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందర్న రవి, కాంగ్రెస్ నాయకులు అల్లె రమేష్ ఖాజాపూర్ అశోక్, కండెల సంజీవ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమే

బోధన్ డిపో మేనేజర్ శ్రీనివాస్

బోధన్, జనవరి 31 ( జనంసాక్షి ) : ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమేనని బోధన్ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ స్పష్టం చేశారు. బుధవారం బోధన్ ఆర్టీసీ డిపోలో ఏడీసీగా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ జలాల్ పదవీ విరమణ సన్మాన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ డిపో మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమైనప్పటికీ తమ విధులలో ప్రజలకు అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. మరి ముఖ్యంగా ఆర్టీసీ ప్రజలతో మమేకమయిన సంస్థ అని ఈ సంస్థలో విధులు నిర్వహించే ప్రతీ ఉద్యోగి ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సి ఉందన్నారు. అయితే పదవీ విరమణ అనంతరం తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ మెరుగైన జీవితాన్ని ఆస్వాదించాలని డిపో మేనేజర్ శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ హరిప్రసాద్ గౌడ్, సీఐ జానబాయి, ఎస్టీఐ లక్ష్మణ్, డీసీ రావ్, టీఐ 2 సృజన, ఆయిల్ డీసీ గిరి, ఏడీసీలు బిఎ రాణి, సాయిలు, లక్ష్మణ్, మధుకర్, సుధాకర్, శంకర్, డీఎ కుమార్, వీఎస్ రెడ్డి, దయానంద్, సుదర్శన్, అలీముద్దీన్, కెవిఎస్ ప్రసాద్, రహమాన్, అర్పీ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు రాజ్‌ఠాకూర్ శంకుస్థాపన

**గోదావరిఖని, జనవరి 31, (జనంసాక్షి) :** రామగుండం నగరపాలక సంస్థ పరిధి సప్తగిరికాలనీలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ బుధవారం శంకుస్థాపన చేశారు.రూ.45లక్షలతో సప్తగిరికాలనీ స్లాప్ కల్వర్ట్ సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల అమలుతో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని రాజ్‌ఠాగూర్ అన్నారు. కార్పొరేషన్ అభివృద్ధి పనులను పకడ్బందీగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, కార్పొరేటర్ కాల్వ శ్రీను–స్వరూప, తాజ్, గౌస్ స్కూలు ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పదవీవిరమణ ఉద్యోగులను సన్మానించిన జీఎం

**గోదావరిఖని, జనవరి 31, (జనంసాక్షి) :** సింగరేణి రామగుండం ఏరియా–1 జీఎం కార్యాలయంలో పనిచేసి పదవీవిరమణ పొందుతున్న జీఎం (సేఫ్టీ) ఆర్‌జీ రీజియన్ సాద నాల సాంబయ్య, ఏజీఎం (సివిల్) క్వాలిటీ పి.ప్రసాద్‌రావు, పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో జనరల్ మజ్దూర్ వేముల మల్లీశ్వరిని జీఎం కార్యాల యంలో జీఎం చింతల శ్రీనివాస్ చేతులమీదుగా పూలమాలలు,శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ క్రమశిక్షణ, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారని, పదవీవిరమణ అనేది అనివార్యమని, ప్రతి ఒక్కరూ పదవీవిరమణ పొందుతారన్నారు.వారి శేష జీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో ఉండాలని కోరారు.అనంతరం వివిధ డిపార్ట్‌మెంట్ల అధికారులు కుటుంబ సభ్యులు వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిఎం (క్వాలిటి) కే.వి.రావు, ఏజీఎం (పర్సనల్) లక్ష్మినారాయణ, సీనియర్ పిఒ బంగారు సారంగాపాణి, ఎఐటియుసి ప్రతినిధి రాజు, సిఏంఒఏఐ ట్రేజరర్ క్రాంతికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆర్‌జీ-1 మల్టి డిపార్ట్‌మెంట్ సమీక్ష సమావేశం

**గోదావరిఖని, జనవరి 31, (జనంసాక్షి) :** సింగరేణి ఆర్‌జీ–1 ఏరియాలోని అన్ని విభాగాల శాఖాధికారులు, యూనియన్ ప్రతినిధులతో మల్టి డిపార్ట్మెంట్ సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు.సమావేశానికి ఆర్‌జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ హాజరయ్యారు.సమావేశానికి జీఎం కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో అన్ని విభాగాల అధికారులు, గుర్తింపు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఆర్‌జీ–1లో సంస్థ పురోభివృద్ధికి సాధించవలసిన అంశాల గురించి వివరించారు.సంస్థ, మన గని, మన భాధ్యతలను వివరించే మల్టి డిపార్ట్మెంట్ సమావేశం నిర్వహించడం ద్వారా తమ వంతుగా ప్రతి ఒక్కరు వివిధ సలహాలు ఇవ్వడం జరిగుతుందని తెలిపారు. ఎఐటియుసి గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ నాయకులు రంగు శ్రీనివాస్, అన్ని గనుల పిట్ సెక్రెటరీలు, అధికారులు, ఏరియా ఇ

ఆట

## నిలకడగా మయాంక్ అగర్వాల్ ఆరోగ్యం

టీమిండియా క్రికెటర్, కర్ణాటక కెప్టెన్ మయాంక్ అగర్వాల్ తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. మంగళవారం మధ్యాహ్నం విమానంలో తన ముందు ఉన్న ద్రవ పదార్థాన్ని మంచి నీళ్లు అనుకుని తాగడంతో.. నోటి, గొంతులో మంటతో ఇబ్బందిపడ్డాడు.

దీంతో అతడిని హుటాహుటిన అగర్తలలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. మయాంక్‌కు ఎలాంటి ప్రమాదం లేదని, ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. మయాంక్ నేడు ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ అవుతారని తెలుస్తోంది. మయాంక్ అగర్వాల్ జనవరి 26-29 మధ్య అగర్తలలో త్రిపురతో జరిగిన మ్యాచ్‌లో ఆడాడు. ఆ మ్యాచ్ రెండు ఇన్నింగ్స్‌లలో మయాంక్ 51, 17 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో కర్ణాటక 29 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ తర్వాత మయాంక్ ఢిల్లీకి విమానంలో బయలుదేరాడు. సీటు ముందున్న పౌచ్‌లోని బాటిల్‌లో ఉన్న ద్రవాన్ని మంచి నీళ్లుగా భావించి తాగాడు. కొద్దిసేపటికే అతడు తీవ్ర అస్వస్థకు గురయ్యాడు. గొంతు వాపు, బొబ్బలతో ఇబ్బంది పడ్డాడు. మెడికల్ ఎమర్జెన్సీతో విమానం వెనక్కి రాగా.. హుటాహుటిన అతడిని అగర్తలలో ఆస్పత్రిలో చేర్చారు. చికిత్స అనంతరం అతడు కోలుకున్నాడు. రంజీ ట్రోఫీలో భాగంగా మయాంక్ అగర్వాల్ సారథ్యంలోని కర్ణాటక జట్టు ఫిబ్రవరి 2వ తేదీన తన తదుపరి మ్యాచ్ ఆడాల్సి ఉంది. సూరత్‌లో రైల్వేస్‌తో ఈ మ్యాచ్ జరగనుంది. మయాంక్ ఈ మ్యాచ్‌లో ఆడగలడా? లేదా? అనేది ఇంకా స్పష్టంగా తెలియలేదు. మయాంక్ గత కొంతకాలంగా భారత జట్టులో ఆడలేదు. 5 ఫిబ్రవరి 2020న హామిల్టన్ వన్డేలో న్యూజిలాండ్‌పై చివరి మ్యాచ్ ఆడాడు. ఇప్పటివరకు భారత జట్టు తరఫున 21 టెస్టులు, 5 వన్డేలు ఆడాడు.




# విశాఖలో ఇండియా ప్రాక్టీస్ షురూ

శాఖ వేదికగా ఫిబ్రవరి 2నుంచి భారత్ ఇంగ్లాడ్ మధ్య రెండో టెస్ట్ మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో వైజాగ్ కు ఇరుజట్ల క్రికెటర్లు చేరుకున్నారు. వారికి విమానాశ్రయంలో అభిమానుల నుంచి ఘన స్వాగతం లభించింది. క్రికెటర్లను నేరుగా చూసే అవకాశం ఉండడంతో అభిమానులు పెద్ద సంఖ్యలో విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. తమ అభిమాన క్రికెటర్ల ను చూసి సంబరపడి పోయారు. ప్రత్యేక బస్‌లలో బీచ్ రోడ్‌లోని నోవా హోటల్‌కు వెళ్ళిన క్రికెటర్లకు ఘన స్వాగతం లభించింది. హోటల్‌తో పాటు క్రికెటర్ల వెంట ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టింది విశాఖ నగర పోలీస్ కమిషనరేట్. ఇంగ్లాండ్ తో రెండో టెస్టు నేపథ్యంలో పీఎం పాలెంలోని బి గ్రౌండ్ లో బుధవారం ఉదయం 9.30 గంటలకు ఇంగ్లాండ్, మధ్యాహ్నం 1.30 గం. టీమిండియా జట్లు ప్రాక్టీస్ చేయనున్నారు. అదేవిధంగా గురువారం ఉదయం 9.30 గంటలకు టీమిండియా, మధ్యాహ్నం 1.30 గం. ఇంగ్లాండ్ జట్లు ప్రాక్టీస్ చేయనున్నాయి. ఇండియా ఇంగ్లాండ్ రెండో టెస్ట్ మ్యాచ్‌ను వీక్షించేందుకు రోజుకు 2 వేల మంది చొప్పున 5 రోజులకు 10 వేల మంది విద్యార్థులకు ఉచిత ఎంట్రీ ఇవ్వనుంది ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్. ఈ నేపథ్యంలో వారి ఐడీ కార్డులను పరిశీలించి స్టేడియంలోకి పంపాలన్నారు. అదేవిధంగా రోజుకు 2,850 మంది చొప్పున 5 రోజులకు 14,250 మంది రాష్ట్రంలో ఉన్న క్లబ్ క్రీడా కారులకు ఉచిత ఎంట్రీ ఇవ్వనున్నట్లు ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి తెలిపారు.

### మిగిలిన మూడు టెస్టులకూ విరాట్ కోహ్లీ దూరం

ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లోని తొలి రెండు టెస్ట్‌లకు టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ దూరమయిన విషయం తెలిసిందే. వ్యక్తిగత కారణాల కారణంగా విరాట్ తప్పుకున్నాడని, మిగిలిన మూడు టెస్టులకు అతడు అందుబాటులో ఉంటాడని బీసీసీఐ తెలిపింది. అయితే విరాట్ ఇంగ్లండ్‌తో జరిగే చివరి మూడు మ్యాచ్‌లకు కూడా అందుబాటులో ఉండడని సమాచారం తెలుస్తోంది. చివరి మూడు టెస్ట్‌లకు నేడు భారత జట్టును బీసీసీఐ ప్రకటించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో విరాట్ ఎంట్రీపై ఆసక్తి నెలకొంది. విరాట్ కోహ్లీ తల్లి సరోజ్ కోహ్లీ అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారని, ఆమెను దగ్గరుండి చూసుకునేందుకే కింగ్ మిగతా టెస్ట్‌లకు కూడా దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. తొలి రెండు టెస్ట్‌ల నుంచి కోహ్లీ తప్పుకోవడానికి కారణం అనుష్క శర్మ ప్రెగ్నెన్సీనే అని అందరూ ముందుగా అనుకున్నా.. తల్లి అనారోగ్యం అని తాజాగా తెలుస్తోంది. చివరి మూడు టెస్ట్‌లకు బుధవారం జట్టును ప్రకటించాల్సి ఉన్నా.. విరాట్ నుంచి ఇప్పటివర?కు ఎలాంటి సమాచారం లేదని ఓ బీసీసీఐ ప్రతినిధి మీడియాకు చెప్పారు.

### జడేజా ప్లేస్ కోసం ముగ్గురి మధ్య పోటీ

విశాఖ వేదికగా ఫిబ్రవరి 2నుంచి భారత్ ఇంగ్లాడ్ మధ్య రెండో టెస్ట్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌కు ముందు టీమిండియా భారీ షాక్ తగిలింది. జట్టు నుంచి జడేజా, కేఎల్ రాహుల్ దూరమయ్యారు. అయితే, ఇక్కడ రవీంద్ర జడేజా స్థానంలో ముగ్గురు ఆటగాళ్ల మధ్య ప్రత్యక్ష పోటీ నెలకొంది. ఈ ముగ్గురు కూడా స్పిన్నర్లే కావడం విశేషం. దీంతో ఆ అవకాశం ఎవరికి దక్కుతుందనేది ఇప్పుడు ఆసక్తిగా మారింది. ఇంగ్లండ్‌తో రెండో టెస్టు మ్యాచ్‌కు టీమిండియా సిద్ధమైంది. విశాఖపట్నం వేదికగా జరిగే ఈ మ్యాచ్‌కు భారత స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా దూరమయ్యాడు. అతను మొదటి టెస్ట్ మ్యాచ్ సందర్భంగా స్నాయువు గాయంతో బాధపడ్డాడు. ఇప్పుడు తదుపరి చికిత్స కోసం %చీజూ%కి వెళ్లాడు. అందుకే జడేజా స్థానంలో రెండో టెస్టు మ్యాచ్‌లో ఎవరు ఆడతారనే విషయంపై ఆసక్తి నెలకొంది. అయితే, ఇక్కడ రవీంద్ర జడేజా స్థానంలో ముగ్గురు ఆటగాళ్ల మధ్య ప్రత్యక్ష పోటీ నెలకొంది. ఈ ముగ్గురు కూడా స్పిన్నర్లే కావడం విశేషం. దీంతో ఆ అవకాశం ఎవరికి దక్కుతుందనేది ఇప్పుడు ఆసక్తిగా మారింది.

## టీమిండియాకు ఇంగ్లండ్ ఓపెన్ వార్నింగ్

తొలి టెస్టులో దాదాపుగా ఓడిపోయే గేమ్‌ను గెలిచిన బ్రిటీష్ జట్టు.. రెండో టెస్టుకు ముందు భారత జట్టుకు ఓపెన్ వార్నింగ్ విసిరింది. వాస్తవానికి ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఫిబ్రవరి 2 నుంచి విశాఖపట్నంలో భారత్-ఇంగ్లండ్ మధ్య రెండో మ్యాచ్ జరగనుంది. ఇక్కడి పిచ్ హైదరాబాద్ కంటే ఎక్కువ మలుపులు చూడగలదని అభిప్రాయపడ్డారు. దీనిపై ఇంగ్లండ్ టీమ్ కోచ్ బ్రెండన్ మెకల్లమ్ కీలక ప్రకటన చేశాడు. ఇంగ్లండ్ కోచ్ బ్రెండన్ మెకల్లమ్ ఇప్పుడు రెండో టెస్టు మ్యాచ్ పిచ్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు. విశాఖపట్నంలోని మైదానం సాధారణంగా భారీ స్కోర్‌లకు ప్రసిద్ధి చెందింది. అయితే, గత కొంతకాలంగా ఇక్కడ కూడా స్పిన్నర్ల ఆధిపత్యం ఉంది. పరిస్థితులు పూర్తిగా స్పిన్నర్లకు అనుకూలిస్తే, బౌలింగ్ విభాగంలో స్పిన్నర్లందరితో కలిసి వెళ్లేందుకు తమ జట్టు వెనుకంజ వేయదని మెకల్లమ్ చెప్పుకొచ్చాడు. ఇటువంటి పరిస్థితిలో, షోయబ్ బషీర్ రెండవ టెస్ట్ మ్యాచ్‌లో అరంగేట్రం చేసే అవకాశం పొందవచ్చు. మెకల్లమ్ ఈ ప్రకటనతో ఇంగ్లండ్ జట్టు ఎటువంటి ఫాస్ట్ బౌలర్ లేకుండానే రెండవ టెస్ట్‌లో ప్రవేశించగలదని భావించవచ్చు. అంతకుముందు హైదరాబాద్‌లో జరిగిన తొలి టెస్టులో ఒక్క ఫాస్ట్ బౌలర్‌తో బ్రిటీష్ జట్టు అడుగుపెట్టింది. ఇంగ్లండ్ టెస్ట్ టీమ్ కోచ్ బ్రెండన్ మెకల్లమ్ మాట్లాడుతూ, "మొదటి టెస్టులో చూసినట్లుగా సిరీస్ పురోగతిలో వికెట్లు తిరుగుతూ ఉంటే, అప్పుడు మేం స్పిన్నర్లందరితో ఆడటానికి వెనుకాడం. బషీర్ అబుదాబిలో మాతో ఉంటాడు. నేను శిబిరంలో ఉన్నాను. అతను తన నైపుణ్యాలతో మమ్మల్ని ఆకట్టుకున్నాడు. అతను సులభంగా సమూహంలో భాగమయ్యాడు. అతని చిన్న వయస్సు, తక్కువ ఫస్ట్-క్లాస్ అనుభవం ఉన్నప్పటికీ, అతనిలో ఉత్సాహానికి ఎలాంటి లోటు లేని ఆటగాడు" అంటూ తెలిపాడు. కెప్టెన్ బెన్ స్టోక్స్ అనుభవం లేని బౌలర్లను అద్భుతంగా ఉపయోగించాడని మెకల్లమ్ ప్రశంసించాడు. టామ్ హార్ట్లీని తొలి ఇన్నింగ్స్‌లో భారత బ్యాట్స్‌మెన్స్ స్వేచ్ఛగా ఆడి, పరుగులు సాధించారు. అయితే అతను రెండో ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లు పడగొట్టి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. మెకల్లమ్ మాట్లాడుతూ, అతనికి ఫస్ట్ క్లాస్ అనుభవం అంతగా లేదని, బహుశా అతను ఎంపిక పరంగా కొంచెం బలహీనంగా ఉన్నాడని చెప్పాడు. కానీ, ఊహించని షాక్ ఇచ్చాడని తెలిపాడు. "కెప్టెన్ వాళ్లను అద్భుతంగా ఉపయోగించుకున్నాడు. అతను స్పష్టంగా మాకు టెస్ట్ మ్యాచ్ గెలిచి చూపించాడు. ఇది అద్భుతమైన కెప్టెన్సీకి ఒక ఉదాహరణ. ఇది హార్ట్లీకి మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరికీ పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామనే సందేశం ఇస్తున్నాం. మైదానంలో స్వేచ్ఛగా ఆడండి" అంటూ కోచ్ ప్రకటించాడు.

### శ్రీవారిని దర్శించుకున్న ధనుష్

కలియుగ దైవం తిరుమల శ్రీవారిని ప్రముఖ కోలీవుడ్ నటుడు ధనుష్ దర్శించుకున్నారు. వీఐపీ నైవేద్య విరామ సమయంలో ధనుష్ స్వామివారి సేవలో పాల్గొన్నారు. టీటీడీ ఆలయ అధికారులు ధనుష్‌కు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఇక ధనుష్ నటించిన తాజా చిత్రం కెప్టెన్ మిల్లర్. ఈ సినిమా సంక్రాంతి కానుకగా తమిళంలో విడుదలై మంచి విజయం అందుకుంది. ఇక తెలుగులో రిపబ్లిక్ డే కానుకగా ఈ సినిమా విడుదల కాగా ఇక్కడ కూడా పాజిటివ్ టాక్‌తో మంచి వసూళ్లు రాబడుతుంది.

### ఇళయరాజాకు మోహన్‌బాబు పరామర్శ

ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా కుమార్తె, గాయని భవతరణి (47) ఇటీవల కన్నుమూసిన విషయం తెలిసిందే. భవతరణి మృతి పట్ల సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులు, ఇళయరాజా అభిమానులు ఆమెకు సంతాపం ప్రకటించారు. ఇక కూతురు పోయిందన్న బాధలో ఉన్న ఇళయరాజాను సినీ ప్రముఖులు కలిసి ఓదార్చుతున్నారు. తాజాగా టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబు కూడా సతీసమేతంగా వెళ్లి ఇళయరాజాను పరామర్శించి ధైర్యం చెప్పారు. భవతారణి ఇక లేదు అనే వార్త వినగానే నా హృదయం ముక్కలైంది. కుమార్తె మరణంతో విషాదంలో మునిగిపోయిన ఇళయరాజాకు అతని కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఈ విషాద పరిస్థితులను తట్టుకునే శక్తిని ఇళయరాజాకు అతని కుటుంబానికి ఆ భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను అంటూ మోహన్ బాబు రాసుకోచ్చాడు.

### గేమ్‌ఛేంజర్ విడుదలపై అస్పష్టత

రామ్ చరణ్ ప్రధాన పాత్రలో ప్రముఖ దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'గేమ్ ఛేంజర్'సినిమాపై అభిమానులలో భారీగా అంచనాలు నెలకొన్నాయి. ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఎప్పుడో మొదలైనా, రిలీజ్ విషయంలో ఇంకా ఓ క్లారిటీ రావడం లేదు. ఈ మూవీ ఎప్పుడెప్పుడు విడుదల అవుతుందా? అని మెగా అభిమానులతో పాటు సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, వారి ఆశలు ఇప్పట్లో నెరవేరేలా కనిపించడం లేదు. కొద్ది వారాల క్రితం 'సలార్' సినిమా చూసేందుకు వచ్చిన నిర్మాత దిల్ రాజు 'గేమ్ ఛేంజర్' రిలీజ్ డేట్ లాక్ చేసినట్లు వెల్లడించారు.

## రొమాంటిక్ కామెడీ సీరిస్‌గా మిస్ పర్ఫెక్ట్

బిగ్ బాస్ ఫేమ్ అభిజీత్ నటించిన వెబ్ సిరీస్ 'మిస్ పర్ఫెక్ట్' వెబ్ సిరీస్ లో లావణ్య త్రిపాఠీ హీరోయిన్ గా నటించింది. అభిజ్ఞ ఉతలూరు మరో కీ రోల్ చేసింది. 'మిస్ పర్ఫెక్ట్' వెబ్ సిరీస్ ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై సుప్రియ యార్లగడ్డ నిర్మించారు. విశ్వక్ ఖండేరావ్ దర్శకత్వం వహించారు. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో 'మిస్ పర్ఫెక్ట్' స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. 'మిస్ పర్ఫెక్ట్' వెబ్ సిరీస్ లో నేను రోహిత్ అనే క్యారెక్టర్‌లో అభిజిత్ నటిస్తున్నాడు. చాలా లేజీ పర్సన్ గా కనిపిస్తా. జీవితంలో ఎలాంటి లక్ష్యమంటూ ఉండదు. ఏదో డబ్బు కోసం ఉద్యోగం చేస్తుంటాడు గానీ అదీ సీరియస్ గా తీసుకోడు. రోహిత్ కు ఇష్టమైన విషయం ఒక్కటే వంట చేయడం. అది మాత్రం శ్రద్ధగా చేస్తుంటాడు. నా రియల్ లైఫ్ లో రోహిత్ లాంటి క్యారెక్టర్స్ ను చాలామందిని చూశాను. నా ఫ్రెండ్స్ కూడా అలాంటి వాళ్లు ఉన్నారు. ఉద్యోగంలో ఇష్టంతో ఉండలేక, బయటకు వచ్చి బిజినెస్ తో రిస్క్ చేయలేక ఆ సంఘర్షణలో ఉండిపోతారు. ఎవరైనా ఉద్యోగం కాదని వేరే పనిచేయాలనుకుంటే అది 30-35 ఇయర్స్ లోనే చేయాలి. 40 దాటిన తర్వాత మీరు రిస్క్ చేయాలన్నా చేయలేరు. అప్పుడు ఇంకా బాధ్యతలు పెరిగిపోతాయి. 'మిస్ పర్ఫెక్ట్' అనేది రొమాంటిక్ కామెడీ సిరీస్. ఏదైనా కథ విన్నప్పుడు నేను చేయగలనా, నాకు సెట్ అవుతుందా అనేది ఆలోచిస్తా. మనకు నచ్చనివి చేసి రిలీజ్ చేయడం ఈజీ. కానీ ఆడియెన్స్ కు నచ్చదు. వాళ్లు ఏదో చేసేస్తే చూసే ట్రెండ్ ఇప్పుడు లేదు. మనకు సెట్ అయ్యే మూవీ, క్యారెక్టర్ చేస్తేనే ఆదరిస్తున్నారు. బయటి వాళ్లకు నేను బాగా సెలెక్టివ్ అనుకున్నా సరే వచ్చిన అవకాశాలన్నీ ఒప్పుకోవడం లేదు. ఫిలింమేకర్స్ గా, యాక్టర్స్ గా మేము ముందు ఆ కథను పూర్తిగా నమ్మాలి. కన్విక్షన్ తో రూపొందించాలి. బ్యాడ్ కంటెంట్ ను ఆడియెన్స్ ఇష్టపడే పరిస్థితి ఇప్పుడు ఏమాత్రం లేదు. ఈ వెబ్ సిరీస్ మంచి రోమ్ కామ్, అయితే ఇందులో ఫన్ ఎలిమెంట్స్ ఉంటాయి. ఒక అపార్ట్ మెంట్ లో కొన్ని క్యారెక్టర్స్ మధ్య జరుగుతుంది. క్యారెక్టర్స్ మధ్య నవ్వించే డైలాగ్స్ ఉంటాయి. ప్లెజంట్ గా ఎంటర్ టైనింగ్ గా ఎపిసోడ్స్ వెళ్తుంటాయి. లావణ్య త్రిపాఠీ నటన అంటే నాకు ఇష్టం. తను మంచి కోస్టార్. ఆమెతో కలిసి వర్క్ చేయడం హ్యాపీగా ఉండేది. మా మధ్య చాలా ఫన్నీ సీన్స్ ఉంటాయి. ఈ సీన్స్ చేసే క్రమంలో మేము మంచి ఫ్రెండ్స్ అయ్యాం. నేను, తను దాదాపు ఒకే టైమ్ లో కెరీర్ స్టార్ట్ చేశాం. అయితే లావణ్య నాకంటే ఎక్కువ సినిమాల్లో నటించింది. నేను ఈ సిరీస్ చేయడం మా ఇంట్లో వాళ్లకు కూడా హ్యాపీనెస్ ఇచ్చింది. లావణ్య యాక్టింగ్ ను మా ఫ్యామిలీ మెంబర్స్ కూడా ఇష్టపడతారని అన్నాడు.

జనంసాక్షి సినిమా

## జైహనుమాన్‌పై అప్పుడే అంచనాలు

రాముడిగా మహేశ్..హనుమగా చిరు నెట్టింట వైరల్ అవుతున్న టాక్ సంక్రాంతి పర్వదినాన గుంటూరుకారం,నా సామిరంగ,సైంధవ్ వంటి మూడు పెద్ద చిత్రాలతో పోటీ పడుతూ థియేటర్లలోకి వచ్చిన హనుమాన్ ప్రపంచవ్యాప్తంగా ఎంతటి సంచలనం సృష్టించిందో, ఇంకా సృష్టిస్తుందో అందరికీ తెలిసిందే. చిన్న చిత్రంగా వచ్చిన హనుమాన్ సినిమా అంచనాలకు మించి బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలవడంతో దీనికి సీక్వెల్‌గా రానున్న జై హనుమాన్ పై ఓ రేంజ్ లో అంచనాలు పెరిగాయి. ఈ క్రమంలో ఈ సినిమాపై రోజుకో రకమైన వార్తలు వస్తు సినిమాపై వీపరీతమైన క్యూరియాసిటీని పెంచుతున్నాయి. ముఖ్యంగా 'రాముడికి హనుమంతుడిచ్చిన మాట ఏమిటి?' అన్న ఆసక్తికర సాయింట్ తో 'జై హనుమాన్'పై ఆసక్తి పెంచేసిన ప్రశాంత్ వర్మ.. ఆ సినిమాకు సంబంధించి ఒక్కొ అంశం ఓ రేంజ్‌లో ప్లాన్ చేస్తూ అంచనాలు ఆకాశానికి పెంచేస్తున్నారు. దీంతో జై హనుమాన్ సినిమాలో హనుమంతుడిగా, శ్రీరాముడిగా ఎవరెవరు నటిస్తారో అంటూ, ఫలానా వారు నటిస్తున్నారంటూ సోషల్ మీడియాలో వార్తలు విపరీతంగా చక్కర్లు కొడుతున్నాయి. బాలీవుడ్ నటులు ఈ పాత్రల్లో నటిస్తున్నారంటూ కూడా నెట్టింట వార్తలు వైరల్ అవుతున్నాయి. ఓ పెద్ద స్టార్ హీరోనే జై హనుమాన్ చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తారని చెబుతూ వస్తున్న ప్రశాంత్ వర్మ.. తాజాగా ఓ మీడియా ఇంటర్వ్యూలో తన మనసులోని మాటను బయటపెట్టగా అది సోషల్ మీడియాను షేక్ చేస్తున్నది. ప్రశాంత్ వర్మ ఓ మీడియాతో మాట్లాడుతూ రాముడిగా మహేశ్ బాబు, ఆంజనేయుడిగా చిరంజీవిని నటింపజేయాలని ఉందంటూ చెప్పడంతో ఇప్పుడు ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో బాగా వైరల్ అవుతోంది. మనుమాన్ చిత్రాన్ని మించి ఈ జై హనుమాన్ ఉంటుందని ఈ సినిమా స్కేల్ పెద్దది కావడంతో చెప్పాల్సిన విషయాలు చాలానే ఉన్నాయని అందుకే చూడగానే భక్తి భావం కలిగించే సామర్థ్యం ఉన్న ఆగ్ర నటుడి కోసం చూస్తున్నానని, పలువురు బాలీవుడ్ నటులు హనుమాన్ పాత్ర కోపం ఆసక్తి చూపారని, అయితే, ఆన్ స్క్రీన్‌తో పాటు, ఆఫ్ స్క్రీన్‌లోనూ వారి ఇమేజ్ సరిపోవాలని తెలిపారు. ఆ జాబితాలో చిరంజీవి గారు కూడా ఉండొచ్చని..అన్నీ కుదిరితే చిరంజీవి గారే ఆ పాత్ర చేసే అవకాశం ఉండొచ్చని ఆయన స్పష్టం చేశారు. క్రమంలో ఇప్పటికే సోషల్ మీడియాలో చిరంజీవిని హనుమంతుడిగా, మహేశ్ బాబుని రాముడిగా ఊహిస్తూ రూపొందించిన చాలా ఫొటోలను, వీడియోలను, ఎడిట్స్ చాలా చూశామని, మేము కూడా వారి ఫొటోలను కొన్ని రూపాల్లో రీక్రియేట్ చేసి చూశామని మాకు మంచిగా అనిపించిందని తెలిపారు. ఇప్పటికే ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు ప్రారంభించామని, స్క్రిప్ట్ కూడా రెడీ అయిందని జనవరి 22న అయోధ్య రామ మందిర ప్రారంభం రోజున షూటింగ్ లాంఛనంగా మొదలు పెట్టామని తెలిపారు. మహిళా ప్రాధాన్యం ఉన్న మూవీలో సమంత చేస్తారని వస్తున్న వార్తల్లో నిజం లేదని తెలిపారు. ఇదిలాఉండగా రాముడిగా మహేష్ బాబు, ఆంజనేయుడిగా చిరంజీవి అనే కాన్సెప్ట్ వినడానికి, మనం ఊహించుకోవడానికి అద్భుతంగా ఉన్నా అది తెర మీద ఎలా ఉంటుందో అంటూ నెటిజన్లు మిశ్రమంగా స్పందిస్తున్నారు.

# ప్రతిభావంతులైన ఉపాధ్యాయులకు నిలయం నవోదయ

● జనంసాక్షి ఎడిటర్ ఎంఎం రహమాన్

**కామారెడ్డి, జనవరి 31 (జనంసాక్షి) :** నవోదయ విద్యాలయంలో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని జనంసాక్షి ఎడిటర్ రహమాన్ స్పష్టం చేశారు. బుధవారం రోజున నిజాంసాగర్ నవోదయ విద్యాలయంలో జరిగిన ఆర్ట్ ఉపాధ్యాయుడు సయ్యద్ జీయావుద్దీన్ పదవీ విరమణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రమశిక్షణకు అంకితభావానికి మారుపేరైన సీనియర్ ఉపాధ్యాయులు ఒక్కొక్కరుగా పదవీ విమరణ చేస్తుండటం సంస్థను ప్రభావితం చేస్తుందని, ముఖ్యంగా విద్యార్థినులు సావిత్రీబాయి పూలే స్ఫూర్తిగా చదువుకోవాలని అన్నారు. మరో అతిథి ఎన్ఐఓఎస్ రీజినల్ మాజీ డైరెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. జియావుద్దీన్ ప్రతిభ అసాధారణమైనదని, జాతీయస్థాయిలో గుర్తింపుపొందిన కళాకారుడని కొనియాడారు. ఆయన చిత్రాలు సామాజిక పరిస్థితులకు అద్దం పట్టాయన్నారు. ఫిజిక్స్ లెజెండ్ తేజస్వీ అకాడమీ డైరెక్టర్ కె.గోపి కిశోర్ మాట్లాడుతూ.. శాస్త్రానికి కళలకు సంబంధం ఉందని, ఆ ఎరుక గలిగిన జియావుద్దీన్ అద్భుతమైన చిత్రాలను గీశారని చెప్పారు. సీనియర్ అధ్యాపకులు, కోచ్ బద్రుద్దీన్ మాట్లాడుతూ.. శ్రద్ధ, శ్రమ కలిగిన కళాకారుడు జియావుద్దీన్ అని అన్నారు.

నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఎం.సత్యవతి మాట్లాడుతూ.. నవోదయకు జియావుద్దీన్ అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. వైస్ ప్రిన్సిపాల్ మను జె.మోహనన్, గణిత శాస్త్ర అధ్యాపకులు జోజిబాబు, తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ ఎస్ శ్యాంప్రసాద్, విద్యార్థులు నిఖిల్, కృష్ణతేజ, భువనేశ్వర్, శ్రావణి జియావుద్దీన్ కృషిని వివరించారు. సంగీత అధ్యాపకులు వేదప్రకాశ్ మిశ్రా, ఆవేద్‌లు చక్కని గీతాలను ఆలపించారు. చివరగా ఆర్ట్ ఉపాధ్యాయుడు జియావుద్దీన్ మాట్లాడుతూ.. నవోదయ సేవలో చూస్తుండగానే 34 ఏండ్లు గడిచిపోయాయని, తన శక్తిమేరకు కష్టపడ్డానని అన్నారు. తోటి ఉపాధ్యాయులు వృత్తిలో రాణించడానికి స్ఫూర్తినిచ్చారని అన్నారు. విద్యాలయ తరపున ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ సయ్యద్ జియావుద్దీన్‌ను ఘనంగా సత్కరించారు. వివిధ నవోదయల నుంచి వచ్చిన హీరాలాల్, శ్యాంసుందర్, జేమ్స్, జితేందర్ చౌదరి, అనిల్ రెడ్డి, బాన్సువాడకు చెందిన కౌన్సిలర్ విఠల్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కోదండరాం, ఆమీర్ అలీ ఖాన్‌లపై కుట్రలు హేయం

● ఖండించిన తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సంఘం

హైదరాబాద్ (జనంసాక్షి) : గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ అయిన తెలంగాణ ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ కోదండరాం, ఆమీర్ అలీ ఖాన్ నియామకాలపై కుట్రలు చేయడాన్ని తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సంఘం (టీయూజేఎస్) తీవ్రంగా ఖండించింది. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే గళాలను అడ్డుకోవడం సమంజసం కాదని, వారి నియామకాన్ని అడ్డుకోవడం అంటే తెలంగాణ ప్రజలను అవమానపరచడమేనని పేర్కొంది. గవర్నర్ ఆమోదించాక కూడా ఎమ్మెల్సీల నియామకాలపై అభ్యంతరాలు తెలపడం సరికాదని ఈ మేరకు ఉద్యమ జర్నలిస్టులు ఎంఎం రహమాన్, ఎండి మునీర్, కె రమేష్‌బాబు, టి రమేష్, సుమబాల, యాటకర్ల మల్లేశం, పసునూరి రవీందర్ ఓ ప్రకటనలో తెలిపారు.

# మైలారం చెరువులో మొసలి

**కొత్తగూడ జనవరి 31 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం మైలారం సమీపంలో ఉన్న చెరువులో ముసలి సంచరించడం జరుగుతుందని స్థానిక రైతులు తెలిపారు.రైతులు ప్రతిరోజు లాగే తమ పంట పొలాలకు టార్చ్ లైట్లతో వెళ్తుండగా దారి పక్కన పడుకున్న మొసలిని చూసి ఒక్కసారిగా భయపడ్డారు.రైతుపై దాడి చేసే క్రమంలో వెంటనే అప్రమత్తమైన రైతులు అక్కడి నుండి దూరంగా జరిగి మొసలిని వెంబడించగా మైలారం చెరువులోకి వెళ్లినట్లు రైతులు తెలిపారు. రాత్రి సమయంలో చెరువు దాపు ఎవరు వెళ్ళవద్దని,పంటపొలాల వద్దకు వెళ్లే రైతులు అప్రమత్తంగా చూసుకుంటూ వెళ్లాలని స్థానిక ఎస్సై నగేష్ తెలిపారు.

# రౌడీషీట్ వ్యక్తులపై ప్రత్యేక నిఘా

● హద్దుమీరితే కఠినంగా వ్యవహరిస్తాం
● మార్పు లేకుంటే పీడీ యాక్ట్ ప్రయోగిస్తాం
● నేర ప్రవృత్తిని వీడితే రౌడీషీట్ తొలగిస్తాం
● రౌడీషీటర్ల కౌన్సిలింగ్‌లో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం ప్రతినిధి, (జనంసాక్షి):** రౌడీషీట్ ఉన్న వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరైనా హద్దుమీరి ప్రవర్తిస్తే కఠినంగా వ్యవహరిస్తామని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు. ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లలో మార్పు కోసం ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో పోలీస్ కమిషనర్ కౌన్సిలింగ్ ఇచ్చి, ఒక్కొక్కరి నుంచి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. వారు ఎక్కడెక్కడ నివాసం ఉంటున్నారు.. ఏం పని చేసి జీవిస్తున్నారో ఆరా తీశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. గతంలో నేరాలకు పాల్పడిన పాత నేరస్తులు, రౌడీషీటర్లు, నేర స్వభావం గలవారు తమ నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, కాదని ఎవరైనా యధావిధిగా నేరాలకు పాల్పడుతున్నట్లు తేలితే ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ భూముల కబ్జాలకు పాల్పడే రౌడీషీటర్లు, రియల్టర్లపై పోలీసులు దృష్టి సారించినట్లు తెలిపారు. జిల్లాలో జరిగే నేరాల్లో ఎక్కువగా రౌడీ షీటర్లే నిందితులుగా ఉంటున్నారని, సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకుని దాడులకు దిగుతూ.. పోలీస్ రికార్డుల్లోకి ఎక్కుతున్న నేపథ్యంలో వారిపై ప్రత్యేక నిఘా పెట్టి కట్టడి చేయడంలో భాగంగా ముందుగా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. రౌడీ షీటర్ ఉన్న ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు. కొంత కాలంగా తమ వైఖరిని మార్చుకుని ఏలాంటి నేరాలు పాల్పడకుండా, పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు కాకుండా సత్ప్రవర్తనతో వున్న పాత నేరాస్థులను ఒక్కొక్కరి కేసు డైరీని పరిశీలించి వారిపై వున్న రౌడీషీట్‌ను తొలగించారు. నేరాలు పునరావృతం పరిణామాలు ఉంటాయని, తిరిగి రౌడీషీట్ తెరుస్తామన్నారు. జిల్లాలో ఎక్కడైనా రౌడీషీటర్లు, నేరస్తులు ఇబ్బంది పెడుతుంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా పబ్లిక్‌గా న్యూసెన్స్ చేసే అకతాయిల పట్ల కఠినంగా ఉండాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.

# ప్రొఫెసర్ కోదండరాంను అడ్డుకుంటే ప్రజలు విశ్వసించరు

● పూలే ఆశయసాధన సమితి (పాస్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్

**వరంగల్, జనవరి 31 (జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరాం శాసనమండలి లో అడుగుపెట్టకుండా అడ్డుకుంటే తెలంగాణ ప్రజల విశ్వాసం శాశ్వతంగా కోల్పోతారని పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో పాస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమితులైన ఉద్యమ నేత ప్రొఫెసర్ కోదండరాం గారి నియామకాన్ని అడ్డుకునే కుట్రలను వ్యతిరేకిస్తూ... పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ ప్రధాత బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం మాట్లాడుచూ గవర్నర్ కోటా నామినేటెడ్ ఎమ్మెల్సీల భర్తీ మొదటి నుంచి వివాదాలకు దారితీయడానికి బీఆర్ఎస్ పార్టీ వైఖరి కారణమని కవులు, కళాకారులకు, సామాజిక కార్యకర్తలకు ఇవ్వాల్సిన ఎమ్మెల్సీలను దాసోజు శ్రావణ్, కుర్రా సత్యనారాయణ పేర్లను పంపడం జరిగింది.కేటగిరి ప్రాధాన్యతలు ఆధారాలతో సరిపోలేదని గవర్నర్ డాక్టర్ సౌందరరాజన్ తమిళిసై నిర్మొహమాటంగా తిరస్కరించింది. అయితే నాటి సీఎం కేసీఆర్ రెండవసారి తిరిగి పంపకుండా జాప్యం చేసిన కారణంగా ఉద్యమ కారుడు దాసోజు,వెనుకబడిన సామాజిక వర్గం కుర్రాలకు అన్యాయం జరిగింది. ఇంతలో కాంగ్రెస్ ప్రభుత్వం నామినేషన్ ఉపసంహరించుకుంది. సీఎం రేవంత్ రెడ్డి కొత్తగా ఉద్యమనేత,సామాజిక కార్యకర్త ఆచార్య కోదండరాం, సీనియర్ జర్నలిస్టు మీర్ అమీర్ అలీఖాన్ ల పేర్లను మంత్రి మండలి ఆమోదంతో ప్రతిపాదించారు.గవర్నర్ వారి అర్హతలను పరిశీలించి ఆమోదించారు. సోమవారం జరుగాల్సిన ప్రమాణస్వీకారం అనారోగ్య కారణలతో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఈ నెల 31కి ఉద్దేశపూర్వకంగా వాయిదా వేసినట్టు హైకోర్టు యథాతథ స్థితి ఆదేశాలను బట్టి అర్థం అవుతుంది. ఉద్యమ ద్రోహులు సమైక్యవాదులు ఎందరో పదవులను అనుభవించినప్పటికీ, ఒక ఉద్యమ నేతకు పదవిని అడ్డుకోవడం బిఆర్ఎస్ పార్టీకి తగదని విజ్ఞప్తి చేసారు. చేసిన తప్పును సరిదిద్దుకోకుండా కుళ్ళు, కుతంత్రాలు చేసి అపఖ్యాతి మూటకట్టుకోవద్దని,నాలుగు రోజులు ఆగితే న్యాయాన్యాయాల పోరులో ధర్మమే గెలుస్తుందని, దీనికి ఎవరిని నిందించాల్సిన పనిలేదని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాస్ జిల్లా కార్యదర్శి డాక్టర్ వి.శివ నాగయ్య, డాక్టర్ జి శంకర్, పి. వెంకన్న, ఎస్ శివ కృష్ణ, ఎస్ సాయి ప్రమోద్, ఏ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ జోలికొస్తే తాటా తీస్తాం

● మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**శామీర్‌పేట, (జనం సాక్షి) :** అమలుకాని హామీలను ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసి గద్దె నెక్కిన వారిని ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని, హామీలు నెరవేర్చకుండా బీఆర్ఎస్ జోలికొస్తే తాటా తీస్తామని మాజీ వ్యవ సాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డిఅన్నారు. బుధవారం శామీర్ పేట మండలం అలియాబాద్ చౌరస్తాలో ఉమ్మడి కీసర మండల నాయకులు, కార్యకర్తలతో విజయోత్సవ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజ మన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవసాయం, కరెంట్, సాగు, త్రాగు నీరు, ప్రతి పేద ప్రజలకు బృహత్తర పథకాలు అందజేసిన ఘనత మా కేసీఆర్ కే దక్కు తుందన్నారు. పరిపాలించడం చేత కాక మా నాయకులపైన నిందలు వేయడం సిగ్గు చే టన్నారు. అనంతరం ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. మేడ్చల్ ఎంఎల్ఎగా గెలుపొందడానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటానన్నారు. ప్రజలే నా దేవుళ్లని, మీ మేలును ఎప్పటికి మరిచిపోలేనన్నారు. ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని, మీ ఆశీర్వాదాలు ఉంటే చాలునని ఇంకా తన కేమి అవసరం లేదని చెప్పారు. రేవంత్ రెడ్డికి రాష్ట్రాన్ని పాలించడం చేత కావడం లేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రజలు మోసపోయారని, ఇప్పుడు వచ్చే ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు ఓటు వేయరని తేల్చి చెప్పారు. సిఎం హోదాలో ఉండి కెసిఆర్ ను తిట్టడమే పనిగా పెట్టుకున్న రేవంత్ కు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తన సొంత నిధులతో అన్ని వసతులు కల్పించానని గుర్తు చేశారు. అధికారం ఉంది కదా అని కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకు లపై దాడులు చేస్తే సహించేది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి పరిపాలన చేయడం రాదని, ఏ మంత్రి ఏమి మాట్లాడుతున్నా డో అర్థం కాని పరిస్థితి నెల కొందన్నారు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతామని అంటున్న కాంగ్రెస్ మంత్రులను రైతులు గమనిస్తున్నా రన్నారు. వచ్చే ఎంపి ఎన్నికల్లో ప్రజలందరు బిఆర్ఎస్కే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి మహేందర్ రెడ్డి, రాష్ట్ర యూత్ నాయకుడు భద్రా రెడ్డి, నాయకులు చంద్ర రెడ్డి, దర్గా దయాకర్ రెడ్డి, చైర్మన్ లు, కౌన్సిలర్లు,సర్పంచ్లు, నాయకులు పాల్గొన్నారు.

# కుష్ఠు నియంత్రణలో నిమ్స్ వైద్యురాలి ప్రత్యేక చొరవ

● అదనపు డీఎంహెచ్‌వో చేతుల మీదుగా అవార్డు

ఖైరతాబాద్, జనవరి 31 (జనం సాక్షి) : కుష్ఠు వ్యాధి నివారణ కోసం పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రి డెర్మటాలజీ వైద్యురాలు ఆసియా బేగం ప్రత్యేక కృషి చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అవగాహన కల్పించడంతో పాటు నివారణ కోసం అనుసరించాల్సిన పద్ధతులను వివరించారు. అమె సేవలను గుర్తించిన వైద్యారోగ్య శాఖ ఉత్తమ అవార్డుకు ఎంపిక చేసింది. యాంటీ లెప్రసీ డే సందర్భంగా నగరంలో నిర్వహించిన సమావేశంలో హైదరాబాద్ జిల్లా అదనపు డీఎంహెచ్‌వో నిర్మల ప్రభావతి చేతుల మీదుగా ఉత్తమ అవార్డును ఆమె అందుకున్నారు. నిమ్స్ వైద్యురాలికి ఈ అవార్డు రావడంతో నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప ఆమెని ప్రత్యేకంగా అభినందించారు.

# అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను సమీక్షించాలి

● ఇన్‌చార్జి మంత్రి సీతక్క

**ఖానాపూర్ జనవరి 31 (జనంసాక్షి) :** ఈనెల 2వ తేదీన ఇంద్రవెల్లి మండలానికి రానున్న సీఎం రేవంత్ రెడ్డి సభ ఏర్పాట్లను అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయంతో సమీక్షించాలని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు. బుధవారం ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో మంత్రి కేస్లాపూర్, ఇంద్రవెల్లి ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాలను ఎమ్మెల్యే వెడుమ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ లతో కలిసి పరిశీలించారు. అనంతరం అధికారులతో సీఎం సభ ఏర్పాట్లపై సమీక్షించారు. అధికారులకు ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ఏర్పాట్లను సమీక్షించుకోవాలని ఆమె ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగోబా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, స్టాల్ సందర్శణ అనంతరం దర్బార్ హాల్ లో అధికారులతో సమీక్ష సమావేశం లో పాల్గొంటారని మంత్రి వివరించారు. ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమరుల స్తూపం వద్ద శృతి వనం ఏర్పాటు, అలాగే బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారన్నారు. మంత్రి సీతక్క మొదటగా నాగోబా దర్శనం చేసుకొని హెలిప్యాడ్, దర్బార్ హాల్, ఇంద్రవెల్లి స్తూపం వద్ద చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మంత్రి వెంట జిల్లా ఎస్పీ గౌస్ అలాం, ఇన్చార్జి పిఓ కుష్బూ గుప్తా, శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మహతో లతోపాటు ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

# అప్పన్న హస్తం కోసం ఎదురుచూపు

**ఖానాపూర్ రూరల్, జనవరి 31 (జనం సాక్షి) :** ఖానాపూర్ పట్టణం అశోక్ నగర్ ఎస్సి కాలనీకి చెందిన వడ్యాల భూమేష్ కు గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. హైదరాబాద్ లోని ప్రవేట్ ఆసుపత్రిలో చూపించగా బ్రెయిన్ కి సంబంధించిన ఆపరేషన్ చేయాలని వైద్యానికి ఖర్చు 6 లక్షల రూపాయలు వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు నిరుపేద కుటుంబానికి చెందిన భూమేష్ కూలి పని చేస్తే తప్ప ఇల్లు గడవని పరిస్థితిలో ఉన్నాడు ఎవరైనా వారి దీన కుటుంబానికి అండగా నిలుస్తారని వారికి ఆర్థిక సాయం చేస్తే తన భర్త ప్రాణాలను కాపాడుకుంటానని భార్య కుమారులు కూతురు వేడుకున్నారు ఎవరైనా ఆర్థిక సహాయం చేయదలుచుకుంటే ఫోన్ పే గూగుల్ పే నెంబర్ 7330762164కు పంపాలని కోరారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105